RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 09.11.2024 | సంపుటి : 11 సంచిక : 118 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

మూసీ ప్రక్షాళన

అడ్డుకునే దమ్ముందా!

ప్రతిపక్షాలకు సీఎం సవాల్

పునరుజ్జీవం జరిగితీరుతుంది

లేకుంటే పేరు మార్చుకుంటా..

సంగెం శివయ్య దగ్గర సంకల్పం తీసుకున్నా.. ప్రక్షాళన చేసి తీరుతా...

బుల్డోజర్లకు ఎవరడ్డొచ్చినా లెక్కచేయం.. తొక్కుకుంట పోవుడే..

- జనవరిలో వాడపల్లి నుంచి హైదరాబాద్‌కు పాదయాత్ర చేస్తా
- కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సంగెం నుంచి భీమలింగం వరకు సీఎం పాదయాత్ర

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, నల్గొండ నవంబర్ 8 (జనంసాక్షి): మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర చేశారు. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ కొండా సురేఖ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. మూసీ ప్రక్షాళనకు కొంతమంది దుర్మార్గులు అడ్డొస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.“ శివయ్య దగ్గర సంకల్పం తీసుకున్నా.. మూసీని ప్రక్షాళన చేసి తీరుతాన ని.. బుల్డోజర్లకు అడ్డుపడుతామన్న వాళ్లెవరో పేర్లు ఇవ్వండి నల్లగొండ ప్రజలతో కలిసి వచ్చి అడ్డుకునే వాళ్లపై బుల్డోజర్లు తీసుకుపోతానని... లేకుంటే నా పేరు మార్చుకుంటా” అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో..

ఇక యాదగిరి గుట్టనే.. యాదాద్రి రద్దు

అన్ని రికార్డుల్లో వ్యవహారికంలోకి తీసుకురావాలని సీఎం ఆదేశం

టీటీడీ తరహాలో ఆలయానికీ టెంపుల్ బోర్డు

విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలి

ఆలయ అభివృద్ధిపై అధికారులతో సీఎం సమీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (జనంసాక్షి) ఇక నుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురా వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని

మిగతా 2లో..

ఆనాడే చెప్పిన 'జనంసాక్షి'

'యాదాద్రి' కాదు.. 'యాదగిరిగుట్ట' కావాలని భక్తుల మనోభావాలపై ప్రత్యేక కథనాలు

గతంలో 'యాద్రాద్రి'ని యాదగిరిగుట్టగా పేరు మార్చాలని ప్రజాభిప్రాయాన్ని సర్వే చేసి తేల్చి చెప్పిన 'జనంసాక్షి' కథనాలు

ఇళ్లు కూల్చిన చోట పాదయాత్ర ఎందుకు చేయలేదు?

బాధితులు హైదరాబాద్‌లో ఉంటే.. నల్గొండలో పర్యటనలా: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని,

మిగతా 2లో..

కేటీఆర్‌వి కారుకూతలు

- ఆయనకు మతిభ్రమించింది
- అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు
- మండిపడ్డ మంత్రి పొంగులేటి

ఖమ్మం(జనంసాక్షి): పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందించాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్ల లో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్ష న్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ ,దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో

మిగతా 2లో..

ఎమ్మెల్యేలపై అనర్హత కేసు..

హైకోర్టులో విచారణ

11కు వాయిదా

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి

మిగతా 10లో..



నేటి నుంచి బీసీ కులగణన

ఇంటింటా సమగ్ర సర్వే

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంఎ÷-లాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా

మిగతా 2లో..

భారత్ మాకు సహజ భాగస్వామి

పుతిన్ మరోసారి ప్రశంసలు

మాస్కో(జనంసాక్షి): రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌పై మరోసారి ప్రశంసలు కురిపించారు. తమ దేశానికి భారత్ సహజ భాగస్వామి అని పేర్కొన్నారు. భారత్- రష్యాల మధ్య సంబంధాలు అన్నివిధాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈమేరకు సోచిలోని వాల్డాయ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించినట్లు అక్కడి అధికారిక వార్తాసంస్థలు వెల్లడించాయి. 'భారత్ ఓ గొప్ప దేశం. ఆ దేశంతో మా సంబంధాలను

మిగతా 2లో..



బీసీ కులగణనపై పెదవివిరిచిన ప్రధాని మోదీ

నాసిక్(జనంసాక్షి): బీసీ కులగణనపై మోదీ మరోసారి పెదవివిరిచారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని.. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమన్నారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట

మిగతా 2లో..

పశ్చిమాసియాలో పెగిరిన అమెరికా మోహరింపులు

ఫైటర్ జెట్ విమానాల తరలింపు

న్యూయార్క్(జనంసాక్షి): పశ్చిమాసియాలో అమెరికా మోహరింపులు వేగవంతమయ్యాయి. తాజాగా ఎఫ్-15 ఫైటర్‌జెట్‌లను అక్కడికి తరలించినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. ఇరాన్ దుందుడుకు చర్యలను కట్టడి చేసేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకొంది. “ఈ రోజు అమెరికా వాయుసేన 492వ ఫైటింగ్ స్క్వాడ్రన్‌కు చెందిన ఎఫ్-15 స్ట్రైక్ ఈగిల్స్‌ను మిడిల్ ఈస్ట్‌కు తరలించాము. ఇవి ఇప్పటికే అక్కడి సెంట్రల్ కమాండ్‌కు చేరుకొన్నాయి” అని ఆ దేశ సైన్యం సోషల్

మిగతా 2లో..

అలీగఢ్ యూనివర్సిటీకి మైనార్టీ హోదా..

విచారణ కొత్త బెంచ్‌కు బదిలీ

సుప్రీం కోర్టు కీలక తీర్పు

1967నాటి తీర్పును తోసిపుచ్చిన ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి): అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా విషయంలో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. దీనిని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తాజాగా ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే, దీనికి మైనార్టీ హోదా ఉండాలా? వద్దా? అన్న అంశాన్ని తేల్చేందుకు ఈ పిటిషన్లను కొత్త బెంచ్‌కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఈమేరకు 4:3 మెజార్టీతో తీర్పు వెలువరించింది. 1967లో అజీజ్ బాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

మిగతా 2లో..

బీజేపీ తీరుతో దేశం అధోగతి

మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

సిమ్లా(జనంసాక్షి): కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు. బీజేపీ వ్యవహారశైలివల్లే

మిగతా 10లో..

చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

శుక్రవారం చివరి పనిదినం కావడంతో సీజేఐని నిసన్మానించిన ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు. మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
09.11.2024

కళాకారులను సత్కరించిన శివనంది అవార్డులతో

సత్కరించిన 'ఉప్పల'

హైదరాబాద్(జనంసాక్షి):సెవెన్ హిల్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో టీ పీ సీ సీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా, చిక్కడపల్లి సిటీ కల్చరల్ సెంటర్ కళాభారతి ప్రాంగణంలో ,వివిధ రంగాలలో లబ్దప్రతిష్ఠులైన వారిని గుర్తించి శివనంది అవార్డులతో సత్కరించారు. ఆయర మాట్లాడుతూ కళాకారులను సత్కరించడం ఎంతో సంతోషకరమని, అలాగే రక్తదానం, విద్యాదానం వంటి కార్యాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహిస్తే, వారి సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని, అందుకు తమవంతుగా ప్రభుత్వ పరంగా సహకరించడానికి కృషి చేస్తామన్నారు.నగరంలో ఎన్నో కళారూ పాలను ప్రోత్సహిస్తున్న యువ కళావాహిని సంస్థ అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ సభాధ్యక్షత వహించగా, కళారంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న ప్రముఖ గాయకులు చింతలపూడి త్రినాథరావు, సామాజికవేత్తలు వడ్లకొండ వెంకట్రావు, ఎం విజయలక్ష్మి, మోటివేషనల్ స్పీకర్ రజినీరమా , ఈమో ఎగ్స్ ఆర్టిస్ట్ కాసుల పద్మావతి, బెస్ట్ మిమిక్రీ ఆర్టిస్ట్ గా సుబ్రహ్మణ్యం ,నాణెముల సేకరణలో డి ఆర్ వి ప్రసాద్ , గౌరవ అతిథుల చేతుల మీదుగా శివనంది అవార్డులు అందు కున్నారు. సభాకార్యక్రమానికి ముందు జంట నగరాల గాయకులు అరుణారామ్, షాలినిరమేష్, ఏం వీ అపర్ణ, నవిత,సరస్వతి, లక్ష్మీప్రియశ్రీ, ఆనందలక్ష్మి, నాగరాజు రొంపిచర్ల, కళ్యాణ్,సత్యం వంశరాజ్, రవికిషోర్,రాజేశ్వరరావు, సత్యం, ఉదయకుమార్,నారాయణ డి వీ వీ ఎస్, కీర్తన్,సత్యం,తిరుపతి,శ్రీధర్, రవిచంద్ర చక్కటి పాటలు పాడగా, ఉషారాణి శిష్య బృందం భక్తి గీతాలు ఆలపించగా, సుబ్రహ్మణ్యం,మోహనకృష్ణ చక్కటి మిమిక్రీ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. కల్చరల్ సెంటర్ అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, జనంసాక్షి చీఫ్ ఎడిటర్ ఎం ఎం రహమాన్ శుభాశీస్సులు అందించగా, సంస్థకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ, కార్యక్రమానికి విచ్చేసిన వారికి సెవెన్ హిల్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వేంద్ర ఏడు కొండలరావు ధన్యవాదాలు తెలియజేశారు.

కేటీఆర్‌వి కారుకూతలు

ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్జడెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కోనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

8వ డివిజన్ లో మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అభివృద్ధి పనులకు భూమిపూజ.

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి) :
విలీన గ్రామాల డివిజన్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ అభివృద్ధి నేపథ్యంలో శు క్రవారం రోజు నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ 8 వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ సల్ల శారద రవీంధర్ తో కలిసి అలుగునూరు లో మేయర్ యాదగిరి సునీల్ రావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నగరపాలక సంస్థ కు చెందిన 29 లక్షల నిధులతో రెండు చోట్ల ఎస్ డబ్యూజీ డ్రైనేజీ పైపులైన్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. చేపట్టిన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ ను మేయర్, ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... అలుగునూరు గ్రామం కొత్తగా కరీంనగర్ నగరపాలక సంస్థ లో విలీనమైన గ్రామం కాబట్టి విలీన గ్రామమైన 8 వ డివిజన్ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ లో విలీనం చెందిన 8 గ్రామాల డివిజన్లకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి నగరంతో సమానంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీస్కుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా అలుగునూరు రహదారి పై చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక కార్పోరేటర్ సల్ల శారద రవీంధర్ మా దృష్టికి తేవడంతో 3 కోట్ల రూపాయల నిధులు కేటాయించి అలుగునూరు చౌరస్తా నుండి మహాత్మానగర్ వరకు సెంటర్ లైటింగ్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ఓం.ప్రకాష్ డివిజన్ కు చెందిన వివిద పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అలీగఢ్ యూనివర్సిటీకి మైనార్టీ హోదా.. విచారణ కొత్త బెంచ్‌కు బదిలీ

కేసులో భాగంగా అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని కేంద్ర వర్సిటీగా పేర్కొంటూ అప్పటి ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. అందువల్ల, దాన్ని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమని నాడు వెల్లడించింది. కానీ, 1981లో ఏఎంయూ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించడంతో ఈ విద్యా సంస్థకు మళ్లీ మైనార్టీ హోదా లభించింది. అయితే, ఈ చట్ట సవరణను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఏఎంయూకు మైనార్టీ హోదా కల్పించే 1981 చట్ట నిబంధనను కొట్టివేస్తూ 2006 జనవరిలో తీర్పు వెలువరించింది. అనంతరం ఈ వ్యవహారం సుప్రీంకోర్టు కు చేరింది.దీనిపై తాజాగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. 1967 నాటి ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. అదే సమయంలో 2006 నాటి అలహాబాద్ హైకోర్టు తీర్పు చెల్లుబాటుపై నిర్ణయం తీసుకునేందుకు కొత్త బెంచ్‌ను ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించింది. 1875లో మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీగా ఈ విద్యా సంస్థ ప్రారంభమైంది. ఆ తర్వాత 1920లో యూనివర్సిటీగా మార్చారు.

భారత్ మాకు సహజ భాగస్వామి

కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు.

మూసీ ప్రక్షాళన అడ్డుకునే దమ్ముందా!

అడ్డుపడే వారిలో భారాస ముందుందని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఉత్పత్తులను ఎవరూ కొనట్లేదని, ఈ ప్రాంతంలో కల్లు అమ్ముకునే పరిస్థితి కూడా లేదన్నారు. ఒకనాడు మంచి నీటిని అందించిన మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారి విషాన్ని చిమ్ముతోందన్నారు. పాలకులు పగ పట్టారా.. దేవుడు శాపం పెట్టిండా అని మూసీ పరివాహక ప్రాంత ప్రజలు బాధపడుతున్నారని మూసీపునరుజ్జీవింప చేయాలని కోరుతున్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో కులవృత్తులు చేసుకునే పరిస్థితి లేదు.. ఇక్కడి చెరువుల్లో చేపలు బ్రతికే పరిస్థితి లేదు..ఇక్కడ పండిన పంటలను తినే పరిస్థితి లేదు.. ఇక్కడ పశువుల పాలు తాగాలన్నా ఆలోచించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాడిపంటలతో ఎంతో సంతోషంగా బతికిన ఇక్కడి ప్రజలు.. ఇపుడు భూములు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బీఆరెస్ నేతలకు దోచుకోవడమే తప్ప ప్రజలకు మేలు చేయడం తెలియదని అందుకే మూసీ ప్రక్షాళనను అడ్డుకోవాలని చూస్తున్నారని చెప్పారు. మూసీ ప్రక్షాళనకు అండగా ఉంటామని చెప్పిన కమ్యూనిస్టు సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. మూసీ కాలుష్యంతో ఇక్కడి ప్రజలు అణుబాంబు కంటే ప్రమాదాన్ని ఎదుర్కోబోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వరంగా ఉండాల్సిన మూసీ శాపంగా మారుతోందని అందుకే మూసీ ప్రక్షాళన చేయాలో లేదో ఒక్కసారి ఆలోచించండని ప్రజలను కోరారు. మోదీ గుజరాత్ ను బాగు చేసుకోవచ్చు కానీ మేం మూసీని బాగుచేసుకోవద్దా అని బిజెపి నాయకులని ప్రశ్నించారు. ఇది నా జన్మదినం కాదు... ఇక్కడికి రావడంతో నా జన్మ ధన్యమైందన్నారు. కెసిఆర్ ని బిడ్డ మూడు నెలలు జైలుకు పోతేనే నీకు దుఃఖం వస్తే... మూసీ పరివాహక బిడ్డల జీవితాలు పోతుంటే నీకు పట్టదా? అని ప్రశ్నించారు. నల్లగొండ ప్రజలు నీకు ఓట్లు వేయలేదనా కేసీఆర్ ?మూసీ ప్రక్షాళన అడ్డుకోవాలని చూస్తున్నావన్నారు. నల్లగొండ జిల్లా పౌరుషాల గడ్డ... మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారని చెప్పారు. వాళ్ల అవినీతి కోసం, వాళ్ల దోపిడీ కోసం మూసీని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నదిలో చేపలు బతుకుతున్నాయా? ఈ నది ఒడ్డున పెంచిన గొర్రెలను ఎవరూ కొనడం లేదు. మూసీ నది కలుషితం కావడంతో వ్యవసాయం చేయడం లేదు. మూసీ కాలుష్యం కారణంగా పట్టణాలు, గ్రామాలు నాశనం అవుతున్నాయి. కాళేశ్వరం పేరుతో భారాస నేతలు రూ.లక్ష కోట్లు దోచుకున్నారు. భారాస నేతల మాదిరిగా గారడీ చేయడం మాకు రాదు.మూసీ ప్రక్షాళన, బుల్డోజర్‌కు ఎవరు అడ్డొచ్చినా లెక్కచేయం. ఈ ప్రాజెక్టును చేపట్టాలని నిశ్చయించుకున్నాం. మరో 30 రోజుల్లో తుదిరూపం తీసుకొస్తాం" అని సీఎం తెలిపారు. 2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర మొదలు పెడతా బిల్లా రంగాలు రావాలి.. మిమ్మల్ని ఇక్కడి ప్రజలు రానిస్తారో.. నడుముకు తాడుకట్టి మూసీలో ముంచేస్తారో చూద్దామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకునిమంత్రి కొండా సురేఖ సీఎంకు నంది ప్రతిమను బాహూకరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు

హైదరాబాద్ (జనంసాక్షి):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఆయన కు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పం దించారు. మీ విషెస్‌కు ధన్యవా దాలు అని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రిగా తొలి పుట్టినరో జును జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి యాదగి రిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. సాయంత్రం కార్నర్ మీటింగ్‌లో ముఖ్య మంత్రి పాల్గొన్నారు

నేటి నుంచి బీసీ కులగణన

దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

ఇక యాదగిరి గుట్టనే..యాదాద్రి రద్దు

అధికారులకు స్పష్టం చేశారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నా రు.టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిం చారు.టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపు ల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు సూచించారు.గోసంరక్షణకు అవస రమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉం దేదని గుర్తుచేశారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని

ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు.బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయా లన్నారు.ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు.మరో వారంరోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్ తో రావాలన్నారు.ఆలయానికి సంబం ధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలన్నారు.

పశ్చిమాసియాలో పెగిరిన అమెరికా మోహరింపులు

మీడియాలో పేర్కొంది.ఇప్పటికే అమెరికా బీ-52 బాంబర్లు కూడా గల్ఫ్‌లోని సైనిక స్థావరాలకు చేరాయి. వీటికి అండగా ట్యాంకర్ విమానాలు, బాలిస్టిక్ క్షిపణులు, డెస్ట్రాయర్స్‌ను తరలించింది. అంతకుముందే థాడ్ గగనతల రక్షణ వ్యవస్థను కూడా అక్కడ మోహరించింది. "ఇరాన్, దాని ముసుగు ముఠాలు అమెరికా మిలటరీ లేదా ప్రయోజనాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే అడ్డుకొని మా వారిని కాపాడుకోవడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటాం" అని ఇటీవల వాషింగ్టన్ హెచ్చరికలు జారీ చేసింది.ఇరాన్ అతిత్వరలో తమపై దాడిచేస్తుందని ఇజ్రాయెల్‌కు చెందిన ఇంటెలిజెన్స్ సంస్థలు ఇటీవల నివేదికలు ఇచ్చాయి. అది ఇరాక్ వైపు నుంచి జరగొచ్చని పేర్కొన్నాయి. దీంతో అప్రమత్తమైన అమెరికా ఇరాక్ భూభాగం నుంచి ఇజ్రాయెల్‌పై దాడులు జరిగిన ఆ పరిణామాలను బాగ్దాద్ అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఆరోపణలను మాత్రం ఇరాక్ తిప్పికొట్టింది. అక్టోబర్ 1వ తేదీన ఇరాన్ దాదాపు 200 బాలిస్టిక్ క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరిన విషయం తెలిసిందే. మరోవైపు అమెరికాలో అధికారం ట్రంప్ చేతికి రావడంతో ఆయన ఇరాన్ విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తారన్న అంచనాలున్నాయి. దీంతో ఇప్పుడు టెహ్రాన్ ఏమైనా దుందుడుకు చర్యలు చేపడితే.. అమెరికా స్పందన ఎలా ఉంటుందన్నది కీలకంగా మారింది.

నెదర్‌ల్యాండ్స్‌లో ఇజ్రాయెల్ పౌరులపై దాడి..

ఆమ్‌స్టర్‌డామ్‌లో జరిగిన ఘర్షణల్లో 10 మందికి తీవ్రగాయాలు

- రెస్క్యూ విమానాలను పంపిన నెతన్యాహు

అమ్‌స్టర్‌డామ్(జనంసాక్షి):
నెదర్‌ల్యాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లో ఇజ్రాయెల్ పౌరులపై పాలస్తీనా పౌరులు దాడులకు పాల్పడ్డారు. ఆమ్‌స్టర్‌డామ్ వేదికగా జరిగిన ఐరోపా ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఇజ్రాయెల్ నెదర్లాండ్స్ జట్లు పాల్గొన్నాయి. మ్యాచ్‌కు ముందు ఇజ్రాయెల్ అభిమానులకు, పాలస్తీనా మద్దతుదారులకు ఘర్షణ నెలకొంది. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా ఘర్షణ చెలరేగడంతో 10 మంది ఇజ్రాయెల్ పౌరులు తీవ్రంగా గాయపడ్డారని.. ఇద్దరు కనిపించకుండా పోయారని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇజ్రాయెల్ పౌరులు బహిరంగ ప్రదేశాల్లోకి రాకూడదని సూచించింది. వారు విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకోవడానికి సహాయం చేయాలని డచ్ ప్రభుత్వాన్ని కోరింది."వందలాది మంది అజ్రాయెల్ జట్టు మద్దతుదారులు ఆమ్‌స్టర్‌డామ్‌కు వచ్చారు. ఘటనకు ముందు ప్రధాన కూడళ్లలో ఇజ్రాయెల్ జెండాలను ఊపుతూ, పాలస్తీనా జెండాలను తీసివేశారు. జాత్యహంకార గీతాలు ఆలపించారు. దాంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు సుమారు 600 మంది పోలీసులను మోహరించాం. 62 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నాం" అని అధికారులు వెల్లడించారు.

చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.భారత ప్రధాన న్యాయమూర్తిగా రెండేళ్ల పాటు సేవలందించిన జస్టిస్ డీవే చంద్రచూడ్.. అనేక కీలక కేసుల్లో తీర్పులు వెలువరించారు. చివరి రోజు అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా కల్పించే కేసులో తీర్పు వెలువరించిన డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. మైనార్టీ హోదా ఉండాలా?వద్దా అన్న అంశాన్ని తేల్చేందుకు కొత్త బెంచ్‌కు బదిలీ చేస్తున్నట్లు 4:3 మెజార్టీతో తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ వెలువరించిన కొన్ని కీలక తీర్పులను పరిశీలిస్తే..రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల (వశ్రీవఇ బినీతీజీశ్రీ ఎనీనిటబ బఇఇష్ణవఎవ) చెల్లుబాటు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది.ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వాలు స్వాధీనం చేసుకొనే విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యంలోని ఆస్తులన్నీ సమాజ ఉమ్మడి వనరులు కాబోవని.. ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు వాటిని ఏకపక్షంగా పంపిణీ చేయజాలవని స్పష్టం చేసింది. అయితే, కొన్నింటిలో మాత్రం మినహాయింపు ఉంటుందని 7:2 మెజారిటీతో వెలువడిన తీర్పులో పేర్కొంది.జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించేలా రాజ్యాంగంలోని 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధమేనని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ అంశంపై పిటిషనర్ల వాదనను తోసిపుచ్చిన రాజ్యాంగ ధర్మాసనం.. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది.స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించే అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చుతూ సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం నాలుగు వేర్వేరు తీర్పులను ఇచ్చింది. ఒఉఖఖిఎం+ కమ్యూనిటీకి చెందిన వ్యక్తుల వివాహానికి సమానత్వ హక్కులు ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ.. వారు సహజీవనంలో ఉండొచ్చని తెలిపింది. అంతేగాక, స్వలింగ సంపర్క జంటలపై ఎలాంటి వివక్ష చూపించొద్దని, వారి హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.జైళ్లలో ఖైదీల మధ్య కులవివక్ష చూపడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఖైదీలతో ఆయా రాష్ట్రాలు ప్రవర్తిస్తున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కారాగారంలో కులం ఆధారంగా వివక్ష, పని విభజన ఉందంటూ ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం..కులవివక్ష చూపడం సరికాదని పేర్కొంది.పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం 4:1 మెజార్టీతో తీర్పును వెలువరించింది.ఉత్తర్‌ప్రదేశ్‌లో ఏర్పాటైన 16వేలకు పైగా మదర్సా బడులు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ పాఠశాలలు లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. దీంతో యూపీలోని మదర్సాలలో చదువుకునే విద్యార్థులకు ఊరట లభించింది.

ఇళ్లు కూల్చిన చోట యాత్ర ఎందుకు చేయలేదు?

దిలుషుక్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేధనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు. "మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతుల ను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

సీఎంకు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసక బార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. తన నివా సంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

సీఎం స్థాయిని దిగజారుతున్న రేవంత్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స

తోపులాటలో ఇరుక్కపోయిన మంత్రి

- ఎంతో శ్రమించి బయటకు తీసుకొచ్చిన పోలీసులు

యాదాద్రి, నవంబర్ 8 (జనంసాక్షి) : స్వయంగా రాష్ట్రానికి మంత్రి అయిన కొండాసురేఖ తోపులాటలో ఇరుక్కుపోయి ఇబ్బందులకు గురయ్యారు. చుట్టూ పోలీసులు, అధికారులు ఉన్నప్పటికీ తోపులాట నుంచి మంత్రిని బయటకు తీయలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి పర్యటనలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం యాదాద్రికి చేరుకున్నారు. యాదగిరి గుట్ట ప్రధాన దేవాలయానికి చేరుకున్న సీఎం... యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆపై ఆఖండ దీపారాదన చేశారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల ఐలయ్య ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి యాదాద్రి పర్యటన సందర్భంగా పెద్దఎత్తు ఆయన అభిమానులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. సీఎంను చూసేందుకు ఎగబడ్డారు. వారిని నిలువరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఈ క్రమంలో తూర్పు గోపురం వద్ద పోలీసులు – కార్యకర్తలకు మధ్య తోపులాట అయ్యారు. చోటు చేసుకుంది. అదే సమయంలో మంత్రి కొండా సురేఖ కూడా తూర్పుగోపురం వద్దకు వచ్చారు. అంతలోనే తోపులాట చోటు చేసుకోవడంతో మంత్రి కూడా అందులో ఇరుక్కుపోవాల్సి వచ్చింది. ముందుకు వెళ్లలేక, వెనక్కి వెళ్లలేక తోపులోటలో కాసేపు మంత్రి విలవిలలాడి పోయారు. చివరకు ఎలాగోలా పోలీసులు.. మంత్రి కొండా సురేఖను అక్కడి నుంచి బయటకు తీసుకువచ్చారు. పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాటతో కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. మొత్తానికి కార్యకర్తలను అదుపు చేయడంలో పోలీసులు సక్సెస్ అయ్యారు.

ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

- ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి చూపించాం
- రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు
- తీగలగుట్టపల్లిలో ఐకేపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అక్కడే కేక్ కట్ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి) : ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు, అక్రమాలకు తావు లేకుండా కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అధికారులకు సూచించారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లి నగునూర్ గ్రామాల మధ్య ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పద్దెనిమిది వేల కోట్లతో రుణమాఫీ చేశామని రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం అక్కడే రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి కేక్ కోసి రైతులకు నాయకులకు పంచి పెట్టారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూల రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మెతుకు శ్యాంసుందర్ రెడ్డి, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, కాషెట్టి శ్రీనివాస్, మూల ప్రభాకర్ రెడ్డి, మూల రాజిరెడ్డి, జంగపెల్లి మల్లయ్య, ఆరెల్లి చంద్రయ్య గౌడ్, మూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోకా కోలా కంపెనీ ఏర్పాటుకు అడుగులు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని అడవి సోమనపల్లి గ్రామంలో కోకోకోలా అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకు వడివడిగా అడుగులు ముందుకు పడుతున్నాయి. మంథని ఎమ్మెల్యే, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం లో అంతర్జాతీయ కోకాకోల సంస్థను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ కల్పన చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా అడవి సోమన్ పల్లెలో కోకాకోల అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకు సానుకూలతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టి.జి.ఐ.ఐ.సి వైస్ చైర్మన్, ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, కోకోకోలా కంపెనీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వివరించారు.

నవతరం పూలే 'రేవంత్ రెడ్డి'

- ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు
- పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్

వరంగల్, నవంబర్ 8 (జనంసాక్షి) : మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి,పూలే ఆశయాలను కొనసాగిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నవతరం పూలే అని కొనియాడారు. విద్య,ఉద్యోగ,సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాలలో వెనకబడడానికి కులగణన లేకపోవడమే కారణమని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయంలోని పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో పూలే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ హాజరై కేక్ కట్ చేసి సీఎం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.అనంతరం అయన మాట్లాడుతూ కులగణన చేపట్టి బడుగు,బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ కులాలు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కులగణన ద్వారా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ముఖ్యంగా దేశంలోనే ఎక్కువ జనాభా ఉన్నటువంటి బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బీసీ కులగణన చేపట్టి బీసీల జీవితాలను మార్చేందుకు కంకణం కట్టుకొని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులగణన చేపట్టడం శుభపరిణామం అని , భవిష్యత్తులో దామాషా ప్రకారం వివిధ పదవులలో అర్హత గల బడుగులకు అవకాశాలు దక్కుతాయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి,రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి బాబు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ వంగాల సుధాకర్,కేయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ మంద వీరస్వామి,రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరేగంటి నాగరాజు,కాకతీయ విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ శ్రీకాంత్,పాస్ నాయకులు డాక్టర్ దడబోయిన శ్రీకాంత్ యాదవ్, బోళ్ళ వీర ప్రతాప్,బేరే కేదారి,విద్యార్థి నాయకులు రాజకుమార్, నగేష్, అశోజి, చరణ్, మనోజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం వ్యక్తం చేస్తే
సస్పెండ్ చేస్తారా?

- సస్పెన్షన్ అప్రజాస్వామిక చర్య.. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలి
- టీజేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్ డిమాండ్

నిర్మల్, నవంబర్ 8 (జనంసాక్షి) : ప్రజల ప్రాణాలకు హాని చేసే ఇథనాల్ రసాయన కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న ప్రజలకు సంఘీభావం వ్యక్తం చేసిన నిర్మల్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ఆరేపల్లి విజయకుమార్ ను సస్పెండ్ చేయడం అప్రజాస్వానికి చర్య అని టీజేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేష్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిస్తన్నట్లు తెలిపారు. వెంటనే విజయ్ కుమార్ సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లో కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఇథనాల్ రసాయన కంపెనీ వల్ల తాగునీరు ,సాగునీరు, పర్యావరణం కలుషితమవుతుందని ఇది ప్రజల ఆరోగ్యానికి హానికరమని ఈ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ ప్రజలు ఉద్యమిస్తున్నారని అట్టి ప్రజలకు బాసటగా నిలిచిన విజయ్ కుమార్ సస్పెండ్ చేయడం రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఉద్యోగులు కూడా తెలంగాణ ప్రజల్లో భాగమనే విషయం పాలకులు గ్రహించాలని కోరారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం సమంజసం కాదని హితవ్ పలికారు. ఇట్టి చర్యలను అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

లకావత్ సరోజకు డాక్టరేట్

హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీతాఫల్ మండి,హైదరాబాద్ లో కామర్స్ అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్న లకావత్ సరోజకు ద్రావిడియన్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. సరోజ 'ఫైనాన్షియల్ ఫర్ఫామెన్స్ ఆఫ్ న్యూ ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్స్ ఇన్ ఇండియా – ఏ కంపారిటివ్ స్టడి' అనే అంశంలో పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఈ డాక్టరెట్ ను ప్రకటించారు. ఈ పరిశోధనకు పర్యవేక్షకులుగా ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి రిజిష్టర్ ఆఫ్ ఉసానియా యూనివర్సిటి గారు వ్యవహరించారు. తాను పీహెచ్డీ చేయడానికి భర్త బి. శంకర్ ఎంతగానో ప్రోత్సహించారని సరోజ అన్నారు.ఒకపక్క బోధన నిర్వర్తిస్తు మరోపక్క ఇంటి బాధ్యతలు నెరవేరుస్తూ పిహెచ్డి పూర్తిచేసిన తమ తల్లి కృషి ఎంతో స్ఫూర్తినిచ్చిందని సరోజ పిల్లలు, శరద్ చంద్ర, నందితలు హర్షం వ్యక్తం చేశారు. సరోజకు కామర్స్ లో డాక్టరేట్ రావడం పట్ల సీతాఫల్ మండి ప్రభుత్వ డిగ్రీ) కళాశాల ప్రిన్సిపాల్ డా. రామచంద్రం అభినందనలు తెలియజేశారు. తమతోటి అధ్యాపకురాలికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు శు భాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థుల ను ఉన్నత ఆశయాల వైపు నడిపిస్తూ, ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో డా.సరోజ తెలిపారు.

నరసింహ స్వామి దగ్గరికి సీఎం రేవంత్ రెడ్డి
మోకాళ్ల యాత్ర చేయాలి

- బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) : పాదయాత్ర కాదు ముందు యాదగిరి నరసింహ స్వామి దగ్గరికి సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్ల యాత్ర చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి సూచించారు. రేవంత్ రెడ్డి చేసేది పాదయాత్ర కాదు పాపపు యాత్ర, ప్రాయశ్చిత్త యాత్ర, పశ్చాత్తాప యాత్ర అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణ ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తానని రైతులకు హామీ ఇస్తూ.. ఏకంగా లక్ష్మీనరసింహ స్వామి మీద ఒట్టేశారని ఏనుగుల రాకేశ్ రెడ్డి గుర్తుచేశారు. రాజ్యాన్ని పాలించే రాజు ఒట్టేసే మాట తప్పితే ఆ ప్రభావం, దైవాగ్రహం ప్రజల మీద పడుతుందని చెప్పారు. అందుకే, తెలంగాణలో వర్షాకాలం వర్షాలు ఆలస్యంగా పడ్డాయని అన్నారు. ములుగు అడవులు కూడా ఎన్నడూ జరగని విధంగా విధ్వంసమయ్యాయని.. ధామగుండంలో చెట్లు పోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నాశనమైందని.. రియల్ ఎస్టేట్ రంగం, వ్యాపారాలు, కొనుగోలు అమ్మకాలు ఎక్కడిక్కడ ఆగిపోయాయని.. మార్కెట్లో రూపాయి తిరిగే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. మూసీ పుట్టిన వికారాబాద్లో అడవులు ధ్వంసం చేసి.. మూసీ ప్రవహించే హైదరాబాద్లో ఇల్లు కూలగొట్టి వలిగొండలో పాదయాత్ర చేస్తావా అని రేవంత్ రెడ్డిపై ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. అయినా పాదయాత్ర చేయాల్సింది రైతుల కల్లాల కాడికి, ఛిద్రమైన మా పోచంపల్లి చేనేతల మగ్గాల కాడికి, నిత్యం ఆసుపత్రుల పాలవుతున్న మా గురుకుల విద్యార్థుల దగ్గరకు అని అన్నారు. ప్రజల మద్దతు ఉంటే మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఎందుకు అక్రమంగా అరెస్టు చేస్తున్నావని ప్రశ్నించారు. ప్రజలు నిలదీస్తారని ఈ కథలు పడుతున్నావ్.. దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా పాదయాత్ర చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి, నవంబర్ 8 (ఆర్ఎన్ఎ) : ముఖ్యమంత్రిని అడ్డుకుంటారనే అనుమానంతో బీబీనగర్, వలిగొండ, యాదగిరిగుట్ట, ఆలేరు, చిట్యాల మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆలేరులో హౌస్ అరెస్టు చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అదుపులోకి తీసుకున్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. వలిగొండ, సంగెంలో వందలాది మంది పోలీసులను మోహరించారు. కాగా, పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ ఖండించింది. నాయకులు, కార్యకర్తలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కాగా, సీఎం రేవంత్రెడ్డి రోడ్డు మార్గాన్ని వదిలి, హెలికాప్టర్లో పాదయాత్రకు సిద్ధమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరి భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించే విధంగా రూట్మ్యాప్ను రూపొందించారు. పాదయాత్ర మార్గమధ్యంలో ఆయనకు ఎవరెవరు వంగి దండాలు పెట్టాలి, మెడలో ఎవరు దండలు వేయాలి, హారతులు ఎవరు పట్టాలి, పార్టీ కార్యకర్తల గుంపులు ఎక్కడెక్కడ నిలబడి జై కొట్టాలి.. అనే అంశాలపై ముందస్తుగానే పకడ్బందీ ప్లాన్ చేశారు. ఎంపిక చేసిన రైతులు మాత్రమే ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు వీలుగా సమావేశ స్థలాన్ని సిద్ధంచేసి పెట్టినట్టు తెలిసింది. రైతు సమావేశంలో సీఎంను ఏఏ ప్రశ్నలు అడగాలనే దాని మీద ఓ ఎంపీ సమక్షంలో ఇప్పటికే వారికి శిక్షణ ఇచ్చినట్టు తెలుస్తున్నది. పతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టడానికి మూసీ పరీవాహక ప్రాంతం వెంట పాదయాత్ర చేస్తానని తొలుత సీఎం రెవంత్రెడ్డి ప్రకటించారు.

పాదయాత్ర కుదింపు

సీఎం రేవంత్రెడ్డి శుక్రవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని అదేరోజున మూసీ ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తానని తొలుత ప్రకటించారు. సంగెం గ్రామం నుంచి మూసీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే మూడు రోజులు చేస్తానన్న పాదయాత్ర.. ప్రజా వ్యతిరేకత కారణంగా ఒక్కరోజుకే కుదించి మొక్కుబడిగా చేపడుతున్నట్టు అర్థమవుతున్నది. ఈ మేరకు శు క్రవారం ఉదయం సంగెం నుంచి మూసీ నది కుడి ఒడ్డు నుంచి యాత్ర ప్రారంభమై, భీమలింగం వరకు దాదాపు 2.5 కిలోమీటర్ల వరకే పాదయాత్ర కొనసాగుతుందని, అక్కడి నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు యాత్ర కొనసాగిస్తారని నిర్వాహకులు ప్రకటించారు.

ఆదివాసీ యువకులను విడుదల చేయాలి

- పౌరహక్కుల సంఘం రాష్ట్ర కమిటీ తెలంగాణ డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) : చత్తీస్ఘడ్ రాష్ట్రంలోని మూలవాసి బచావో మంచ్ కార్యకర్తలను చత్తీసుఘడ్ రాష్ట్ర సాయిధ రిజర్వుడు పోలీసులు అక్రమంగా నిర్బంధించ డంతో యువకుల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నారు నిర్బంధించడం పట్ల ప్రజలు ప్రజాస్వామ్య వాదులు మేధావులు ఆందోళనకు గురవుతున్నారని, వారిని వెంటనే విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు డిమాండ్ చేశారు. నంబి ధారకు చెందిన స్థానిక బచావో మంచ్ కార్యకర్తలు నంబి నుండి కొండ ఫాలికి వెళు న్నారని, అప్పటికే రాత్రి కావడంతో గుండిర్గూడలో పడుకున్నారని, 8వ తేదీ రెండో రోజు గుండిర్గూడన్ గ్రామం నుంచి 9 గంటలకు పోలీసులు సమీప గ్రామానికి చేరుకున్నారని, అరెస్టు చేసి అదృశ్యం చేశారని పేర్కొన్నారు. బీజాపూర్లో పోలీసుల పెట్రోలింగ్లో గుండిర్గూడన్ గ్రామంలో పట్టుబడ్డారని, అర్జున్ సోధి, ముయా హేమ్లా, నగేష్ బడ్సే, జోగా మీడియం, గిల్లు కాటం, భీమా కుంజం లకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వెంకటాపురం దొంగల ముఠా అరెస్టు...

నూగూర్ వెంకటాపురం నవంబర్ 8(జనం సాక్షి): ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో వరుస దొంగ తనాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్న ముఠాను వెంకటాపురం పోలీసులు చేధించి అరెస్టు చేశారు. పోలీస్ వారు వాహనాలు తనిఖీ చేయు చుండగా ముగ్గురు వ్యక్తులు హీరో హోండా స్ప్లెండర్ మోటార్ సైకిల్ పై వస్తూ పోలీస్ పార్టీని చూసి వెనుకకు త్రిప్పుకొని పారిపోవుటకు ప్రయత్నం చేయగా పోలీస్ వారు బైక్ సహా పట్టుకొని అడగగానే వారు తడబడుతూ సమాధానం చెప్పారు.వారిని పంచుల సమక్షంలో విచారణ చేయగా వారు గత మూడు రోజుల నుండి వెంకటాపురం మండలంలో తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నామని అన్నారు. దొంగతనం చేయగా దొరికిన ఆభరణాలలో కొనింటిని తెలిసిన వ్యక్తి కి అమ్మడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఆభరణాలు మా వద్ద ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఎవరైనా తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం చేయడానికి వస్తున్నామని తెలియజేసారు. వరుస దొంగ తనాలు చేసిన వారి పేర్లు 1)జూపాక ప్రశాంత్ తండ్రి సారయ్య వయసు 26సంవత్సరాలు, కులం మాల వృత్తి కారు డ్రైవర్, గ్రామం రామన్న గూడెం, ఏటూరునాగారం మండలం, ములుగు జిల్లా, 2)కల్తీ రాజు తండ్రి సత్తిబాబు వయసు 34సంవత్సరాలు, కులం కోయ వృత్తి, తాపీ మేస్త్రి గ్రామం ఖానాపూరం ఖమ్మం,బల్లి గట్నం, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 3)గార ప్రవీణ్ తండ్రి వెంకటేశ్వర్లు వయసు 24సంవత్సరాలు, కులం బిసి వాడబలిజ, వృత్తి డ్రైవర్ గ్రామం లంబాడి గూడెం (తండా), ఏటూరునాగారం మండలం, ములుగు జిల్లా, వీరు దొంగతనం చేసిన వస్తువులు బంగారం చెవి కమ్మలు ఒక జత,ఇంటి తాళం పగల గొట్టే లివర్, సంసంగ్ స్మార్ట్ ఫోన్, బంగారపు రింగ్, వెండి పట్టీలు, కిపాడ్ ఫోన్, బంగారం రింగులు రెండు, రియల్ మీ స్మార్ట్ ఫోన్, హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ నెం :ఏపి 26ఎన్ 2815 గల బైక్, 5000/- వేల రూపాయలు రికవరీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై కె తిరుపతి రావు, సిఐ బండారి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్పై ముఖ్యమంత్రి భాష దుర్మార్గం

తెలంగాణ అడ్వకేట్ జేఏసి అధికార ప్రతినిధి మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర

హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి నేరస్తుల భాష వాడుతున్నారని, రాజ్యాంగంపై ప్రమాణం చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వ్యక్తి రౌడీలు, గూండాలు, నొటోరియస్ క్రిమినల్ వాడే భాష అత్యంత దుర్మార్గం ఈ భాష తెలంగాణ ప్రజలకే తలవంపులు తెచ్చే విధంగా ఉందని తెలంగాణ అడ్వకేటగ్ జేఏసీ అధికార ప్రతినిధి, మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర అన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణలో అభివృద్ధిని సంక్షేమాన్ని దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చేసిన ముఖ్యమంత్రిని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న భాష ఆక్షేపనీయమన్నారు. 'స్వతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఇలాంటి భాషను పేగులు మెడలో వేసుకుంటాం కనుగొడ్లు పీకి గోలీలాడతాం పండబెట్టి తొక్కుతాం ముక్కలు ముక్కలుగా నరుకుతాం రక్తం తాగుతాం చంపుతాం గుద్దుతాం తొక్కుతాం ఇలాంటి భాష ఇప్పటివరకు దేశంలో ఏ ముఖ్యమంత్రి గానీ ఏ మంత్రులు గాని వాడనటువంటి భాషని తెలంగాణ రాష్ట్రంలో మాట్లాడుతున్నారంటే ఇది తెలంగాణ ప్రజలకు అత్యంత అవమానకరంగా, తలవొంపులు తెస్తున్న ఇలాంటి నాయకులు పదవిలో కొనసాగటానికి ఏమాత్రం అర్హులు కారు' అని అన్నారు. రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ గాంధీని తెలంగాణ ప్రజలకు తండ్రి లాంటి మనిషిని ఇలా అవమానించడం అత్యంత దుర్మార్గం ఇతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసే వరకు న్యాయపోరాటం చేస్తామన్నారు. ఇలాంటి భాష వాడుతున్న మంత్రులను ముఖ్యమంత్రిని పదవిలో కొనసాగటానికి అనర్హుల్గా ప్రకటించే వరకు కోర్టులో కేసులు వేస్తామన్నారు. తెలంగాణ ఇలవేల్పు అయినా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని, రాబోయే కాలంలో ఇలాంటి భాష వాడకుండా వాళ్లకి కనువిప్పు కలిగించాలని కోరారు.

ప్రపంచ ప్రజలకు భరోసా ఇచ్చేది వ్యవసాయ రంగం ఒకటే!

ప్రపంచంలోని శ్రామిక శక్తిలో నాలుగింట ఒక వంతు మంది వ్యవసాయంలో పనిచేస్తున్నారు. అనేక తక్కువ-మధ్య-ఆదాయ దేశాలలో, ఎక్కువ మంది వ్యవసాయంలో పని చేస్తారు వారి ప్రధాన ఆదాయ వనరుగా దానిపై ఆధారపడతారు. కొన్ని శతాబ్దాల క్రితం, సంపన్న దేశాలలో కూడా ఇది వాస్తవం. దేశాలు సంపన్నమవుతున్న కొద్దీ, ప్రజలు పరిశ్రమలు , సేవలలో ఉపాధి వైపు వెళ్లడం వల్ల వ్యవసాయంలో పనిచేసే జనాభాలో వాటా తగ్గుతుంది. రైతులలో కూడా, ఆదాయాలు ఉత్పాదకత స్థాయిలలో చాలా పెద్ద తేడాలు ఉన్నాయి. ఒక్కో కార్మికునికి జోడించిన విలువ దేశాల మధ్య పది రెట్లు మారుతుంది.

వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ముడి పదార్థాల అవసరాలను తీర్చడం, తద్వారా అందించడం గ్రామీణ జనాభాకు ఉపాధి అవకాశాలు కల్పించాయి. వ్యవసాయం, మార్కెట్ శక్తులకి రైతులకు మరింత బాధ్యతాయుతమైన ,స్వీకృతమైన రైతులతో వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన పనితీరుతో రాష్ట్రంలో వరంగల్ అర్బన్ జిల్లా అన్ని జిల్లాల్లో ఒకటిగా ఉంది.అనేక అభివృద్ధి పథకాలను అమలు చేయడం ద్వారా వ్యవసాయంలో అధిక వృద్ధిరేటును సాధించడమే కాకుండా, సమర్థవంతమైన పొడిగింపు సేవల ద్వారా ఉత్పత్తిని పెంపొందించే వ్యవసాయ సాంకేతికతలను ప్రచారం చేయడం ద్వారా వ్యవసాయశాఖ అధిక వృద్ధి రేటును సాధించటానికి వ్యవసాయ శాఖ ఈ సవాలును చేపట్టింది. ఎన్ఎంఎస్ఎ, ఆర్ఎడి కింద ఇంటిగ్రేటెడ్ సేద్యం వ్యవస్థలు, పిఎంకెఎస్వై కింద మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్ ద్వారా నీటి నిర్వహణ సహా సమగ్ర నీటి నిర్వహణ కార్యకలాపాలు, పికెవిఎ కింద సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సహించడం, ఎన్ఎఫ్ఎస్ఎం కింద ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుతుంది. మరింత, ఫీల్డ్ స్థాయిలో శిక్షణలు, ప్రదర్శనలు సమీకృత పోషక నిర్వహణ (ఐఎన్ఎం) , ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ (ఐపిఎం) పద్ధతులు స్వీకరించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించాలనే లక్ష్యంగా ఉంది. అంతేకాకుండా, వ్యవసాయ ఉత్పత్తులకు మంచి రాబడి , విలువలను పెంచుటకు పంటల విస్తరణ కూడా జిల్లా వ్యవసాయ క్షేత్రం ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. జిల్లా ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ప్రబలమైన రంగం, ఎందుకంటే జనాభాలో 18 శాతం మంది జీవనోపాధి కోసం వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారు. వ్యవసాయ ఉత్పత్తిలో స్థిరత్వాన్ని నిర్ధారించడం , పెరుగుతున్న జనాభా ఆహార అవసరాన్ని తీర్చడానికి.

2.నేటి ఆధునిక ప్రపంచంలో వస్తువు ఉత్పత్తి రంగాంగాని సేవా రంగం గానీ కోట్లాదిమంది నిరుద్యోగులకు బతుకు తెరువులు చూపగలిగే స్థితిలో లేదు. మిగిలిందల్లా వ్యవసాయ రంగమే! కోవిడ్ 19 సమయంలో ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగులు అందర్నీ అక్కున చేర్చుకున్నది వ్యవసాయ రంగం మాత్రమే! వ్యవసాయం లాభసాటిగా ఉంటే గ్రామీణులు నగరాలకు వలసలు రారు. అప్పుడు కారు చౌకగా కార్పొరేట్లకు కార్మికులు దొరకరు. అందుకే వ్యవసాయం లాభసాటిగా లేకుంటే ఇప్పటికైనా జాగ్రత్త పడటం అవసరం.

దేశంలోని సుమారు 65% జనాభా 35 ఏళ్ల లోపువారు, వీరికి నిరుద్యోగం, చదువుకు తగిన ఉద్యోగం లేకపోవడం ప్రధాన సమస్యలు, కోవిడ్ అనంతరం సమస్య మరింత జలం అయ్యింది. 2016లో మోదీ తెచ్చిపెట్టిన పెద్ద నోట్ల రద్దు, 2017లో హడావుడిగా అరంభమైన జీఎస్టీ వంటివి చిన్న, మధ్యతరహా పరిశ్రమలను దెబ్బతీసి నిరుద్యోగ సమస్యను మరింత పెంచాయి.

దేశంలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే వాగ్దానం ఆసరాగా 2014లో బీజేపీ అధికారంలోకి రాగలిగింది. ఇదే నేపథ్యంలో, మోదీ ప్రభుత్వం నరుకు ఉత్పత్తి రంగాన్ని దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక ఉపాధి కల్పనా రంగంగా... దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో 25% స్థాయికి చేర్చే పేరిట 'మేకిన్ ఇండియా' కార్య క్రమాన్ని ఆరంభించింది. దశాబ్ద కాలం తర్వాత, వెనక్కిచూసుకుంటే స్థూల జాతీయ ఉత్పత్తిలో ఈ రంగం వాటా 15-17 శాతం మధ్య ఎదుగూ బొదుగూ లేకుండా మిగిలిపోయింది. 2020లో అరంభమైన 'ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం కూడా సాదించింది నామ మాత్రమే.మేకిన్ ఇండియా కార్యక్రమం విజయవంతం అయ్యే అవకాశాలు లేవంటూ అప్పట్లోనే రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ చెప్పారు. చైనా ప్రపంచం యావత్తుకూ సరిపోయే స్థాయిలో, చవకగా సరుకులను ఉత్పత్తి చేస్తోంది గనుక ప్రపంచానికి మరో చైనా అవసరం లేదంటూ సున్నితంగా హెచ్చరించారు. ఈ రచయిత కూడా 2008 ఆర్థిక సంక్షోభం అనంతరం, అంతర్జాతీయంగా డిమాండ్ పతనం వంటి వివిధ కారణాలను పేర్కొంటూ మేకిన్ ఇండియా దేశ సమస్యలకు పరిష్కారం కాదంటూ ఒక వ్యాసం రాసివున్నారు.

రైతుకు వ్యవసాయం లాభసాటిగా ఉంటే అది అతని కొనుగోలు శక్తిని పెంచి తద్వారా నగర ప్రాంత పారిశ్రామిక సరుకులకు డిమాండ్ను కల్పిస్తుంది. దేశ జనాభాలోని 55% పైన ఉన్న రైతాంగం బాగుంటే, విదేశాలలోని డిమాండ్, కొనుగోలు శక్తి, ఎగుమతులతో నిమిత్తం లేకుండా దేశంలోనే డిమాండ్ను సృష్టించవచ్చు. ఈ పరిష్కారాన్ని చెప్పలేని మేధా దుర్బలత్వంతో రఘురామ్ రాజన్ వంటివారు మిగిలిపోతున్నారు.

దేశంలో నిరుద్యోగం పరిష్కారానికీ, వృద్ధి రేటు పెంపుదలకూ దారి ఏమిటనే చర్చ ముమ్మరంగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యం లోనే, ఈ మధ్య రఘురామ్ రాజన్ 'బ్రేకింగ్ ద మాల్డ్ రీ ఇమేజింగ్ ఇండియాస్ ఎకనామిక్ ఫ్యూచర్ పేరిట రోహిత్ లాంబా అనే పెన్సి ల్వేనియా విశ్వవిద్యాలయ ఆచార్యునితో కలిసి ఒక పుస్తకం రాశారు. దీనిలో భాగంగా మేకిన్ ఇండియా, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక విధానాలు ఖర్చు ఎక్కువ, ఫలితం తక్కువగా తయారయ్యాయని పేర్కొన్నారు. ఈ సరుకు ఉత్పత్తి రంగంపై దృష్టిని కాస్తంత తగ్గించు కొని, భారతదేశం ఇప్పటికే బలంగా వున్న సేవా రంగంపై దృష్టి పెట్టాలన్నారు. తద్వారా మెరుగైన ఉపాధి కల్పన, వృద్ధి రేటులను సాధించవచ్చనేది వారి వాదన. దీని కోసమై యువజనుల నిపుణతల స్థాయిని పెంచి వారిని సేవా రంగ ఉపాధికి సిద్ధం చేయాలన్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం కొరియా, జపాన్... అలాగే చైనా వంటి దేశాలు అనుసరించిన ఆర్థిక వృద్ధి నమూనా అయిన మొదటగా వ్యవసాయ రంగం నుంచి సరుకు ఉత్పత్తి రంగం దిశగా సాగడం,ఆనంతరం మాత్రమే సేవా రంగం వృద్ధి దిశగా వయనించడం అనివార్యం కాదని రాజన్ వాదిస్తున్నారు. అనేక ధనిక దేశాలలో ఇప్పటికే సేవా రంగం వాటా జీడీపీలో 70% మేర ఉందనీ, ఈ రంగం లో జీడీపీ వాటా సుమారు 60% పైన వున్న భారత్ కూడా పాత నమూనాని పక్కన పెట్టి మరింతగా సేవా రంగంలోకి వెళ్ళాలనేది రాజన్ తర్కం.సేవా రంగం వృద్ధి చెందాలంటే యువజనుల విద్యా నిపుణతల స్థాయి సరుకు ఉత్పత్తి రంగంలో కంటే అధికంగా ఉండాలి. ఇంజనీ రింగ్ విద్యార్థులు కూడా సేవా రంగం తాలూకు సాఫ్ట్వేర్ రంగంలో ప్రవేశించగల గడంలో ఎదుర్కొంటున్న సాఫ్ట్ స్కిల్స్ లోటును చూస్తున్నాం. సేవా రంగంలో ఆంగ్ల భాషా ప్రావీణ్యం అవసరం తెలిసిందే. దేశంలోని ఎంతమంది యువజనులకు ఈ రంగంలో ప్రవేశించగల స్థాయి ఆంగ్ల భాషా ప్రావీణ్యం ఉంది? దేశంలోని మొత్తం కార్మికులలో 70% మంది మాత్రమే అక్షరాస్యులు, వీరిలో కూడా 25% మంది ప్రాథమిక స్థాయి విద్యలోపే పాఠశాల చదువు మానివేసిన వారు. దేశంలోని 20% సంస్థలు మాత్రమే తమ (ప్రపంచ బ్యాంకు పరిశోధన). ఉద్యోగులకు తగిన శిక్షణను ఇచ్చుకునే ఏర్పాట్లను చేస్తున్నారు.

ఈ స్థితిలో, గ్రామీణ యువజనులను సేవా రంగం దిశగా ఇప్పటికిప్పుడు తీసుకెళ్ళగలమా? నేడు సాఫ్ట్వేర్ రంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పరిణామాలు అక్కడా ఉపాధికి కలి- గండికొడుతున్నాయి. ఈ స్థితిలో ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి కోసం విడి రఘురామ్ రాజన్ వంటి వారు కూడా సేవా రంగాన్ని ఎందుకు పరిష్కారంగా చెప్పజూస్తున్నారు?దీనికి కారణం ఒక్క ముక్కలో చెప్పాలంటే 'బీయింగ్ డిటర్మిన్స్ కాన్షియస్నెస్' (మన అస్తిత్వమే మన ఆలోచనలను నిర్ణయిస్తుంది.

2.ఉత్పత్తి రంగం గానీ, ఇటు సేవా రంగం గానీ, కోట్లాది మంది నిరుద్యోగ యువతకు బతుకుచెరువును చూప గల స్థితి లేదు. మిగిలిందల్లా, మన వ్యవసాయ రంగమే ఈ రంగంలో ఇప్పటికే, అవసరాన్ని మించి మానవ వనరులు చిక్కుకు పోయి ఉన్నాయన్నది నిజం.

ప్రస్తుత ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల 'సంస్కరణల' యుగంలో వ్యవసాయ రంగంపై చిన్న చూపు పెరిగింది. గ్రామీణ వ్యవసాయ రంగం, నగర ప్రాంత పారిశ్రామిక రంగాల మధ్యన ఉన్న సమీకరణం గ్రామీణ ప్రాంతాలకు వ్యతిరే కంగా ఉంది. వ్యవసాయ రంగ సరుకులను కారు చవుకగా, నగర ప్రాంతాలలో అందుబాటులో ఉంచడమనేది పారిశ్రామిక కార్పొరేట్ వర్గాల అవసరం. గ్రామీణ రైతాంగానికి లాభసాటి ధరలను కల్పిస్తే ఆ సరుకుల ధరలు, నగర ప్రాంత మార్కెట్లలో అధికంగా ఉంటాయి. నగర ప్రాంత కార్మికులు, ఉద్యోగులకు అవి ఖరీదైనవి అవుతాయి. అప్పుడు వేతనాల పెంపుదల కోసం యజమానులపై ఒత్తిడి తెస్తారు. ఇది పారిశ్రామిక అశాంతిగా మారవచ్చు. ఒక మోస్తరు వేతనాలతోనే పని చేయించుకోగ లగాలంటే రైతాంగ ఉత్పత్తులకు తక్కువ ధరలు ఉండేలా జాగ్రత్తపడడం కార్పొరేట్లకు అవసరం.గ్రామీణ రైతాంగానికి వ్యవసాయం లాభసాటిగా ఉంటే వారు నగరాలకు రారు. అప్పుడు నగర ప్రాంతాలలో కార్మికుల సరఫరా తగ్గుతుంది. కార్మికులకు డిమాండ్ పెరుగుతుంది. దీని వలన, పారిశ్రామికవేత్తలు అధిక వేతనాలను చెల్లించి పనిలో పెట్టుకోవలసి వస్తుంది. దీనికి కూడా పరిష్కారమే గ్రామీణ వ్యవసాయం లాభ సాటిగా లేకుండా 'జాగ్రత్త పడడం'. ఈ కథలో సూత్రధారులు ప్రపంచీకరణ వంటి నయా ఉదారవాద విధానాలను మన మీద రుద్దుతోన్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధులు. ఆ ఆలోచనా విధానం తాలూకు ప్రతినిధిగా రఘురామ్ రాజన్ వ్యవసాయం ఊసు ఎత్తలేరు. దాన్ని దేశానికీ, ఉపాధి కల్పనకూ దారిగా చూపలేరు. రైతుకు వ్యవసాయం లాభసాటిగా ఉంటే అది అతని కొనుగోలు శక్తిని పెంచి తద్వారా నగర ప్రాంత పారిశ్రామిక సరుకులకు డిమాండ్ను కల్పిస్తుంది. దేశ జనాభాలోని 55%పైన ఉన్న రైతాంగం బాగుంటే, విదేశాలలోని డిమాండ్, కొనుగోలు శక్తి, ఎగుమతులతో నిమిత్తం లేకుండా దేశంలోనే డిమాండ్ను సృష్టించవచ్చు. ఈ పరిష్కారాన్ని చెప్పలేని మేధా దుర్బలత్వంతో రఘురామ్ రాజన్ వంటివారు మిగిలిపోతున్నారు.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

యూట్యూబర్స్ కోసమే బ్రాడ్ కాస్టింగ్ బిల్

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

బీజేపీ, ఎన్డిఏ ప్రభుత్వం త్వరలో బ్రాడ్ కాస్టింగ్ బిల్ ను ప్రవేశపెట్టబోతున్నది. నిజం అనే, దేశంలోని ఒక 10 నుంచి 20 గొంతులను అణిచివేసే చర్య ఇది అనక తప్పదు. వందల సంఖ్యలో, జాతీయ, రాష్ట్రస్తాయి ఛానల్స్ ప్రభుత్వం అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వం తానే అంటే తందాన అనే యూట్యూబ్ లు ఉన్నాయి. స్వంత మీడియా ఉన్నది. అయితే ప్రస్తుతం వీటి అన్నింటి తల దన్నే విధంగా కొన్ని యూట్యూబ్ లు ఇప్పుడు లక్షల్లో కోట్లలో సబ్స్ క్రైబర్స్ తో నేల మీద నిజం ను తెలుపుతున్నాయి.

యూట్యూబర్స్ సబ్స్ క్రైబర్స్ 20 కోట్లకు పైమాటే

మొత్తంగా ఇలాంటి వారి సబ్స్ క్రైబర్లు కూడితే 20 కోట్లకు పైగానే ఉంటారు. మన తెలుగు రాష్ట్రాల్లోని తులసి చందు సహా జాతీయ స్థాయి లో హిందీ యూట్యూబర్లు రవిష్ కుమార్, అభిసార్ శర్మ, ఆర్భా ఖానం, ప్రగ్యా, సాక్షి జోషి, బాషా, పుణ్య ప్రసూన్,ధ్రువ్ రాఠీ, ఇలా బోలెడు మంది ప్రభుత్వం కు కొరకారాని కొయ్యలా మారారు, అనే అభిప్రాయం ఉన్నది. వీరంతా, ఇలాంటి వారంతా ఇప్పుడు, దేశ ప్రజలను నిజం వైపు ప్రభావితం చేస్తున్నారు. అందుకే ఇలాంటి వారి నోరు, గొంతు నొక్కాలి! అందుకోసం బ్రాడ్ కాస్టింగ్ బిల్ తెచ్చి కట్టడి చేయాలి. వారిని ఆర్థికంగా దెబ్బ తీయాలి.,ది వైర్,న్యూస్ క్లిక్ లాంటి యూట్యూబ్ ఛానల్ లను కూడ టార్గెట్ చేసుకున్నారు.కొంత మంది మీద విచారణలు చేసారు.ఐటి దాడులు చేసారు.కేసులు పెట్టి, ఇబ్బంది పెట్టారు.అయినా పెద్దగా వారిని నేలమీద నిజం చెప్పడం ను, చూపడం ను ఆపలేకపోయారు.బీజేపీ కి యూట్యూబ్ నెట్వర్క్ చాలా భారీగా ఉన్నా, స్వయంగా పీఎం మోడీ కి యూట్యూబ్ ఉన్నా, కొద్ది మంది నిజం చెప్పే వారి ముందు వారి యూట్యూబ్ ఛానల్స్ పనికి రావడం లేదు! వాటికీ అబద్దాలు ప్రచారం చేస్తారని, విద్వేషాలను రెచ్చగొడుతారనే పేరు, అభిప్రాయం ఉన్నది.అయితే నిజం చెప్పే వారిని అంతిమంగా బ్రాడ్ కాస్టింగ్ బిల్లు తెచ్చి కట్టడి చేయడం, యూట్యూబ్ లను బంద్ చేసుకునే విధంగా చేయడం కోసం ప్రభుత్వం యోచిస్తున్నది. ప్రభుత్వం కు తెలియకుండా, అనుమతి లేకుండా కంటెంట్ ను ప్రసారం చేయలేరు, ఇది ఒక్కటి చాలు, ఈ బిల్లులో ఇది ఉంటే చాలు! నిజాయితీ గా పనిచేస్తున్న యూట్యూబర్ లందరి గొంతు పిసికినట్లే!ఇంతకన్నా ఘోరం ఏముంటుంది. కాపీ రైట్స్ ఉండనే ఉన్నాయి. దీనితోనే కొంత పరేషాన్ ఉన్న యూట్యూబర్లు కేంద్రం బ్రాడ్ కాస్టింగ్ బిల్లు తెచ్చి ఆమోదిస్తే, మీడియా ద్వారా నిజం తెలిసే అవకాశమే ఉండదు!చెప్పే అవకాశం ఉండదు!భావప్రకటన స్వేచ్ఛ ఉండదు.

కంటెంట్ ముందు తెలుపాలా?

అసలు కంటెంట్ మీడియా ముందు ఏమిటో ప్రభుత్వం కు చెప్పి చేయాలంటే ఎలా? వాస్తవానికి ప్రజల టాక్స్ పైసలతో నడుస్తున్న దూరదర్శన్ అయినా, అటు బీబీసీ అయినా ఇండిపెండెంట్ గా ఉండాలి.కాని బీబీసీ కి ఉన్న స్వేచ్ఛ దూరదర్శన్ కు లేదు!విషయం జగమెరిగిన సత్యం! నిజానికి కేంద్రం గత పది ఏండ్లలో ఏ బిల్లు తెచ్చినా అది మొత్తంగా ప్రజా ప్రయోజనాలకు ఉపయోగకరం గా లేదు. 44 కార్మిక చట్టాలను పూర్తిగా రద్దుకు పూనుకుని నాలుగు కోడ్ లుగా మార్చడం, రైతు వ్యతిరేక నల్ల చట్టం తీసుకుని రావడం, ఇలా ఏ చట్టం అయినా, ఏ సంస్కరణ అయినా కేవలం అధికారం అంతా తన చేతిలో పెట్టుకోడానికే అనేది, చాలా సందర్భాలలో రుజువు అయ్యింది.ఇప్పుడు బ్రాడ్ కాస్టింగ్ బిల్లు తెస్తున్నారు.జాతీయ మీడియా లో పెద్ద పెద్ద టీవీ లన్నీ అంబానీ, అదాని చేతుల్లోకి వెళ్లిపోయాయి. వాళ్లంతా కేంద్రం కు అనుకూలం అయిపోయారు.

మీడియా కంట్రోల్ కోసమే బిల్లు

ప్రజల సమస్యల మీద వార్తలు, స్టోరీ లు, డిబేట్ లు లేక దశాబ్ద కాలం గడిచింది.ఇండిపెండెంట్ గా పని చేయాల్సిన కేంద్రం లోని ఏజెన్సీ లు అంతా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో కీలు బొమ్మలు అయ్యాయి. జ్యూడిషియరీ కొంత, కొంత యూట్యూబర్లు ప్రజల దిక్కు కనిపిస్తున్నది. మొత్తంగా దేశంలో తన హుకుం ను చలాయించుకుంటున్న కేంద్రం ఇప్పుడు మీడియా కంట్రోల్ పనిలో నిమగ్నం అయ్యింది. అందుకే బ్రాడ్ కాస్టింగ్ బిల్ తెస్తున్నది.విపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించాలి. బ్రాడ్ కాస్టింగ్ బిల్లును అడ్డుకోవాలి!పత్రికా స్వేచ్ఛను కాపాడాలి.

అఘోరీల అఘోరం

బట్టలు లేకుండా బహిరంగంగా అంగ ప్రదర్శన చేస్తూ తిరుగాడే అఘోరీలను చూసి అబ్బురపడతావ్ ఎందుకు? వెకిలిచేష్టలతో, వెర్రివేషాలతో ఒంటిపై పూసుకున్న బూడిదను చూసి ఆశ్చర్యపడతావు ఎందుకు..? కాలుతున్న శవాన్ని పీక్కు తినేవారంటే, పచ్చినెత్తురు తాగేవారంటే, ఒంటిపై నూలుపోగు లేకుండా దిగంబరంగా తిరగాడే వారంటే.. ఎందుకంత తన్మయత్వం ? ఎందుకింత భక్తితత్వం ? ఇదేనా మన సనాతన హిందూ ధర్మం?

మనిషి పుర్రెలో భుజించడం, శవాలపై కూర్చుని ధ్యానం చేయడం, అర్ధరాత్రి స్మశానాల్లో తిరుగుతూ ప్రజల్ని భయపెట్టడం, మహిమలు, మంత్రాలు, అతీంద్రియ శక్తులు ఉన్నాయని ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం, మనిషి ఎముకల్ని పుర్రెల్ని ఒంటిపైన ధరించడం, గంజాయి మత్తులో అహర్నిశలు తూగుతూ గడపడం, మతి చలించడం తప్ప మరేమీ కాదు శ్రమకు జడిసి, సోంబేరితనాన్ని వలసి పిచ్చి వాళ్ళుగా బతికే వాళ్ళు నీ దృష్టికి మహాత్ములుగా, మహనీయులుగా కనిపిస్తున్నారా? ఇదేనా సనాతన హిందూ ధర్మం ? ఇలాంటి విచిత్ర వేషాలు, విన్యాసాలు నీకు చిత్రంగా అనిపిస్తున్నాయా? ఎందుకు? ఏమిటి?ఎలా? అనే ప్రశ్న నీ మెదడును తొలచడం లేదా? ఇదేనా, సనాతన ధర్మం..? ఈ భూమి మీద నివసించే అన్ని జీవులకంటే మనిషి భిన్నమైన వాడనీ, సృజనాత్మక ఆలోచన గలవాడనీ ఆనాటి ఆటవిక సమాజంలో కూడా అద్భుతమైన మేధో సంపత్తిని పెంచుకొని అజ్ఞానాన్ని విడిచి విజ్ఞానం వైపు అడుగులు వేసింది. ఆనాడే సిగ్గుపడి ఆకులు అలములు కట్టుకొని తిరిగావే.. ఇప్పుడేమైంది ఆ తెలివి మతం మత్తులో పడి మతిభ్రమించిందా..! మైకం కమ్మిందా..!

(అన్ని దేశాలు నవనాగరికత వైపు అడుగులు వేస్తూ ప్రగతి పథంలో ముందుకు నడుస్తున్నాయి. కానీ ఈ నా భారతదేశంలో మాత్రం కులము, మతము, మంత్రాలు, మహిమలు, అతీంద్రియ శక్తులు, మూఢనమ్మకాలు, బాబాలు స్వామీజీలు, పూజారులు,ముల్లాలు,పాస్టర్లు అఘోరాల జాడ్యంలో చిక్కిపోయి అనాగరిక సమాజం వైపు అడుగులు వేస్తుంది.)

ఓ నా ప్రియమైన దేశ ప్రజలారా
ప్రతిదీ నిశితంగా పరిశీలించి ఆలోచించండి.
అప్రమత్తంగా ఉండి..
మోసాన్ని, దోపిడీని, పసిగట్టి పాతరేయండి.

బొమ్మెన రాజ్ కుమార్
భారత నాస్తిక సమాజం
ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్

విలువలకు ప్రాణ ప్రతిష్ఠ చేయాలి

యువతరం ఆలోచనలు పెడదారి పట్టాయి. చదువులు జ్ఞానాన్ని ప్రసాదించడం లేదు. సంపాదనకోసమే చదువులు అనే విధంగా తయారైన పరిస్థితుల్లో నిజమైన జ్ఞానం నశించింది. అడ్డదారుల్లో సంపాదనకోసం అడ్డమైన మార్గాల కోసం అన్వేషించే క్రమంలో కొంతమంది నీతికి నిలువెల్లా పాతర వేసి సమాజానికి గుదిబండలుగా తయారౌతున్నారు."శాంతము లేనిదే సౌఖ్యము లేదు" అనే హితోక్తి చెవికెక్కడం లేదు. సంపాదనలో తలమునకలై , విలువలను,మానవ సంబంధాలను త్యజించి విలువైన జీవితాన్ని వృథాచేయడం లోని ఓచిత్యమేమిటో అవగతం కాదు. గంజి త్రాగి,గుడిసెలో జీవిస్తూ కటిక నేలపై సుఖనిద్ర పోయే బీదవాడి కున్న ప్రశాంతత, ఆకాశ హర్మ్యాల్లో జీవిస్తూ, కరెన్సీ కట్టల మధ్య కాలక్షేపం చేస్తూ, పట్టు పరుపుల మీద శయనించే ఐశ్వర్యవంతుడికి లేదు.స్వార్థ చింతన వదలి పెట్టి నిజాయితీతో జీవించాలి. కూడు, గూడు, గుడ్డ, విద్య,వైద్యం,ఆరోగ్యం ఇవే నిజమైన మానవ అవసరాలు. అవసరానికి మించిన సంపద అనర్థదాయకం. పరుల కడుపు కొట్టి జీవించంలోని పైశాచిక ఆనందం అంతిమంగా పతనానికే దారితీస్తుంది. ఇది చరిత్ర చెబుతున్న సత్యం.ఈ జన్మలో మానవ సంబంధాలకు తిలోదకాలిచ్చేసి,ఉందో లేదో తెలియని మరుజన్మ కోసం ప్రాకులాడడం మూర?లక్షణం. సకల పాపాలు చేసి, స్వార్థంతో జీవితమంతా పరులను పీడించి , అసూయాద్వేషాలతో తమ హృదయాలను పాషాణ సదృశంలా తయారు చేసి "విధి లిఖితం...విధి వంచన" అంటూ విపరీతార్థాలతో మభ్య పెట్టడం అబద్ధాలకు ఆభరణం తొడగడం వంటిది. "నీరు పల్లమెరుగు- నిజం దేవుడెరుగు" అన్న చందంగా నిజం నిలకడ మీద తెలుస్తుంది. అయితే నిజాన్ని ఎప్పటికీ తెలియకుండా నిలువెత్తునా పాతిపెట్టే నూతన సంస్కృతి బయలు దేరింది. నిజం చెప్పులు ధరించేలోగా అబద్ధం ప్రపంచాన్ని చుట్టేసినట్టు నిజం చీకటిలో అలమటిస్తున్నది.అబద్ధం కోటి కళలతో శోభాయమానమై వర్ధిల్లుతున్నది. నిజం నిష్ఠుర సత్యం. అది ఏనాటికైనా జయిస్తుంది.నిజమంటే నిజంగానే భయం..అడొక అగ్ని జ్వాల.అబద్ధాన్ని దహించే ఇంధనం పేరే నిజం.నిజాలను నిలువునా ముంచేసి,అబద్ధాలతో బ్రతుకీడ్చే స్వార్థ జీవుల లోకంలో నేడు మంచితనం మసకబారింది. అబద్ధాలనే అగాధాల్లో మునిగి పోయే మానవ సమాజాన్ని నిజంతో వెలికితీసి,బ్రతికించే మహాత్ముల కోసం వెదకినా ప్రయోజనం లేదు. మంచిని పెంచే వారిని నిలువెల్లా ముంచే దానవ సంస్కృతి ప్రబలిపోయిన నేపథ్యంలో అబద్ధాలనే ఆగాధాల జలపాతాల్లో కూడా ఆణిముత్యాల కోసం పరితపించే ప్రబుద్ధులున్నంతకాలం మానవ గతి అధోగతే.నీతి,నిజాయితీలు నేటి సమాజంలో దేవతా వస్త్రాలుగా తయారైనాయి.ఎలా బ్రతకుతున్నామని కాదు. ఎలాగోలా బ్రతికేయాలి అనే వింత ధోరణి వితండవాదం చేస్తున్నది. డబ్బుంటేనే సమాజం లో గౌరవం లభిస్తున్న నేపథ్యంలో విలువలను, వలువలను వదిలేసి ధనార్జనే ధ్యేయంగా మానవ జీవితాలు కొనసాగుతున్నాయి.మంచితనం అసమర్థతగా మారింది. ఇలాంటి అస్తవ్యస్తమైన,అపసవ్యమైన, అనైతిక మానవ ప్రపంచంలో సద్గుణాలు చెల్లని నాణాలుగా మిగిలిపోయాయి. యువతరం మరింత ఘోరంగా తయారైనది. యువతరం లో చదువుకున్నా, లోకజ్ఞానం క్షీణించింది. నేటి చదువులు యువతను ప్రాణమున్న మరమనుషులుగా తయారు చేస్తున్నాయి. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా, గిరిగీసుకుని బ్రతికేస్తున్న యువతలో జడత్వాన్ని వదిలించాలి. చదువులంటే కేవలం ధాబులు- జాబులు మాత్రమే కాదు మానసిక పరిపక్వతకు సోపానాలని గ్రహించాలి. మానవ సంబంధాలను పునః ప్రతిష్ఠించాలి. విలువలకు ప్రాణ ప్రతిష్ఠ చేయాలి.

సుంకవల్లి సత్తిరాజు
(సామాజిక విశ్లేషకులు,మోటివేషనల్ స్పీకర్, 9704903463)

నానీలు

సాహిత్యం మునిగింది
వచనం మత్తులో
ఇప్పుడు పద్యం
ఖాళీ సీస

విదేశాలపై
వ్యామోహం
దూరపు కొండలు
నునుపు కదా

స్త్రీ స్వేచ్ఛ పై
ఉపన్యాసం దంచుతారు
ఇంట్లో ఆడవారి పై
ఆంక్షలు విధిస్తారు

శూన్యం నుంచి
ఏదీ ఉద్భవించదు
ఉన్నదాని నుంచే
కోత్తదీ

పుడుతూ ఏడుపు
ఛస్తూ ఏడిపిస్తూ
మధ్య లో నవ్వగలగడమే
జీవితం

జన సంద్రంలో
ఓట్ల చేపలకై
ధనగాలం విసిరారు
చిక్కాయి కప్పలు

పూల సిద్ధాంతాలు
ఎన్ని పోగుచేస్తేనేం
దండ కుర్చక
అవీ రాద్దాంతాలు

సందేహాలు కాదు
సారాంశం ముఖ్యం
ఇతిహాసాల పై
అనవసర చర్చ

బాల్యం ఐసుక్రీం
కరిగినా తీపి
వృద్ధాప్యం
మిగిలిన ఐసు పుల్ల

వర్షం రాకను
మయూరం ముందే
పసిగట్టినట్లుంది
నాట్యం

ఎంత పెరిగినా
యద దగ్గమైతేనే విలువ
కంకుకైనా
జీవితానికైనా

చీకటి చూడగానే
భయపడట్లుంది
నాలోనే దాక్కుంది
నా నీడ

అనుమానం
పెనుభూతం
పురుషోత్తముడికే
మచ్చ తెచ్చింది

మనిషీ కన్నా
పువ్వులే నయం
జీవం వున్నంతసేపు
కొంతైనా పరిమళం

సెన్సారు బోర్డు
నానాటికీ తీసికట్టు
తెలుగు సిన్మా
మరింత అశ్లీలం

మనిషీ కీ
ఆకాశమంతా ఆశలు
ఆచరణలు మాత్రం
నేలబారు

కట్టెల పొయ్యి
నేటి గ్యాస్
సిలెండర్ యుగంలో
ఒక వింత

ప్రపంచీకరణ
పాప ఫలితం
పక్కపక్కనైనా
పలకరింపు శూన్యం

సెల్ ఫోన్ సంకెళ్ళతో
మనిషీజి
కటకటాలలో
ప్రేమాప్యాయతలు

చెరుకు రైతుల సంక్షేమానికై 'సీఎం ప్రత్యేక కమిటీ'..!

- మంత్రి దామోదర రాజనర్సింహ..!
- 'గోదావరి గంగా' చక్కర కర్మాగారాన్ని ప్రారంభించిన మంత్రి, ఎంపీ..!
- టన్ను చెరుకు ధర రూ:3700

న్యాల్ కల్, రాయికోడ్, నవంబర్ 08, (జనం సాక్షి)

చెరుకు రైతుల సంక్షేమం కోసం స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసిందని, చెరుకు కర్మాగారాలను కొనసాగించేందుకు ప్రభుత్వ, ప్రవేట్ రంగాల ద్వారా కొనసాగించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ చక్కెర కర్మాగారాలను ఎలా ప్రారంభించి కొనసాగించాలనే విషయమై లోతైన అధ్యయనం కొనసాగుతోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్, రాయికోడ్ మండలాల పరిధి, మాటూర్ గ్రామ శివారులో రూ:250 కోట్లతో నిర్మాణం చేపట్టిన "గోదావరి గంగా ఆగ్రో ప్రొడక్ట్స్ చక్కర కర్మాగారం"ను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, కర్మాగారం యజమాని, ప్రముఖ పారిశ్రామిక వేత్త కైలాస్చంద్ గోయల్, ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మధ్యప్రదేశ్ ఎమ్మెల్యే సూలంకి, మధ్యప్రదేశ్ ఎంపీతో కలసి గోదావరి గంగా చక్కర కర్మాగారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 12 చక్కెర కర్మాగారాలు ఉండగా అందున ప్రస్తుతం 6 చక్కర కర్మాగారాలు మూత పడడంతో చెరుకు రైతులు తీవ్రంగా నష్టపోయారాన్నారు. రెండు సంవత్సరాలుగా చెరుకు రైతులకు నిలిచి పోయిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రూ:17 కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని ఈ మేరకు మంత్రి గుర్తు చేశారు. కర్మాగారం ఏర్పాటుతో ప్రత్యక్షం, పరోక్షంగా 300 మంది యువతకు స్వయం ఉపాధి కల్పిస్తుందని, 4 లక్షల మెట్రిక్ టన్నుల క్రషింగ్ లక్ష్యంగా గోదావరి గంగా కర్మాగారం కొనసాగుతుందన్నారు. జహీరాబాద్, ఆందోల్, మెదక్ పరిధిలోని చక్కర కర్మాగారాల పరిధిలోని రైతుల చెరుకు బకాయిలను15 రోజుల్లో చెల్లించాలన్నారు. రాష్ట్రంలోని చక్కర కర్మాగారాలు అన్నిటికంటే స్థానిక చక్కర కర్మగారంలో రైతులకు అధిక మద్దతు ధరను కల్పిస్తానని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు.

స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి..!

ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

స్థానిక గోదావరి గంగ చక్కర కర్మాగారంలో స్థానిక యువతకు ప్రత్యక్షం, పరోక్షంగా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలి. కనీసం 200 - 250 గురి యువతకు ఉపాధి కల్పించాలని ఎంపీ యాజమాన్యా దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి రైతు ఎకరాకు 50 - 100 టన్నుల మేర ఉత్పత్తి సాధించేలా చెరుకు శాస్త్రవేత్తలు రైతులకు ప్రోత్సహించాలని సూచించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో సైతం మరో చక్కర కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ కర్మాగారం యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే చక్కర కర్మాగార పనులను పూర్తి చేసి ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామిరెడ్డి, ప్రధాన చక్కెర శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్ కుమార్, గిరీష్ మాణే, జగదీష్, అధికార పార్టీ నేతలు గిరిధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంజయ్య, సుధాకర్ రెడ్డి, వినయ్, కేదార్నాథ్ పాటిల్, రామ్ రెడ్డి, ఏసయ్య, శశికాంత్ పాటిల్, బాలాజీ నర్సింలు, బసవరాజ్ పటేల్, సతీష్, నర్సింలు, సిద్ధన్న పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, సుధీర్ రెడ్డి, స్థానిక రైతులతో పాటు సమీపంలోని వివిధ నియోజక వర్గాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువత విద్యతోపాటు క్రీడలలోను రాణించాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ నవంబర్ 8 (జనంసాక్షి)

విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలోను నైపుణ్యం సాధించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం కొంపల్లి మున్సిపల్ పరిధిలోని ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ లో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం వివేకానంద మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ సాధించాలని కలలు కంటున్న విద్యార్థులకు ఎగ్ నైట్ ఐఏఎస్ అకాడమీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు పూజారి వసంత లక్ష్మణ్, దప్పు కిరణ్, కో ఆప్షన్ సభ్యులు వెంకటేష్, గుడ్ నైట్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఎన్ ఎస్ రెడ్డి, సివిల్స్ డిఎన్ఎన్ అనీష్ రెడ్డి, డైరెక్టర్ వి పవన్ కుమార్, ప్రిన్సిపల్ ఎం సత్యనారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించండి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశం

షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (జనంసాక్షి):

వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని వైద్య సేవల పట్ల విశ్వాసం పెంపొందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, పార్కింగ్ స్థలాన్ని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం సరిగ్గా లేదని పేర్కొన్నారు. పారిశుద్యం విషయంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నతో మాట్లాడి వీలైనంతవరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని రోగుల వార్డులను పరిశీలించారు. ప్రభుత్వ వైద్యం కోసం వచ్చే వారిని బయట ఆసుపత్రులకు రెఫర్ చేయకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎన్.ఆర్ సరిత, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి, తహసిల్దార్ పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట నవంబర్ 8(జనం సాక్షి).

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యంతో పాటు ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం సీజన్ ప్రారంభానికి ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వెంట వెంటనే రైతుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో ఆలస్యం చేయడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం లో మొత్తం 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది,కానీ ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలోనూ వేగవంతంగా ధాన్యం కొనుగోలు జరగడం లేదని అధికారులు వెంటనే దృష్టి పెట్టాలని అన్నారు. సరైన ఏర్పాట్లు లేక ధాన్యం తడుస్తోదనీ, తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన అది అమలు కాకా రైతులు నష్టపోతున్నారన్నారు. మరో రెండు రోజుల్లో వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. జిల్లాలో ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. ఆరుగాలం పండించిన పంటను కాపాడుకోవడం ఒక ఎత్తయితే, చేతికొచ్చిన పంటను అమ్ముకోవడం తలకు మించిన భారంగా మారిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేస్తున్నారు. రైతు రుణమాఫీ సంగతి కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిన మేము గుర్తు చేస్తాం. పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షణ పోరాటం చేస్తామని చింత ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు.

తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 8 (జనంసాక్షి)

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం విద్యానగర్ కాలనీలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ ఎన్యూమరేటర్లను ఆదేశించారు. పట్టణంలో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, మెస్మా పిడి, శ్రీమతి గీత, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీని రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు

- ఫార్మాసిటీ వ్యతిరేఖ పోరాట కమిటి హెచ్చరిక
- యాచారం మండల కేంద్రంలో ఫార్మాబాధిత రైతుల సమావేశం

యాచారం ,నవంబర్ 8 (జనం సాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసిటిని రద్దు చేయక పోతే ఫార్మా బాధిత రైతులందరు పెద్దెత్తున ఉద్యమాలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఫార్మా సిటి వ్యతిరేఖ పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్లో ఫార్మాసిటి వ్యతిరేఖ పోరాట కమిటీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా పర్యావరణ వేత్త కవుల సరస్వతి, కుందారవు నారాయణ, కానమోని గణేశ్, కొండల రెడ్డి, సామ నిరంజన్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయాలని చూస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ సిటీ, ఫార్మాసిటి పెరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీని రద్దు చేయాలని పిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి మంత్రి శ్రీధరాబాబు, మంత్రి భట్టి విక్రమార్క, సీతక్కలకు వినతి ప్రతాలు అందజేశామని అన్నారు. గత ఎన్నికల ముందు మోస పూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హమీలను విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీని రద్దు చేస్తామని హమీ ఇచ్చి గిప్పుడు చావ కింద నిరులా రేవంత్ రెడ్డి సర్కారు ఫార్మాసిటిని కోనసాగించడానికి ప్రణాళికలకు రూపొందిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి రైతులకు అండగా ఉంటామని హమీ ఇచ్చి మమ్ములను నట్టేట మంచా రని అన్నారు. రాబోయే రోజుల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వ్యతిరేఖంగా పెద్దతున ఉద్యమాలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఆ ఉద్యమంలో రైతులందరు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు వ్యతిరేఖంగా ఉద్యమించాలని అన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడులో పలు పాఠశాలలు వసతి గృహాల తనిఖీ

రాయికోడు నవంబర్ 8 (జనం సాక్షి)

పాఠశాలలు, కాలేజీల్లోని పలువురు విద్యార్తి విద్యార్తినిలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన రైకోడ్ లోని సాంఘిక సంక్షేమ శాఖ, గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, బిసి మరియు ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. మోడల్ స్కూల్ లోని ప్రహరీ గోడ సిసి రోడ్డు త్రాగునీటి కొరత విద్యార్థుల క్రీడా సామాగ్రిని వెంటనే పరిష్కరించాలని పలువురు ఉపాధ్యాయులు మంత్రికి వివరించారు. త్వరలోనే సమస్యలు పరిష్కరించాలని మంత్రి జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్లో ఆదేశించారు. అనంతరం బిసి ఎస్సీ హాస్టల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు, కేదార్నాథ్ పాటిల్, ఎం యేసయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిటిసిలు బాబు కుమార్, జీ విటల్, కృష్ణ, ఆర్డీవో రామిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, తాసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో షరీఫ్, ఎంఈఓ అంజయ్య, ఆర్ ఐ లు ప్రభాకర్, రామచందర్, బీసీ,, ఎస్సీ ,హాస్టల్ వార్డెన్ లు, శారద, కృష్ణవంశీ, నాయకులు సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

మనువాది మందకృష్ణ మాదిగను చూస్తే జాలేస్తుంది

మాల మహానాడు రాష్ట్ర కో-ఆర్డినేటర్, దళితరత్న, బ్యాగరి వెంకటస్వామి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎక్కడ తన ఉపాధికి గండి పడుతుందోనని మందకృష్ణ మాదిగ తెగ ఆందోళన చెందుతున్నట్లు ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బ్యాగరీ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జాతీయ మాల మహానాడు జిల్లా ముఖ్య నేతలతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుల గణనలో దళితుల జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలవుతున్న ఈ సందర్భంలో కూడా నిన్న పాలమూరులో నిర్వహించిన మాదిగల సమావేశంలో మంద కృష్ణ మాట్లాడుతూ ఇంకా మాలలు మా రిజర్వేషన్లు దొబ్బి తింటున్నారంటూ, రేవంత్ రెడ్డి మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణ చేస్తాను అని మాట ఇచ్చి తప్పాడని పిచ్చి ప్రేలాపనలు పేలుతుండడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది అన్నారు. రెండు శాతం ఉన్న అగ్రవర్ణాలు 10% రిజర్వేషన్లు దొబ్బి తింటుంటే ఏనాడూ మాట్లాడని మందకృష్ణ రాజ్యాంగ బద్ధంగా వచ్చిన రిజర్వేషన్లు పొందుతున్న మాలలపై విషం కక్కడం ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. మనువాదుల మోచేతి నీళ్లు తాగుతూ మనువాదిగా మారిన మందకృష్ణ తన వైఖరి మార్చుకొని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పక్కన పెట్టి, పెరిగిన దళితుల జనాభా దామాషా ప్రకారం 30% శాతానికి రిజర్వేషన్ పెంచుకునేందుకు మేము చేస్తున్న పోరాటంలో మాతో (మాలమహానాడు) కలిసి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దళితుల ఐక్యత కోసం, రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేందుకు చేస్తున్న మాలల మహాపాదయాత్రకు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని, డిసెంబర్1న హైదరాబాదులో జరిగే మాలల మహా సంగ్రామ సభకు మాలలు, మాల ఉపకులాలు లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గండీటి చిన్న, జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాగరి దాసు, జిల్లా అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్, జిల్లా కార్యదర్శులు రాంచంద్రయ్య, గోనెల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 8(జనంసాక్షి):

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు స్థానిక బాలికల సంక్షేమ పాఠశాల, కళాశాల ఇస్నాపూర్లో అవగాహనా సదస్సు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ బాలికల సంక్షేమ పాఠశాల, కళాశాల ఇస్నాపూర్ నందు అవగాహనా సదస్సునిర్వహించారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంను సంప్రదించాలన్నారు. ఈ తనిఖీలో జడ్జీ పరిసరాలు, పిల్లల వసతి గృహం, వంటగది,బాతరూమ్స్, బాయిలెట్స్ ఏవిధంగా ఉన్నాయో మాట్లాడారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని కోరారు. పిల్లలకు పోష్టిక ఆహారం అందించాలని, పిల్లలను మంచిగా చదివించాలని తెలిపారు.

హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మోతినగర్, శెట్టి కాంప్లెక్స్, రాజేంద్రనగర్ లో, హన్వాడ మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బాగంగా ఈ నెల 6 నుండి ప్రతి ఇంటిని సందర్శించి ఇండ్ల జాబితా తయారీ, స్టికరింగ్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను 8 వరకు నిర్వహించి 9 నుండి ఇంటింటికీ వెళ్లి సమగ్రంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వివరాలు ఎన్యూ మరేటర్లు సేకరించనున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో జిల్లా, మండల కోడ్, ఎన్యుమరేషన్ బ్లాక్ నంబర్లు స్టికర్పై తప్పులు లేకుండా వేయాలని అన్నారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, సర్వే వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని సమాచారం లో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నిటికీ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఎంట్రి చేయడం జరుగుతుందని అందుకు సంబంధించి డేటా ఎంటి సిబ్బందిని కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్ర జరిగినప్పుడు ఎన్యుమరేటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్ వి. ఘన్నీ రాం, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచాలి

జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని లలితా కుమారి

ఝరాసంగం నవంబర్ 8 (జనం సాక్షి)

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి పేర్కొన్నారు. బుధవారం ఝరసంగం మోడల్ పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలల హక్కులు, చట్టాలను, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు బాల బాలికలకు అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి అవసరం అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్, సిడిపిఓ అంజమ్మ, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి,సూపర్వైజర్ లు, ఏపీవో పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుల
సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నవంబర్8(జనంసాక్షి)

తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రవాస భారతీయులు సంపూర్ణ సహకారం అందించడం ప్రశంసనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అన్నదమ్ములు గత 30 సంవత్సరాలుగా అమెరికాలో నివసిస్తూ, తాము చదువుకున్న పటాన్చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన ఉపన్యాస పోటీల విజేతల బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షకురాలు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, స్కావెంజర్ల కు సంబంధించిన జీతభత్యాలు అందించడంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన, ప్రభాస్ భారతీయులు వెంకటేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మిల్లర్లకు పారదర్శకంగా ధాన్యం కేటాయిస్తాం

పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డిఎస్ చౌహాన్

మెదక్ బ్యూరో, నవంబర్ 8 (జనంసాక్షి)

మిల్లర్లకు వారి గత సిఏంఆర్ పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డిఎస్. చౌహాన్ అన్నారు. శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డిఎస్. చౌహాన్ మెదక్ జిల్లా రైస్ మిల్లర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తున్నాదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యం కు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సిఏంఆర్ పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరైంచడం మిల్లింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని, చెప్పారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని, అదేవిధంగా ధాన్యాన్ని శుభ్రపరచి తేవాలని అన్నారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నపుడే కోయాలని తెలిపారు. పచ్చిగా ఉన్నపుడు కోయడం మంచిది కాదని అన్నారు. ఆరబెట్టి తీసుకవచ్చిన ధాన్యాన్ని మంచి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని, ఎలాంటి కోతలు చేయబడవని తెలిపారు. పచ్చిపంట కోయడం నేరమని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు. రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో 490 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు..కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్ ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్ ఫ్రీ లో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ చంద్రపాల్, రా రైస్ ప్రెసిడెంట్ వీరేశం, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైస్ మిల్లర్స్, డిఆర్‌డిఏపిడి శ్రీనివాసరావు, ఎల్‌డిఎం, తహసిల్దార్ రజని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కలెక్టర్ సమీక్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ బేన్ షాలంతో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా స్టిక్కరింగ్ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు కొన్ని గ్రామాలలో స్టిక్కరింగ్ నెమ్మదిగా కొనసాగుతుందని, వెంటనే వేగవంతం చేయాలని ఆమె సూచించారు. సూపర్ వైజర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షించాలన్నారు.సూపర్ వైజర్ల తో డిపిఓ, సిపిఓలు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే ను స్పీడ్ అప్ చేసే విధంగా ఆదేశించాలన్నారు. అలాగే ఎంపీడీవోలు, ఎంఈఓల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే వేగవంతానికి ఆదేశాలు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలంకు సూచించారు.నింపిన సర్వే ఫారాల వివరాలను ఆయా మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో డాటా ఎంట్రీ చేయించాలన్నారు. డాటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్లను, ఆపరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.శని ఆదివారాలలో కూడా సర్వే కొనసాగించాలని, సెలవులు లేవని ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై చాలా ఫోకస్ పెట్టిందని, సర్వే ను వీలైనంత త్వరగా ఎలాంటి తప్పులు లేకుండా అన్ని కాలాంశాల వివరాలను నమోదు చేసి పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో వరి, పత్తి కొనుగోళ్లపై ఆమె అధికారులతో చర్చించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలలో సన్న, దొడ్డు రకం వడ్ల కొనుగోలుకు రెండు కౌంటర్లను పెట్టాలని సూచించారు. జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు చేయాలని చెప్పారు. కేంద్రాలలో బ్యానర్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాలకు అవసరమైన టార్పాలిన్లు పంపిణీ చేయాలని, ఎక్కువ మొత్తంలో కొనుగోలు జరిగిన కేంద్రాలకు టార్పాలిన్ల ను వెంటనే పంపించాలని, కేంద్రాలలో రోజు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరిగిందనే సమాచారాన్ని ఏరోజుకారోజు సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. సమీక్షలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్, సివిల్ సప్లై మేనేజర్ దేవదాస్, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు.

25 కోట్ల వ్యయంతో జిల్లాలో క్రీడా మైదానాలు

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి

వనపర్తి బ్యూరో నవంబర్ 08 (జనంసాక్షి)

వనపర్తి జిల్లాలో దాదాపు రూ. 25 కోట్ల వ్యయంతో క్రీడా మైదానాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు చేస్తున్నట్లు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని, మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద కొత్తగా హాకీ స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన, పెద్దగూడెం గ్రామ పరిధిలోని క్రీడా ప్రాంగణం, గ్రామ పక్కన ఉన్న మరో 3 ఎకరాల ఖాళీ స్థలాలను పరిశీలించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. పట్టణం మధ్యలో ఉన్న ఈ ఖాళీ స్థలంలో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు డి.పి.ఆర్ సిద్ధం చేయాలని స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ ను ఆదేశించారు. అవసరం అయితే పక్కనే ఒక సమీకృత ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఏమేరకు అవకాశాలు ఉన్నాయో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. 12.5 ఎకరాల ఖాళీ స్థలం ఉండి పక్కనే మెడికల్ కళాశాల, కలక్టరేట్ భవనం ఉండటం వల్ల ఖేలో ఇండియా పథకంలో భాగంగా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. హాకీ స్టేడియంలో సింతటిక్ టర్ఫ్ ఏర్పాటుకు రూ. 6 కోట్లు నిధులు విడుదల అయ్యాయని టర్ఫ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఖెలో ఇండియాకు పంపాలని సూచించారు. పెద్దగుడెం గ్రామ శివారులో 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన చైర్మన్, జిల్లా కలక్టర్ మిని స్టేడియం ఏర్పాటుకు మంచి అవకాశాలు ఉన్నాయని, స్థలం కొలతలు చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్యను ఆదేశించారు.ఇదే గ్రామంలో మరో చోట మరో 3 ఎకరాల ఖాళీ స్థలాన్ని పరిశీలించిన చైర్మన్ క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి

చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రానున్న కాలంలో దేశంలో ఒలింపిక్ క్రీడల నిర్వహణకు వనపర్తి జిల్లాలోని క్రీడా మైదానాలు ఉపయోగ పడేవిధంగా జిల్లాలోని క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు గా తీర్చిదిద్దేందుకు క్రీడా మైదానాలు చాల ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, టెక్నికల్ డైరెక్టర్ చంద్రా రెడ్డి, కార్యనిర్వహక ఇంజనీరు అశోక్, పంచాయతీ రాజ్ శాఖ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పీఈటి. సురేందర్ రెడ్డి, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చైర్మన్ వెంట పాల్గొన్నారు.

కుల గణన సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూర్ నవంబర్ 8 (జనంసాక్షి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సామాజిక సర్వే పగడ్బందీగా నిర్వహించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించారు, శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కులగణన సర్వేను పరిశీలించారు. అధికారులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు. అంతకుముందు తన సొంత నిధులతో ప్రాథమికొన్నత పాఠశాలలో వేసిన మంచినీటి బోరును

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలకు మరో రెండు అదనపు గదులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైడ్ డ్రెయిన్లు లేకుండా కల్వర్టు కట్టొద్దు

వనపర్తి,నవంబర్08(జనంసాక్షి):

రోడ్డుకు ఇరువైపుల మురుగు నీరు పోవడానికి సైడ్ డ్రెయిన్ల నిర్మాణాలు చేయకుండా కల్వర్టు ఎలా కడతారని బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ మున్నూరు రవీందర్ ఆర్‌అండ్ బీ ఇంజనీరింగు అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను బీజేపీ నేతలు పరిశీలించారు.సైడ్ డ్రెయిన్లు నిర్మించకుంటే కట్టకుంటే వర్షపు నీరు రోడ్డు పైకి చేరుతుందని అన్నారు. గుంతల్లో నీరు చేరి దోమలు, ఈగలు పెరగడమే కాకుండా పందులు, వీధి కుక్కలకు నిలయంగా మారుతుందని ఆర్‌అండ్ బీ ఇంజనీర్ల దృష్టికి తెచ్చారు. మురుగు కాలువలను ఏర్పాటు చేసే వరకు కల్వర్టు పనులు నిలిపి వేయాలని, లేకుంటే తమ పార్టీ అధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అనేది ప్రజలకు అండగా ఉండాలి కానీ ప్రజల మీద దౌర్జన్యం చేసి వారి ఇష్టానుసారము చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, వనపర్తి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

జిన్నారం నవంబర్ 8(జనంసాక్షి)

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండల ఊట్ల,వావిలాలగ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ మాధురి ఆకస్మిత్యంగా తనిఖీ చేశారు!! ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యపు కొనుగోలు రైతులు కొనుగోలు కేంద్రాలకు రోజువారీగా అంశాలపై ఆమె ఆరా తీశారు. రైతంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఉండాలని అధికారులకు ఆమె సూచించారు. స్థానిక ఆర్డిఓ, తాసిల్దార్ బిక్షపతి,గిరిధవార్, రెవెన్యూ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి ధాన్యం ఆడించడానికి మిల్లర్ల ఖరారు

- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 13.11ఎల్ఎంటీ లక్ష్యం
- సీఎంఆర్ పెండింగ్ పెడితే డీఫాల్టేనా..!
- క్వింటాలు వడ్లకు 60 కేజీల బియ్యమే ఇస్తాం
- ప్రైవేటు వైపు రైతుల చూపు

వనపర్తి,నవంబర్08(జనంసాక్షి):

వనపర్తి జిల్లాలో వానకాలం వరి ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. దొడ్డు వడ్లు, సన్నాలను వేర్వేరుగా కొనడానికి పౌర సరఫరాల శాఖ అధికారులు సింగిల్ విండోలు, మండల మహిళా సమాఖ్యలను సమాయత్తం చేశారు. అయితే కస్టమ్స్ మిల్లింగు పద్ధతిలో వడ్లను మర ఆడించడానికి మిల్లర్లు ప్రభుత్వం మధ్య సయోధ్య కుదరలేదు.దీంతో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని మిల్లుల్లో డంప్ చేసే సమస్య ఉత్పన్నం అయింది. గతంలో క్వింటాలు వడ్లను మిల్లింగ్ చేసి 67 కేజీల బియ్యం ఇవ్వాలని పెట్టిన నిబంధన వలన చాలా నష్టపోయామని రైసు మిల్లుల యజమానులు అంటున్నారు. క్వింటాలు వడ్లకు 58 నుంచి 60 కేజీల బియ్యం మాత్రమే వస్తాయని, అందుకే పాత పద్ధతిలో మిల్లింగు చేయలేమని ప్రభుత్వానికి చెప్పామని వెల్లడించారు. అయితే గతంలో కొనుగోలు కేంద్రాల్లో కొన్న వరి ధాన్యాన్ని ముందుగా సీఎంఆర్ అనుమతి పొందిన రైసు మిల్లులు, వాటి గోదాములకు తరలించి మిల్లింగ్ చేయించేవారు. మిల్లుల్లో డంప్ చేయగా మిగిలిన ధాన్యాన్ని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, మార్కెటింగ్ ,స్టేట్ వేర్ హౌజింగు కార్పోరేషన్లకు చెందిన గోడౌన్స్ లో స్టాక్ చేసేవారు. మరి ఈ సారి సీఎంఆర్ విషయంలో ప్రభుత్వం, రైసు మిల్లర్ల మధ్య అవగాహన కుదరక

పోవడంతో ధాన్యం కేంద్రాల్లో ఆరబోసిన వడ్లను తూకం చేయడానికి ఎంత కాలం వేచిచూడాల్సి వస్తుందో తెలియని అయోమయ పరిస్థుతులు దాపురించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 13.11ఎల్ఎంటీ లక్ష్యం

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఈ వానాకాలంలో 13.11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో సన్నధాన్యం వాటానే దాదాపు 80శాతం పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడంతో ఈసారి కొంత ఎక్కువగానే రైతులు సన్నాల సాగుపై ఆసక్తి చూపించారు. సాధారణంగా గడిచిన కొన్నేళ్లుగా క్వింటా దొడ్డు ధాన్యాన్ని మిల్లర్‌కు ఇస్తే 67 కిలోల వరకు బియ్యం మిల్లర్ తిరిగి అప్పగించాలి. అయితే సన్నధాన్యం విషయంలో అలా కుదరదని మిల్లర్లు చెబుతున్నారు. సన్నాలు ఆడిస్తే 58 నుంచి 60 కిలోలు మాత్రమే వస్తాయని చెబుతున్నారు. ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ మిల్లర్లతో రెండుసార్లు సమావేశం కాగా.. దొడ్డు రకాల మాదిరిగానే బియ్యం ఇవ్వాలని చెబుతోంది. అలాగే మిల్లర్లు ఏపీ, ఛత్తీస్‌గఢ్ మాదిరిగానే ఇక్కడ కూడా క్వింటా ధాన్యం ఆడిస్తే మిల్లింగ్ చార్జీలు రూ. 130 నుంచి రూ. 150 వరకు ఇవ్వాలని, ప్రస్తుతం కేవలం రూ. 10 మాత్రమే ఇస్తున్నారని చెబుతున్నారు. పదేళ్ల నుంచి ఇదే చార్జీలు ఇస్తున్నారని కేబినెట్ సబ్ కమిటీకి తెలియజేశారు. గతంలో ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్నప్పుడు రూ. 100 ఇవ్వాలని చెప్పినా ఇప్పటివరకు అమలు కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. అలాగే ప్రభుత్వం 25శాతం బ్యాంక్ గ్యారంటీలను ఇవ్వాలని చెబుతుండగా.. దానికి మిల్లర్లు ఒప్పుకోకపోవడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇప్పటివరకు ఒక్క అగ్రిమెంట్ కూడా కాలేదు. ఏదో ఒక స్పష్టత రాకపోతే రైతులు ఇబ్బందులు పడతారు.

సీఎంఆర్ అప్పగించకుంటే డీఫాల్ట్ పెడతారా..?

అసలే పలు డిమాండ్లతో వానాకాలం సీజన్‌లో ధాన్యం దిగుమతికి మిల్లర్లు ససేమిరా అంటున్నారు. ఈ నెలాఖరుకు సీఎంఆర్ అప్పగింతకు అక్టోబర్ ఆఖరు నాటికి గడువు ముగిసింది.అయినప్పటికీ వందల సంఖ్యలో మిల్లర్లు ఇంకా గత సీజన్ల సీఎంఆర్ అప్పగించలేదు. నెలాఖరుకు పూర్తయ్యే అవకాశం కూడా కనిపించడం లేదు. ప్రభుత్వం మాత్రం సీఎంఆర్ పెండింగ్‌లో ఉన్న మిల్లులకు ధాన్యం ఇవ్వబోమని చెబుతోంది. జోగులాంబ గద్వాల జిల్లాలో దాదాపు ఏడు మిల్లులు, వనపర్తి జిల్లాలో దాదాపు 110 మిల్లులు, నారాయణపేట జిల్లాలో 37 మిల్లులకు అత్యధికంగా సీఎంఆర్ పెండింగ్ ఉంది. అదే జరిగితే ఉమ్మడి పాలమూరులో వందకు పైగానే మిల్లులు ఢీఫాల్ట్ అయ్యే అవకాశం ఉంది. యాసంగితో పోల్చితే వానాకాలం ధాన్యం సేకరణ అధికంగా ఉంటుంది. గతంలో ఉమ్మడి జిల్లాలో సేకరణకు తగ్గట్లుగా మిల్లులు లేకపోవడంతో సంగారెడ్డి, మిర్యాలగూడ, సూర్యపేట ప్రాంతాలకు తరలించేవారు. చాలా వ్యయప్రయాసలు పడేవారు. ఇప్పుడు ఒకవేళ సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు చేయకపోతే, సేకరించిన ధాన్యం తరలింపు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది.

ప్రైవేటు వైపు రైతుల చూపు

ఇప్పటికే ఉమ్మడి పాలమూరు జిల్లాలో పలుచోట్ల ధాన్యం సేకరణ కేంద్రాలను ప్రారంభించారు. కాలువల కింద పంటలు వేయడంతో ధాన్యం కొంత ఆలస్యంగానే చేతికి వస్తుంది. రైతులు కల్లాలకు ధాన్యం తీసుకువచ్చే సమయానికి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసుకోవడం, గన్నీ బ్యాగులు, రవాణా ఏర్పాట్లు చేసుకోవడం, మిల్లర్లతో ధాన్యం దిగుమతికి సంబంధించిన అగ్రిమెంట్లు చేసుకోవడం వంటివి ఇప్పటికే పూర్తికావాలి. కానీ ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇప్పటివరకు మిల్లర్లతో అగ్రిమెంట్లు పూర్తికావడం లేదు. వరి ధాన్యం తరలించే ప్రక్రియ కొలిక్కి రాకపోవడంతో రైతులు తమ పంటను ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవడానికి సిద్ధ పడుతున్నారు క్వింటాలు సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించినప్పటికీ, సన్నాలను నిర్ధారించడానికి చేస్తున్న వరి గింజల కొలతలు, తేమ శాతం తదితర నిబంధనలు కఠినంగా ఉన్నాయని, అందుకే ప్రైవేట్ మార్కెట్‌లో అమ్ముకోవడమే మేలని రైతులు ఆలోచిస్తున్నారు. మిల్లర్లు మాత్రం తాము సన్నధాన్యం ఆడిస్తే, బియ్యం తక్కువగా వస్తాయని, ప్రభుత్వం నిర్దేశించిన 67 కిలోలు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నారు. గరిష్ఠంగా 60 కిలోలు ఇవ్వడం కుదురుతుందని స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తే తాము ధాన్యం తీసుకోవడానికి సిద్ధమని ప్రకటిస్తున్నారు. ఇప్పటివరకు ఆ దిశగా చర్చలు సఫలం కాలేదు. అందువల్లనే పౌరసరఫరాల శాఖతో ఒప్పందాలు చేసుకోవడానికి మిల్లర్లు ముందుకు రావడం లేదనేది స్పష్టమవుతోంది. ధాన్యం కల్లాల్లోకి వచ్చేటప్పటికీ ఈ అగ్రిమెంట్లు పూర్తికాకపోతే రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం తరలించడానికి ఇబ్బందులు ఏర్పడనున్నాయి.

ఓటు హక్కు పౌరుల ఆయుధం

ఓటు హక్కు ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో నవంబర్ 08 (జనంసాక్షి)

ఓటు హక్కు అనేది పౌరుల ఆయుధమని, ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ కోరారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ఐడీఓసీ (సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయం) ఆవరణలో ముగ్గుల పోటీ (రంగోలి) కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల మహిళలు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత, ఆవశ్యకతను తెలిపే విధంగా రంగు రంగుల ముగ్గులు వేశారు.ఈ ముగ్గుల పోటీలను సందర్శించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాముఖ్యం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న నాయకుడిని ఎంచుకోడానికి ఓటు ఒక ఆయుధంగా ఉపయోగపడుతుం దన్నారు. ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రజల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని స్వీప్ యాక్టివిటీ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను అదనపు కలెక్టర్ సహా అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో ఫ్లోరల్ హైడ్రేట్ పట్టివేత

- టాస్క్ ఫోర్స్ దాడుల్లో 20 కేజీల క్లోరల్ హైడ్రేట్ స్వాధీనం
- కర్ణాటక నుంచి తెలంగాణకు అక్రమ రవాణా
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడి

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 8 (జనం సాక్షి):కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే 20 కేజీల క్లోరల్ హైడ్రేట్ కిమికల్ ను పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు. – జిల్లా ఎస్పీ . నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ . కొండంగల్ పోలీస్ అధికారులు కొడంగల్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తున్నా సమయంలో ఒక స్విఫ్ట్ కార్ అపకుండా వెళ్ళిపోతుండగా పోలీస్ అధికారులు ఆ వాహనాన్ని అపి ఆ వాహన డ్రైవర్ ను విచారించి గా అట్టి డ్రైవర్ పేరు అంబరపేట శ్రీకాంత్ గౌడ్, తేలిందని అన్నారు. బషీరాబాద్ గ్రామం మండలం వికారాబాద్ జిల్లా అని తెలియజేయడం జరిగింది. వాహనంలో తనిఖీలు చేయగా అందులో కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్ ఉన్నట్లు గుర్తించి 10 కేజీ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడిని విచారించగ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో కల్తీ కల్లు తయారుచేసి విక్రాయించడం జరుగుతుంది. ఈ కెమికల్ ను తను కర్ణాటక రాష్ట్రం చించోలి కి చెందిన మేఘనాథ్ గౌడ్, బషీరాబాద్ మండలం వాస్తవ్యుడు అయిన నగేష్ గౌడ్ దగ్గర కొనడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. మేఘనాథ్ గౌడ్ ను అదుపులోకి తీసుకోని విచారించగా అతను కర్ణాటక రాష్ట్రం చితపూర్ కు చెందిన ఉష్ణయ్య గౌడ్ దగ్గర ఇట్టి కిమికల్ ను కొనడం జరుగుతుంది అని తెలిపినాడు.మేఘనాథ్ గౌడ్ దగ్గరి నుండి 5 కేజీలు, ఉష్ణయ్య గౌడ్ దగ్గరి నుండి 5 కేజీలు క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మొత్తం ఇట్టి కేసులో సుమారు 60,000 రూపాయల విలువగల 20 కేజీ ల క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మరియు ఇట్టి కేసులోని నిందితులపైన కొడంగల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ చేయడం జరిగింది.ఇట్టి క్లోరల్ హైడ్రేట్ కిమికల్ కలిపి తయారు చేసిన కల్లును సేవించడం వలన సేవించిన వ్యక్తులకు మత్తు కల్గించడమే కాకుండా, మెదడు, ఇతర శరీర బాగాల మీద ప్రభావం చూపి అనారోగ్యం కల్పించడం జరుగుతుంది. ఇట్టి కల్తీ కల్లును ఒక సారి సేవించిన వారికీ ఇది ఒక డ్రగ్ లాగ అలవాటుపడి దానికే బానిస అయిపోతారు. దయచేసి ప్రజలు ఇట్టి కల్తీ కల్లు పైన అవగాహనా ఏర్పాటు చేయనుకోని ఎవరుకూడ కల్తీ కల్లును చెవించవద్దు అని ఎక్కడైనా కల్తీ కల్లుకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

జిల్లాలో ఎవరైనా ఇట్టి కెమికల్ ను ఉపయోగించి కల్తీ కల్లు తయారు చేసిన, గంజాయి లాంటి మత్తు పదార్థాల వ్యాపారం చేసిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మత్తు పదార్థాల వ్యాపారాలు, కల్తీ వ్యాపారాలు, అక్రమ రవాణా లు , అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టాస్క్ ఫోర్స్ అధికారులతో జిల్లా వ్యాప్తంగా నిఘా పెట్టడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- వికారాబాద్‌లో అన్నదాన కార్యక్రమం
- ప్రభుత్వాసుపత్రిలో పండ్లు బ్రెడ్డు పంపిణీ
- సీఎం రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర కాంగ్రెస్ నాయకుల సందడి
- పోటాపోటీగా బర్త్డే కేక్ కటింగ్

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 8 (జనం సాక్షి):

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి సీఎం హోదాలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కొడంగల్ నియోజకవర్గ నాయకులు ఘనంగా నిర్వహించారు. కొడంగల్ పట్టణ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి వైస్ చైర్ పర్సన్ ఉషారాణి జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కృష్ణంరాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందవరం ప్రశాంత్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నహీం మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ఒక ప్రైవేటు గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పెన్నిదని పేద ప్రజల అభివృద్ధి ఆయన లక్ష్యమని అన్నారు .సామాన్య ప్రజలకు చేయూతనిచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని అన్నారు. పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ నహీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా వ్యక్తిగతంగా ఆయా గ్రామాల ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేరుస్తారని అన్నారు. ఆర్థికంగా భారమైనప్పటికీ అప్పులను చెల్లిస్తూ ఆర్థిక ప్రగతి సాధించుకుంటూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన నివాసం కొడంగల్‌లో నాయకుల సందడి నెలకొంది. పొటా పోటీగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు పండ్లను బ్రెడ్లను బిస్కెట్లను పంపిణీ చేశారు. కాగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ దగ్గర పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దారూర్ లో పాఠశాల విద్యార్థులతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిగుళ్లపల్లి మంజుల రమేష్ రెడ్యా నాయక్ మల్లికార్జున

ఆరబెట్టిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

- పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ. 7521
- 9 శాతం తేమ ఉంటే రూ.7445 : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

తాండూరు నవంబర్ 8(జనంసాక్షి) : రైతులు పండించిన పత్తిని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు.శుక్రవారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని మారుతి ఇండస్ట్రీస్ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు. తేమ శాతం తక్కువగా ఉన్నట్లయితే మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని రైతులకు తెలిపారు. రైతులకు టోకెన్లు ఇచ్చి వాటికి అనుగుణంగా పత్తి కొనుగోలు చేయాలని చెప్పారు. పత్తిలో 8 శాతం తేమ ఉన్నట్లయితే 7521 రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, 9 శాతం తేమ ఉంటే 7445 రూపాయలను చెల్లించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం యాలాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువ జరుగక పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఓ పి, ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో రూఫ్ లీకేజీ, రన్నింగ్ వాటర్ ఉందా, లైట్స్, ఫాన్స్, సరిపోను ఫర్నిచర్ ఉన్నా యని వివరాలు అడిగి తెలుసు కున్నారు. నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను చూసిన కలెక్టర్ మరమ్మత్తులు చేసి వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ తో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగా పాణి, ఏంపిడిఓ పుష్ప లీలా, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో రైతులకు నష్టపరిహారం

బషీరాబాద్,నవంబర్ 08 (జనం సాక్షి) : బషీరాబాద్ మండల పరిధిలో జీవన్గీ గ్రామం నుండి కరన్ కోట్ గ్రామం వరకు వెళ్లి ఆర్ఎంబి రోడ్డు ఇరువైపులా భూమి కోల్పోయిన 19 మంది రైతులకు నష్టపరిహారం ఎమ్మెల్యే బుయ్యనీ మనోహర్ రెడ్డి చొరవతో రైతులకు సుమారు కోటి రూపాయలు నిధులు విడుదల చెయ్యడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు మాణిక్ రెడ్డి,శంకర్ రెడ్డి,గ్రామ పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణా

27 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

అబ్దుల్లాపూర్మెట్, నవంబర్ 8(జనంసాక్షి):

రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ద్వారా పేదలకు ఇస్తున్న బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్న లారీ తో పాటు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఘటన శుక్రవారం అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు తెలిపిన కథనం ప్రకారం. అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని శివారు ప్రాంతంలో ఒక లారీ లో అక్రమంగా పిడిఎఫ్ బియ్యాన్ని లోడ్ చేస్తున్నారని సమాచారం రావడంతో పోలీసులకు అక్కడికి చేరుకున్నారు . అందులో నాగాలాండ్ చెందిన ఒక లారీలో ప్లాస్టిక్ బస్తాలు లోడ్ చేస్తుండగా పోలీసులు తనిఖీ చేయడంతో అందులో పిడిఎస్ బియ్యం అని తెలిసింది. కాగా డ్రైవర్ను విచారించగా తన పేరు బాలాజీ దుల్పాజి సొంటాక్కే అని తాను ఎల్బీనగర్ లో ఉండే సయ్యద్ ఫయాజ్ అనే వ్యక్తి ఆదేశాల మేరకు గత నాలుగు రోజుల క్రితం అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రేషన్ కార్డు హోల్డర్ ల నుంచి పిడిఎఫ్ కొనుగోలు చేసి వాటిని చిన్నచిన్న వాహనాలతో ఇక్కడి తీసుకువచ్చి ఈ లారీలు లోడ్ చేస్తున్నామని వివరించినట్లు తెలిపారు. లోడ్ పూర్తి కాగానే మహారాష్ట్రకు బియ్యాన్ని తరలించేందుకుగాను డ్రైవర్గా వచ్చానని వివరించినట్లు స్పష్టం చేశారు. బియ్యం దాదాపు 27 టన్నులు ఉంటుందన్నారు. కాగా సదర్ లారీ నెంబర్ ఎన్ఎల్04డి 8261 ని దాంతోపాటు డ్రైవర్ బాలాజీ దుల్పాజీ సొట్టక్కేను అదుపులోకి తీసుకోగా అసలు నిందితుడు ఫయాజ్ పరారీలో ఉన్నట్లు వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టి-సాట్‌లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవంబర్ 8(జనంసాక్షి) : విజనరీ లీడర్, సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జూబ్లీహిల్స్ టి-సాట్ కార్యాలయంలో సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా జన్మదినోత్సవం జరుపుకోవడం ఆనందగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ ప్రభుత్వ, ప్రజల ఖ్యాతిని నలుదిశలా విస్తరింప చేసేలా పనిచేయాలని ఆకాంక్షించారు. అనేక సంవత్సరాలుగా పోరాట నాయకుడిగా ఆయన జన్మదినోత్స వాల్లో పాల్గొన్న తాము ప్రస్తుతం ముఖ్య మంత్రి హోదాలో ఉన్న ఆయనకు జన్మదినోత్సం జరపడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాల ని కోరుకుంటున్నామన్నారు. పుట్టిన రోజు వేడుకల్లో తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్, తెలంగాణ మాసపత్రిక ఎగ్జక్యూటీవ్ ఎడిటర్ శ్రీనివాసరావు ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషిచేద్దాం

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (జనంసాక్షి): తమ సోదరుడు దివంగత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషిచేస్తామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ కేంద్రంలోని పిఆర్ఆర్ స్టేడియంలో నిర్వహించిన రాజేందర్‌రెడ్డి 69వ జయంతి వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి,పట్టోళ్ల కార్తీక్ రెడ్డితో కలిసి పాల్గొని పట్నం రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల పెన్నిధి, బడుగుల హృదయల్లో నిలిచిన నేత రాజేందర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు,మహేందర్ రెడ్డి,ఇమ్రాన్,ముక్రం ఖాన్,రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థ నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐఆర్ఏ సంస్థ

మోమిన్ పేట, నవంబర్ 8 (జనం సాక్షి) : మోమిన్ పేట మండల పరిధిలోని చీమలదరి గ్రామంలో ఐఆర్ఏ సంస్థ చెందిన కంపెనీ వారు అసైన్డ్ ల్యాండ్ చెందిన గుట్టను త్రవ్వతుండగా సమాచారం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ వచ్చి పరిశీలించగా జెసిబి తో గుట్టను తవ్వుచున్నారు. తాసిల్దార్ కార్యాలయం నుండి అసైన్ భూమిని త్రవ్వాలన్నా కూడా తాసిల్దార్ కార్యాలయం నుండి అనుమతి తీసుకొని చేయాల్సి ఉంటుంది కానీ అలాంటి అనుమతి ఏమీ లేకుండా మీరు జెసిబి ద్వారా గుట్టను ప్రవుచున్నారని అందుకుగాను జెసిబిని సీజ్ చేస్తున్నామన్నా రు. ఇకముందు కూడా తాసిల్దార్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ అసిస్టెంట్ రాందాస్ వీఆర్ఏ హనుమంతులు ఉన్నారు.

వైద్యాధికారుల పనితీరుపై ఆరోగ్య శాఖ ప్రగతి

- డాక్టర్లు సమయపాలన తప్పనిసరిగా పాటించాలి
- రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట రవన్న

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 8 (జనం సాక్షి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రవణ ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలు మరియు జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పిహెచ్సి వైద్యాధికారుల పనితీరు ఆధారంగానే జిల్లా వైద్యశాఖ ప్రగతి ఆధారపడి ఉంటుందని కాబట్టి వైద్యాధికారులందరూ ఖచ్చితంగా సమయ పాలన పాటించి విధులకు హాజరు కావాలని ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాలు, మాత శిశు సంరక్షణ సేవలు, కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా నివారణ నియంత్రణ చర్యలు, కుష్టు మలేరియా, హెచ్ఐవి వంటి అంటువ్యాధుల నివారణ, నియంత్రణ నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. మధుమేహము, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ కొరకు నిరంతరం స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగించాలని కోరారు. పొగాకు ఉత్పత్తులైన బీడీ,సిగరెట్టు, గుట్కా కైనీ, జరద వంటి వాటిని వినియోగించకుండా వాటి వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.

ముఖ్యంగా గర్భవతులకు అన్ని రకాల వైద్య సౌకర్యాలు, సేవలు అందే విధంగా జాగ్రత్త పడాలని ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని సాదరణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ ఆపరేషన్‌లను చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీటి వసతి, పేషంట్ వేచియుండు గదిలో కుర్చీలు ఉండే విధంగా చూడాలని మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్లాబ్ లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు, కనీస వసతులకు ఏర్పాటు కొరకు త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని కార్యాలయ పని వేళలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నేహా, డాక్టర్ నిరోషా మరియు డిప్యూటీ డెమో శ్రీనివాసులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ నర్సిములు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ హక్కుల కోసం పోరాటం తప్పదు

ఇన్ సాబ్ రాష్ట్ర కార్యదర్శి మున్నేరు పటేల్

శంషాబాద్,నవంబర్ 8 (జనంసాక్షి) : ముస్లింలలోని పేదల సమస్యలు పరిష్కారం వారి హక్కుల కోసం ఇన్సాబ్ సంఘం పోరాడుతున్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్నేరు పటేల్ పిలుపునిచ్చారు. ఇన్సాబ్ సంఘం రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శంషాబాద్ లోని పార్క్ హోటల్ లో శనివారం ఎంఏ రియాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్నేరు పటేల్ పాల్గొన్నారు. మున్నేరు పటేల్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ముస్లిం పేదలు లక్షల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వం వారికి పక్క గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ముస్లిం పేద విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలి ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మైనార్టీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోల్ రవీంద్ర చారి, సిపిఐ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, ఇన్ సాబ్ సంఘం నాయకులు ఎండి షకిల్, మక్బూల్ సలీం, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నికఇన్సాబ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా మార్బుల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షకిల్, ప్రధాన కార్యదర్శిగా ఎం ఏ రియాజ్, వీరితోపాటు 17 మందితో నూతన కమిటీ ఏర్పడిందని రాష్ట్ర కార్యదర్శి మునీర్ పటేల్ తెలిపారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్ పేట్ (జనంసాక్షి):

తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని మందాయ్ పల్లిలో హనుమాన్ ఆలయం పుననిర్మాణ విగ్రహ ప్రతిష్ట మరియు గణపతి, పెద్దమ్మ తల్లి, శివలింగం, నవగ్రహ, జంట నాగుల ఆలయాలలో జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంకుంట మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు రాజు యాదవ్, నర్సింగ్‌రావు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,ఆంజనేయులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
09 నవంబర్ 2024
తెలంగాణ

ఆలయాల అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలకు పెద్దపెట్ట
- నియోజకవర్గంలో 40 లక్షల చేప పిల్లలు మంజూరు
- పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

కోదాడ,జనంసాక్షి: గ్రామాలలో ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,నూతన ఆలయాల నిర్మాణాలతో పాటు పురాతన ఆలయాల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.మోతే మండలం పరిధిలో నరసింహపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేవాలయాల నిర్మాణానికి మంజూరు చేసిన సిజిఎఫ్ నిధులు రూ.50 లక్షలు,గ్రామస్తుల విరాళాలు రూ.10లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాలు ఆధ్యాత్మికత చింతను అలవర్చుకొని మనసు ప్రశాంతంగా ఉంచుకునేందుకు దోహద పడతాయని తెలిపారు.కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

కోదాడ నియోజకవర్గంలో 40 లక్షల చాప పిల్లలు మంజూరు

మోతే మండల పరిధిలోని నరసింహపురం ఊర్లగొండ తుమ్మ గూడెం గ్రామాలలో చెరువులలో మత్స్య కార్మికులతో కలిసి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి 64వేల చేప పిల్లలను చెరువులలో వదిలారు.ఫిషరీస్ శాఖ ద్వారా కోదాడ నియోజకవర్గంలో అన్ని చెరువులలో చేపల పెంపకం కోసం ప్రభుత్వం రూ.40 లక్షల చేప పిల్లలను మత్య శాఖకు మంజూరు చేసిందని,చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. అనంతరం నడిగూడెం మండలం,వల్లాపురంలో పిఎసిఎస్ నిధులు రూ.39.50 లక్షలతో నిర్మాణం చేసిన గోడౌన్ ను ఆమె ప్రారంభించారు. సిరిపురంలో శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం,రంగనాయక స్వామి దేవాలయాల నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కోడిపుంజుల గూడెంలో కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను వారు ఆవిష్కరించారు.

కాగిత రామచంద్రపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

కాగిత రామచంద్రాపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విద్యుత్ లైన్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. కాగిత రామచంద్రాపురం లో రూ.15 లక్షలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మాణం చేసిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు.అనంతరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఎస్డిఎఫ్ నిధులు రూ.8 లక్షలతో నిర్మాణం చేసే సిసి రోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు.ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 15వ ఫైనాన్స్ ,ఐసిడిఎస్ నిధులు రూ.12 లక్షలతో అంగన్వాడి భవనానికి శంకు స్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో కోదాడ మాజి శాసన సభ్యులు వేనేపల్లి చందర్ రావు,మాజి జడ్పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు,మాజి యంపిపి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి,బయ్య నారాయణ,మాతృ నాయక్,మైనం పాటి గుర్వారెడ్డి,నూకల మధు సుధన్ రెడ్డి,మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ అశోక్ రెడ్డి,గడ్డం రామిరెడ్డి,వెలుగు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం పైనే ఉరిపి వదిలిన విలేజ్ హెల్పర్

వేములపల్లి,నవంబర్ 8 (జనంసాక్షి): మాడ్గులపల్లి మండలం ఇస్కబావి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రెండవ లిఫ్టు సమీపంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై స్తంభం పైనే ఊపిరి వదిలి విలేజ్ విద్యుత్ హెల్పర్ మృతి చెందిన సంఘటన శుక్రవారంవేములపల్లిమండలంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.మాడ్గులపల్లి మండలం ఇస్కబాయిగూడెం రెండవ లిఫ్టు సమీపం లోని ట్రాన్స్ ఫార్మర్ చెడి పోవడంతో బుగ్గబాయిగూడెం గ్రామానికి చెందిన విలేజ్ హెల్పర్ మోదుగు.వెంకట్ రెడ్డి (45) బుగ్గ బావిగూడెం సబ్ స్టేషన్ లో ఎల్ సి తీసుకోని ట్రాన్స్ ఫార్మర్ స్తంభంఎక్కిమరమ్మత్తులు చేస్తు న్నాడు.తానుమరమ్మత్తులు చేస్తున్న విద్యుత్ లైన్ కు ప్రమాదవ శాత్తు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కు గురై స్తంభం పైనే మృతి చెందాడు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అధిక ధరలకు మద్యం విక్రయం

కొప్పోల్ వైన్స్ పై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు

గుర్రంపోడు మండలం కొప్పల్ గ్రామం నవంబర్ 8 (జనంసాక్షి)

గుర్రంపోడు మండలం కొప్పోల్ వైన్స్ షాపుపై గురువారం రాత్రి రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని రెండు వైన్స్ లు కొప్పోల్ లోని వైన్స్ షాపు యజమానులు సిండికేటుగా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం కొప్పోల్ వైన్స్ పై దాడులు చేసి కేసు నమోదు చేశారు.అదే విధంగా కల్తీ మద్యంపై ఆరా తీసినట్లు సమాచారం.స్థానిక ఎక్సైజ్ అధికారులకు మండల ప్రజలు ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో టాస్క్ ఫోర్స్ అధికారులు రంగంలోకి దిగినట్టు తెలుస్తుంది.ఇప్పటికైనా ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయిస్తారో లేక కుక్క తోక మాదిరిగా మళ్ళీ అధిక ధరలకు విక్రయిస్తారో వేచి చూడాలి.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

సింధు హాస్పటల్ ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్ నగర్, నవంబర్ 8 (జనంసాక్షి):

నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధు (గ్రైనిక్ జనరల్ అండ్ ఆర్థోపెడిక్) హాస్పటల్ ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ గోపతి, సింధు మన్నె, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లి రవి, దొంగరి వెంకటేశ్వర్లు, కుంట సైదులు, మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..

ధాన్యాన్ని అరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

చింతపల్లి నవంబర్ 08 (జనంసాక్షి): సరైన తేమ శాతంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నట్లయితే వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. లారీలు, హమాలీలు, ఇతర సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. మద్దతు ధర పొందేందుకు, అలాగే తేమ కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా ఉండేందుకు గాను, ధాన్యాన్ని అరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆమె రైతులతో కోరారు.. శుక్రవారం జిల్లా కలెక్టర్ చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామంలో మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు...జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12% లోపుగా తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఉంచకుండా తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వాతావరణ మార్పు దృశ్య రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోలు వేగవంతంతో పాటు, ట్యాబ్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలి. తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని బస్తాలలో ఎందుకు నింపారని అధికారులను ఆమె మందలించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,తదితరులు ఉన్నారు.

ధైనందిన జీవితంలో యోగాను అలవర్చుకోవాలి

ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెంబ్యూరో, (నవంబర్ 8) జనంసాక్షి

పోలీసు సిబ్బంది దైనందిన జీవితంలో యోగాను అలవర్చుకుని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని జిల్లా ఎస్పీ వినీత్ రాజ్ ఉద్బోధించారు. శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురంలో యోగా తరగతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ హాజరయ్యారు..నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు మరియు సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు, మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే ఇకపై ప్రతి శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. యోగా,ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా,చురుకుగా పాల్గొనవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్,ఆర్ఐలు లాల్ బాబు, సుధాకర్, నరసింహారావు,కృష్ణారావు సిబ్బంది హాజరయ్యారు.

బాబోయ్ కుక్కలు.. హడలిపోతున్న ప్రజానికం

ఏమేం కుక్కలు గొర్లమందల్లాగా.. చిన్నపిల్లలు జాగ్రత్త

మర్రిగూడ, నవంబర్ 8, (జనంసాక్షి):

బాబోయ్ కుక్కలు హడలిపోతున్న ప్రజానికం, వీధి కుక్కల బెడద రోజు రోజుకు పెరిగిపోతుంది , మర్రిగూడ మండలం కేంద్రంలోని చౌరస్తా లో రోడ్లపై కుక్కలు గొర్ల మందలాగా తిరుగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి, తరచూ రోడ్డుపైకి రావడంతో బైకులు సడన్ బ్రేకులు వేయడంతో క్రిందపడి గాయాల పాలవుతున్నారు, రోడ్ల వెంబడి నడవాలంటే భయపడుతున్నారు, చిన్నపిల్లలు తరచూ ఆరుబయట తిరుగుతూ ఉంటారు, తల్లిదండ్రులు పిల్లలని బయటకు తిరుగుకుండా జాగ్రత్త పడాలి, అధికారులు తక్షణమే ఈ కుక్కల బెడద నుండి రక్షించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

కామినేని ఆసుపత్రిలో నవజాత శిశువుల వైద్యంపై ప్రత్యేక సమావేశం

- శిశువులలో ఉండే జన్యుపరమైన లోపాలపై పలు సూచనలు
- తల్లిపాల ప్రాముఖ్యత ఆహార పోషణ గురించి అవగాహన
- పలువురు డాక్టర్ల సలహాలు సూచనలు

నార్కట్ పల్లి సెప్టెంబర్ 8 (జనంసాక్షి):

నార్కట్ పల్లి కామినేని మెడికల్ కళాశాలలో నవజాత శిశువుల వైద్యంపై శుక్రవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైద్యులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా నవజాత శిశువులు జన్యుపరమైన లోపాల వల్ల ఎముకలకు సంబంధించిన సమస్యలు వెంటిలేషన్ సంబంధించి నటువంటి సమస్యలు మెదడును రక్షించే పద్ధతులు ఎదుగుదల ప్రభావాన్ని విశ్లేషించారు. తల్లిపాల ప్రాముఖ్యతను ఆహార పోషణ ఆరోగ్యకర మైన జీవితాన్ని సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు అత్యంత క్లిష్టమైన పరిస్థితుల నుంచి రక్షించబడిన శిశువుల నిర్వహణపై పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలతో పాటు పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సాంకేతిక అభివృద్ధిలను ప్రస్తుత కాలానికి అనుగుణంగా తీర్చిదిద్దడానికి బలమైన వేదికగా నిలిచింది. కామినేని ఆధ్వర్యంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం ద్వారా

పరిసర ప్రాంత ప్రజలకు శిశు వైద్యానికి సంబంధించిన ఆధునిక జ్ఞానాన్ని అందించడం జరుగుతుంది శిశువుకు మెరుగైన చికిత్స అందించడానికి తోడ్పాటు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ కుమార్,డాక్టర్ సతీష్,డాక్టర్ అన్ని, డాక్టర్ ఆర్ వెంకట గౌతంరెడ్డి,డాక్టర్ యాదయ్య డాక్టర్ రితేష్,డాక్టర్ కాఫీ కాన్,డాక్టర్ సురేష్ ,డాక్టర్ సాక్షి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలు, కష్ట జీవులు, కార్మికులకు బాసటగా సిపిఐ

- త్యాగాలతో నిర్మితమైన పార్టీలకు ఎదురు లేదు
- ప్రజాబలంతోనే వందేళ్లు పూర్తి చేసుకున్నాం
- కమ్యూనిస్టులు ప్రజలతో మమేకమై సేవలందించాలి
- రాజకీయాలని అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

జనం సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం (నవంబర్ 8) పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరు ద్ఘాటించారు. శుక్రవారం శేషగిరిభవన్ లో నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ తో పాటు పట్టణ పరిధిలోని వివిధ గ్రామాలు, బస్తీల నుంచి సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం

సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికి, వర్గానికు పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా భావించాలనీ ఉద్బోధించారు. ప్రజా సమస్యల పరిస్కారం, పార్టీ పటిష్టతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధే అంతిమ లక్ష్యమని తేల్చి చెప్పారు. వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు చల్లా శకుంతల, చల్లా భాస్కర్, మోహనరావు, ఇమ్రాన్, జమాల్, తేజా, శశి, యాకూబ్ పాషా, జమీల్, బానోత్ పద్మ, వడ్లూరి రాజారామ్, రమాదేవి, వీరన్న,

సురేష్, భావ్ సింగ్, బోడ శ్రీను, జబ్బర్ సింగ్, కొత్తూరు నారాయణ, కట్ట నాగయ్య, పులిచెర్ల విశ్వనాధం, సడియం వెంకన్న నేతృత్వంలో 500 కుటుంబాలు సిపిఐలో చేరాయి. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, జి వీరాస్వామి, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, జక్కుల రాములు, ధనలక్ష్మి, కౌన్సిలర్లు యూసఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలు లూటీ చేసే స్కాములు.. తస్మాత్ జాగ్రత్త!

న్యూఢిల్లీ, నవంబర్ 8 (జనంసాక్షి) : ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. దీంతో ప్రజలు సౌకర్యవంతమైన సేవలను పొందుతున్నప్పటికీ ప్రమాదాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్నాయి. దీనంతటికీ కారణం టెక్నాలజీని కొందరు నేరగాళ్లు ప్రజలను మోసం చేయటమే. ప్రజలను ప్రభుత్వాలు ఒకరకం స్కామ్ గురించి అవగాహన కలిగించే లోపే, మోసం చేసేందుకు మరిన్ని మార్గాలను వారు సృష్టించుకుంటున్నారు. అయితే ఈ మోసాలకు ఎక్కువగా చదువుకున్న వ్యక్తులే బలవటం వారి ప్లానింగ్, ఎగ్జిక్యూషన్ స్థాయిలను ప్రతిబింబిస్తోంది. ఇటీవలి కాలంలో నేరగాళ్ల కొత్త స్కామ్ ప్రజలను బెంబేలిస్తోంది. "డిజిటల్ అరెస్ట్" పేరుతో జరుగుతున్న మోసాలు కొత్తగా వెలుగులోకి వస్తున్నాయి. దీంతో చాలా మంది ప్రజలు దేశంలో గందరగోళానికి గురవుతున్నారు. ఇది ఏ స్థాయికి చేరుకుందంటే ఏకంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం కొన్ని రోజుల కిందట ఈ రకం మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందువల్ల దేశంలోని పౌరులకు దీనిపై అవగాహన కల్పించాలని ప్రముఖ వార్తా సంస్థ వన్ ఇండియాతో పాటు గుడ్‌రిటర్న్ కలిసి పనిచేయటం ప్రారంభించింది.

అయితే అందరినీ గందరగోళానికి గురిచేస్తున్న అంశం అసలు ఈ డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి? అన్నదే. ఇందులో నిందితులు సీబీఐ అధికారులు లేదా పోలీసు అధికారులమని చెప్పుకుంటూ, మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని అరెస్ట్ వారెంట్లు, ఇంటరాగేషన్ అంటూ ఆన్‌లైన్ లోనే మోసగాళ్లు పెద్ద గేమ్ ఆడుతుంటారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ వీడియో కాల్ లోనే పెద్ద లీగల్ సెటప్ వేసి నిజంగా అనిపించే స్థాయిలో నేరస్తులు బిహేవ్ చేస్తుంటారు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో పూర్తవుతుంది. డిజిటల్ గవర్నమెంట్ పేరుతో నిందులు సామాన్యులను తప్పుచేశారంటూ ఒప్పించి డబ్బులు లూటీ చేస్తున్నారు. ఈ క్రమంలో వారు సీబీఐ అధికారులుగా నటిస్తూ నకిలీ సుప్రీంకోర్టును ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తుంటారు. ఇలాంటి మోసానికి గురేవ వ్యక్తి తనకు జరిగిన అనుభవాన్ని వ్యక్తం చేస్తూ.. డిజిటల్ అరెస్ట్ అంటూ నిందితులు తనను రూ.7 కోట్లు బదిలీ చేయాలని ఒత్తిడి చేశారని తద్వారా నష్టపోయినట్లు పేర్కొన్నారు. ఈ మోసగాళ్లు వ్యాపారులు, మహిళలనే కాకుండా జీతగాళ్లను కూడా టార్గెట్ చేస్తున్నారు. సైబర్ స్కామ్‌ల కారణంగా 2023 ఆర్థిక సంవత్సరంలోనే 30,000 కోట్లు. అలాగే 2024 ఆర్థిక సంవత్సరం మొదటి 4 నెలల్లో 7,40,000 ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ప్రజలు ఏకంగా రూ.1,750 కోట్లు కోల్పోయినట్లు నివేదించబడింది.

స్కామ్‌ల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవటానికి అనుకరించాల్సిన కొన్ని ఇమెయిల్‌లు లేదా ఎస్ఎంఎస్‌లలో సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చే అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయడం మానుకోవాలి. వీటి ద్వారా నిందితులు మీకు సంబంధించిన బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు మొదలైనవాటిని గ్రహించకుండా నిరోధించవచ్చు. అలాగే పాస్‌వర్డ్ పెట్టేటప్పుడు రొటీన్, ఈజీ పద్ధతులు మానుకోవాలి. మరీ ముఖ్యంగా డిజిటల్ చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నప్పుడు మీరు బ్యాంక్ అధికారిక అప్లికేషన్‌లను ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోవాలి. అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఎల్లప్పుడూ గూగుల్ ప్లేస్టోర్‌ను ఉపయోగించాలి. అన్నింటి కంటే ముఖ్యమైనది మీరు తప్పు చేశారంటూ ఎవరైనా మిమ్మల్ని బెదిరిస్తే, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ పోలీసులను సంప్రదించి దీనిపై ఫిర్యాదు చేయండి.



షేర్ల గొడవపై 13కు విచారణ వాయిదా

హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) : వైసీపీ అధినేత వైఎస్ జగన్ కుటుంబంలో జరుగుతున్న ఆస్తులు, షేర్ల పంపకం గొడవపై నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ ఈనెల 13కు విచారణను వాయిదా వేసింది. తనకు తెలియకుండా తల్లి, చెల్లి షేర్లు బదిలీ చేసుకున్నారని జగన్ ఎన్‌సీఎల్‌టీలో విజయమ్మ, షర్మిల, జనార్దన్‌రెడ్డిని ప్రతివాదులుగా పేర్కొంటూ జగన్ పిటిషన్‌దాఖలు చేశారు. ఈ పిటిషన్ శుక్రవారం విచారణకు రాగా విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది కౌంటర్ దాఖలుకు సమయం కోరారు. దీంతో స్పందించిన ఎన్‌సీఎల్‌టీ విచారణను వాయిదా వేసింది. షేర్ల బదిలీ ఫారాలు సమర్పించకుండానే తమ పేరిట మార్చుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట ఉన్న 51.01 శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని జగన్ కోరారు.

ఎలాన్ మస్క్ వాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్‌కు గ్రీన్ సిగ్నల్

- స్టార్‌లింక్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు

న్యూఢిల్లీ, నవంబర్ 8 (జనంసాక్షి) : చాలా కాలంగా భారతదేశంలో ఎలాన్ మస్క్ సంస్థ స్టార్‌లింక్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే అమెరికాలో ట్రంప్ గెలుపు ఇప్పుడు ఉన్న అడ్డంకులను తొలగిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసిన మస్క్ ప్రస్తుతం ఆ ఫలాలను ఒక్కొక్కటిగా తన వ్యాపారంలో అందుకుంటున్నట్లు ప్రస్తుత పరిణామాలు చెబుతున్నాయి.

శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు వేలం వేయకుండా స్పెక్ట్రమ్‌ను కేటాయించాలన్న భారత్ నిర్ణయానికి ఎలాన్ మస్క్ ఆమోదం తెలిపారు. కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రకటించిన ఈ చర్య అంతర్జాతీయ పద్ధతులకు అనుగుణంగా జరిగిందని పేర్కొన్నారు. అయితే దీనికి ముందు మస్క్ చాలా కాలంగా ఇదే విషయంపై భారత ప్రభుత్వాన్ని కోరగా.. మరోపక్క టెలికాం దిగ్గజం జియో మాత్రం టెలికాం స్పెక్ట్రమ్ మాదిరిగానే శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ కోసం వేలం నిర్వహించాల్సిందేనని ప్రతిపాదించారు. అయితే చివరికి ట్రంప్ గెలుపుతో అమెరికా ఆధిపత్యం మస్క్‌కి అనుకూలమైన ప్రకటన వచ్చేలా చేసింది.

భారతీయ కేంద్ర మంత్రి నుంచి కీలక ప్రకటన వచ్చిన తర్వాత దీనిపై చర్చిస్తూ ట్విట్టర్లో ట్రెండ్ అవుతున్న ఒక పోస్టుపై ఎలాన్ మస్క్ స్పందించారు. ప్రామిసింగ్ అంటూ ఒక్క మాటలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో భారత్ తీసుకున్న నిర్ణయంపై సానుకూలతను వ్యక్తం చేసినట్లు అర్థమౌతోంది. ఈ నిర్ణయం భారతీయ టెలికాం మార్కెట్లో స్టార్‌లింక్ లాంటి విదేశీ ఆటగాళ్ల ఎంట్రీకి మార్గం సుగమం చేస్తుందని తెలుస్తోంది. కేంద్రం శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ విషయంలో ఈ నిర్ణయం ముఖేష్ అంబానీకి చెందిన జియో, సునీల్ మిట్టల్ నేతృత్వంలోని ఎయిర్‌టెల్‌లకు ఎదురుదెబ్బగా చెప్పుకోవచ్చు. దేశీయ టెలికాం కంపెనీలు మాత్రం వేలం విదానం ఫెయిర్ మార్కెట్ ఉండేలా చేస్తుందని వాదిస్తున్నారు.

భారతదేశంలో ప్రస్తుతం జియో-ఎయిర్‌టెల్ భారతదేశ డిజిటల్ వృద్ధికి శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌ను చాలా ముఖ్యమైనవిగా భావిస్తున్నాయి. కానీ ప్రభుత్వ కేటాయింపు వ్యూహం స్టార్‌లింక్ వంటి అంతర్జాతీయ ఆటగాళ్లను మార్కెట్‌లోకి సులభతరం చేస్తూ కేవలం ఆపరేటింగ్ లైసెన్స్‌ను కోరటంపై మల్లగుల్లాలు పడుతున్నారు. రోజురోజుకూ ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న భారత్ వంటి అధిక వినియోగదారులు కలిగిన మార్కెట్లోకి ఎంట్రీ స్టార్‌లింక్ కి కూడా చాలా కీలకమైనదిగా ఉంది. ఈ సమయంలో బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా అనుమతులను ఇవ్వటం కంటే ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రవేశ ఖర్చులను తగ్గిస్తుంది.

ఎలాన్ మస్క్ నేతృత్వంలో స్టార్‌లింక్ విస్తరణకు భారత ప్రభుత్వ నిర్ణయం సానుకూలమైనదే అయినప్పటికీ ఇక్కడ ఒక సమస్య కూడా ఉంది. అదేంటంటే స్టార్‌లింక్ ఇతర దేశాల మాదిరిగానే ఇండియాలో కూడా ధరల నిర్మాణాన్ని ఎంచుకుంటే ఇంటర్నెట్ కనెక్టివిటీ సేవలను కస్టమర్లు పొందడాన్ని అత్యంత ఖరీదైన మార్గంగా మార్చేస్తుంది. ఇందుకోసం మస్క్ భారతీయ మార్కెట్లలోని పోటీ, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ధరలకు మార్పులు చేయాల్సి ఉంటుందని టెలికాం రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదే గనక జరగకపోతే రిలయన్స్ జియో లాంటి దేశీయ ఆటగాళ్లు ప్రైస్ సెన్సిటివిటీ ఆటతో కస్టమర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. వాస్తవానికి ఇలాంటి ఆటతోనే అంబానీ జియోను దేశంలోని అతిపెద్ద టెలికాం దిగ్గజంగా మార్చిన సక్సెస్ మళ్లీ శాటిలైట్ ఇంటర్నెట్ వ్యాపారంలోనూ కనిపించే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సీఎం కోసం ఉంచిన సమోసాలు మాయం

- సంఘటనపై విచారణ

సిమ్లా, నవంబర్ 8 (జనంసాక్షి) : అక్టోబర్ 21న సీఐడీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమానికి సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐడీ అధికారులతో కలిసి ఆయన టీ తాగారు. అయితే సీఎంకు సర్వ్ చేసేందుకు ప్రత్యేకంగా ఉంచిన మూడు బాక్సుల సమోసాలు మాయమయ్యాయి. దీంతో సీఐడీ అధికారులు గందరగోళానికి గురయ్యారు. కాగా, సీఐడీ కార్యాలయంలోని మహిళా అధికారిణి ఆ సమోసాల బాక్సులను సీఎం భద్రతా సిబ్బందికి ఇచ్చినట్లు తెలిసింది. దీంతో సీఎం కోసం ఉంచిన ఆ సమోసాలు వారు తిన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సీఐడీ అంతర్గత దర్యాప్తు జరుపుతోంది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిపక్షమైన బీజేపీ దీనిపై విమర్శలు గుప్పించింది. సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు కోసం ఉంచిన సమోసాలు మాయం కావడంపై సీడీఐ దర్యాప్తు చేస్తున్నట్లుగా సోషల్ మీడియాలో ఆరోపించింది. అయితే సీఐడీ దీనిని ఖండించింది. కేవలం అంతర్గతంగా ఆరా తీసినట్లు సీఐడీ డీజీ తెలిపారు. సీఎంవో కార్యాలయం కూడా ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టింది. బీజేపీకి ఏ సమస్యలు కనిపించకపోవడంతో ఈ అంశంపై తప్పుడు ప్రచారం చేస్తున్నదని మీడియా ప్రధాన సలహాదారుడు నరేష్ చౌహాన్ విమర్శించారు.

రెండు గంటలు ట్రాఫిక్‌లోనే.. అయినా పదినిమిషాల్లో ఫుడ్ డెలివరీ

బెంగళూరు, నవంబర్ 8 (జనంసాక్షి) : మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇక్కడ కిలోమీటరు దూరానికి గంటల తరబడి రోడ్లపైనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. దీంతో ప్రజలు తమ ట్రాఫిక్ కష్టాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు. అలా, ఇటీవలే ఓ నెటిజన్ బెంగళూరు ట్రాఫిక్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. అర్పిత్ అరోరా అనే నెటిజన్ ఈనెల 5న ఎక్స్‌లో ఓ ట్వీట్ పెట్టాడు. దాదాపు రెండు గంటల పాటు తాను ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయినట్లు చెప్పారు. అయితే ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. పీక్ ట్రాఫిక్ ఫుడ్ డెలివరీకి మాత్రం ఎలాంటి ఆటంకం కలిగించకపోవడం. రెండు గంటల పాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన అతడు.. అక్కడి నుంచే ఫుడ్ ఆర్డర్ చేయగా 10 నిమిషాల్లోనే డెలివరీ అయినట్లు చెప్పారు. అయితే, ఫుడ్ తినడం అయిపోయినా కూడా ట్రాఫిక్ మాత్రం ముందుకు కదలడం లేదంటూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం అతడి ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'బెంగళూరు మహానగరంలోనే ఇలాంటివి సాధ్యం' అంటూ చమత్కరిస్తున్నారు. కాగా, సిలికాన్ వ్యాలీగా పేరుగాంచిన బెంగళూరు మహానగరంలో ట్రాఫిక్ కష్టాల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. రోజురోజుకూ నగరంలో ట్రాఫిక్ పెరిగిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. ప్రపంచంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో బెంగళూరుది రెండో స్థానం. ఇక్కడ 2-3 కిలోమీటర్ల ప్రయాణానికే గంటల సమయం పడుతోంది. పని మీద బయటకు వెళ్లాలంటనే ట్రాఫిక్ బారులను చూసి పౌరులు బెంబేలెత్తిపోతున్నారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు అద్దం పట్టే ఘటనలు ఇప్పటికే సోషల్ మీడియాలో అనేకం వెలుగులోకి వచ్చాయి. సుదీర్ఘ ట్రాఫిక్ జామ్‌ను తప్పించుకునేందుకు అనేకమంది నగర వాసులు మెట్రో రైలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను అనుసరిస్తున్నారు. నగరంలోని 95 శాతం మంది వాహనాల యజమానులు కూడా ఇదే చెబుతున్నారని పలు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.

విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు గుణపాఠం తప్పదు

- బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్

న్యూఢిల్లీ, నవంబర్ 8 (జనంసాక్షి) : దేశంలో జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అగ్ర నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అన్నారు. విద్వేష రాజకీయాలు ఎంతో కాలం మనలేవని, జనం మధ్య విద్వేషాలను ప్రేరేపించే వారికి జనం ఫుల్ స్టాప్ పెడుతారని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్‌లో నాలుగు స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికలు, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు తేజస్వి యాదవ్ ఈ విధంగా స్పందించారు. బీహార్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్న నాలుగు స్థానాలను తామే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తమ కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాగా, జార్ఖండ్ అసెంబ్లీకి ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటే బీహార్ సహా పలు రాష్ట్రాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా మహారాష్ట్రలో కూడా ఈ నెల 20న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరనుంది. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.

కేపీపాల్ పిటిషన్ డిస్మిస్

అమరావతి, నవంబర్ 8 (జనంసాక్షి) : తిరుమలను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేపీ పాల్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. కేపీ పాల్ వేసిన పిటిషన్‌పై శుక్రవారం ఉదయం విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. తిరుమలను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కేపీ పాల్ ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తిరుమల దేవాలయాల నిర్వహణ పాలకమండలి చేతిలో కాకుండా పూజారుల చేతుల్లో ఉంచాలని ఆ పిటిషన్‌లో కేపీ పాల్ కోరారు. కేవలం 744 మంది కేథలిక్‌లు ఉన్న వాటికణ్ సిటీని ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారని.. అలాగే లక్షలాది మంది భక్తులకు ప్రాధాన్యత ఉన్న తిరుపతి కూడా అదేవిధంగా ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల దేవాలయానికి వచ్చే వేల కోట్ల ఆదాయం దుర్వినియోగం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ, సీబీఐ, డీజీపీలను కేపీ పాల్ ప్రతివాదులుగా చేరుస్తూ పిటిషన్ దాఖలు చేశారు.

కుప్పకూలిన భవనం

- తప్పిన ప్రాణనష్టం

బెంగళూరు, నవంబర్ 8 (జనంసాక్షి) : కర్ణాటక రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోలార్ జిల్లాలో ఓ నివాస భవనం ఒక్కసారిగా కుప్పకూలింది . అయితే అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. కోలార్‌లోని బంగార్‌పేట్‌లో రెండంతస్తుల నివాస భవనంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో పనులు చేస్తుండగా.. భవనానికి పగుళ్లు వచ్చాయి. ఈ క్రమంలో అది ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అయితే, ప్రమాదాన్ని ముందే ఊహించిన అగ్నిమాపక శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా అందులో నివసిస్తున్న మూడు కుటుంబాలను ఖాళీ చేయించారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. మరోవైపు బిల్డింగ్ కూలిపోతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

మహిళా అఘోరీకి ఆలయంలోకి అనుమతి

అమరావతి, నవంబర్ 8 (జనంసాక్షి) : శ్రీకాళహస్తిలో మహిళా అఘోరీ దిగంబరంగా ఆలయంలోకి వెళ్లేందుకు యత్నించి హల్‌చల్ చేసింది. ఎట్టకేలకు వస్త్రాలు ధరించి శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకునేందుకు అంగీకరించారు. దీంతో పోలీసుల బందోబస్తు నడుమ దర్శనం ముగించుకుని క్షేత్రాన్ని విడిచి వెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. కొద్దిరోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటూ వస్తున్న మహిళా అఘోరీ (నాగ సాధువు) గురువారం నాడు తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తికి వచ్చారు. దిగంబరంగా ఆలయంలోని శివయ్య గోపురం గుండా లోపలికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో ఆమెను మహానందీశ్వరుడి ప్రతిమ సమీపంలో భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం దుస్తులు లేకుండా ఆలయంలోకి అనుమతించేది లేదని సిబ్బంది సూచించారు. దీంతో భద్రతా సిబ్బందితో ఆమె వాగ్వాదానికి దిగారు. తనను ఎలాగైనా దర్శనానికి పంపాల్సిందేనని పోలీసులతో గొడవకు దిగారు. ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మార్పణ చేసుకునేందుకు కూడా యత్నించారు. దీంతో పట్టణ పోలీసులు, ఆలయ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. బలవంతంగా ఆమెకు వస్త్రాలు చుట్టి.. ఆలయ అంబులెన్స్‌లో మహిళా భద్రతా సిబ్బందితో బందోబస్తుగా తమిళనాడు పరిధిలోని ఆరంబాకంలో వదిలిపెట్టారు. అయితే గురువారం రాత్రి 8.30 గంటల సమయంలో మళ్లీ మహిళా అఘోరి శ్రీకాళహస్తికి వచ్చారు. సంప్రదాయ దుస్తులను ధరించి వస్తేనే దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు నచ్చజెప్పారు. ఎట్టకేలకు ఎర్రని వస్త్రంతో శరీరాన్ని కప్పుకుని.. కపాల మాలలు తీసి వేసి ఆలయంలోకి వెళ్లేందుకు సుముఖత చూపించారు. దీంతో పోలీసు బందోబస్తు నడుమ అఘోరీ శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
09.11.2024

సంక్షిప్తంగా..

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కేటిఎస్ విద్యార్థి

గాంధారి ప్రతినిధి (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జీ ఎఫ్ అండర్ 14 కబడ్డి పోటీలకు మండలాల్లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి దివాకర్ ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పరుశురాం తెలిపారు. ఈనెల 7 నుండి 9 వరకు యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామాల్లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరుపున ఆడుతారని వ్యాయామ ఉపాధ్యాయురాలు సోనియా తెలిపారు, పాఠశాల విద్యార్థి ఎంపిక పట్ల యాజమాన్యం తదితరులు అభినందించారు.ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్కేటింగ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

సైదాపూర్ నవంబర్ 8 (జనంసాక్షి)
కరీంనగర్ లో ఇటీవల అండర్ 17 ఉమ్మడి జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీల్లో మంచి ప్రతిభ కనబడచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సోమారం మోడల్ స్కూల్ విద్యార్థి మణికంఠ ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కుమార్, ఉపాధ్యాయులు ,స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఉయ్యాల విష్ణువర్ధన్ అభినందించారు.

తుర్కపల్లి నుంచి ఇసుక తీయొద్దు

భూగర్భజలాలు అడుగంటుతున్నాయి తాసిల్దార్‌కు గ్రామస్థుల వినతి

ముస్తాబాద్ (జనంసాక్షి):
ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామము నుండి ప్రభుత్వ అనుమతులతో ఇసుక రిచ్ ల నుండి ప్రభుత్వ అనుమతులతో పర్మిషన్ ఇవ్వగా తుర్కపల్లి గ్రామ రైతుల వాగు పక్కన పొలాల వద్ద నుండి ఇసుక తీయడంతో ఆ ప్రాంత రైతుల పంట పొలాలకు వేసుకున్న రైతులు బోర్లు పైపులు నీరు అడుగంటకపోతున్నాయి. వందల ట్రాక్టర్ల రవాణా వల్ల . ఆ ప్రాంతంలో ఇసుక తీయడంతో పంట పొలాల రైతులు నష్టపోతున్నామని తుర్కపల్లి రైతులు ఇసుక రిచ్ కు తాళం వేసి ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. వందల ట్రాక్టర్లను నిలిపివేశారు స్థానిక తహసిల్దార్ కు ఫోన్ చేసి ఇసుక రిచ్ కు వద్దకు వెంటనే తాసిల్దార్ చేరుకొని ప్రాంత రైతులు పంట పొలాల వద్ద ఇసుక తీయొద్దు. ఇక్కడ మా వ్యవసాయ పొలాలు పాడవుతునయి వేరే ప్రాంతం నుండి పర్మిషన్ ఇవ్వండి సార్ అని తాసిల్దార్ కు మొరపెట్టుకొని విన్నవించుకున్నారు. ఇసుక ట్రాక్టర్ యజమానులు ఏడు గంటలకే వాగులోకి దిగి ట్రాక్టర్లు లోడ్ చేసి ఉండడంతో సమయం కాకముందుకు సిబ్బంది లేకుండానే టోకెన్లు ఇవ్వకముందుకే ఇసుక ను ఎలా తరలిస్తారని టాక్టర్ల యజమానులపై తాసిల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోడ్ చేసిన ఇసుక ట్రాక్టర్లను అన్లోడ్ చేయాలని టాక్టర్ల డ్రైవర్లకు యజమానులకు హెచ్చరించారు. తుర్కపల్లి వాగు నుండి ఇసుక రిచ్ పర్మిషన్ లేకున్నా పంట పొలాల వద్ద నుండి ఇసుక తీయడంతో నష్టపోతున్నామని చెక్ డాం పక్కనుండి బ్రిడ్జి వద్దనుండి ఇసుక తీయడంతో ఎప్పుడు ఈ ప్రమాదం జరుగుతుంది తెలియని పరిస్థితి ఇక్కడి నుండి ఇసుక రిచ్ ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ కి తాసిల్దార్ కి విన్నవించుకుంటున్నామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో యువకుడు గల్లంతు

రాయికల్,మల్లాపూర్(జనంసాక్షి):
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వేంపల్లి వెంకట్రావుపేట గ్రామంలోని గోదావరి నదిలో యువకుడు గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓ శుభకార్యం కోసం వచ్చిన రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన పాకాల శ్రీనివాస్ గౌడ్ పద్మల కుమారుడు శ్రీవర్ధన్(19)అనే యువకుడు గోదావరి నదిలో స్థానానికి వెళ్లి ఈత రాక మునిగి గల్లంతఅయ్యాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని గజ ఈతగాళ్లతో గాలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కరీంనగర్ జిల్లావ్యాప్తంగా సీఎం రేవంత్ బర్త్‌డే వేడుకలు

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు

తన పొలంలో సీఎం ముఖచిత్రం కనబడేలా నాటువేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని పలుచోట్ల వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి బర్త్ డే కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి అన్నీతానై నడిపించారని గుర్తుచేశారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రెణ్నెళ్ల క్రితం నుండి తన వ్యవసాయ క్షేత్రంలో వరి నాటుతో రేవంత్ రెడ్డి ముఖచిత్రం వచ్చేలా బంగారు గులాబీ వంగడంతో సాగు చేసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన అభిమానాన్ని చాటు కున్నారు

కరీంనగర్‌లోని ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఇతర ముఖ్య ముఖ్య నేతలతో కలిసి పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ కళాశాల వద్ద గల బాలికల హాస్టల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. సిఎస్ఐ వెస్లీ చర్చిలో టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముల్కల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బర్త్‌డే కేకును కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మల్లికార్జున రాజేందర్, హర్ష మల్లేశం, చాడ గొండ బుచ్చిరెడ్డి, కాశెట్టి శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, హాజరై కేక్ కట్ చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ఆధ్వర్యంలో గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో అన్నదానం చేయగా చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో కరీముల్లాషా దర్గాలో చాదర్ సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పురుమల్ల శ్రీనివాస్, ఆకుల ప్రకాష్ పాల్గొని కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో కార్ఖానాగడ్డలోని వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ ,బిస్కెట్లు, వైద్యుల అంజన్ కుమార్, నాత శ్రీనివాస్, ఆమేర్, రోళ్ళ సతీష్, వాసి ఇమ్రాన్ సర్వర్ ఖాన్ అజీజ్ ఖాన్ పాషా తదితరులు పంపిణీ చేశారు.

కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు

కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 08 (జనంసాక్షి):
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం చింతకుంట శాంతినగర్ వద్ద కొత్తపెల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. రాబోవు రోజుల్లో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, పేరుమండ్ల నిర్మల, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి రంగనాయక్, కొత్తపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు సంపత్, మైనార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నూర్ భాయ్, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు గద్దల సుజాత, గ్రామ శాఖ అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు స్వప్న, జమీర్, జిల్లా సహాయ కార్యదర్శి పార్టీ సీనియర్ నాయకులు అజీమ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం రేవంత్

- **మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి**
- **ఆయన జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం విజయవంతం**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయ వంతమైందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదానం చేయడానికి యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందని రక్తదాన శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస రావ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్, మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కి తలసేమియా సికిల్ సెల్ సొసైటీ పురస్కారాన్ని అందజేయడం జరిగిందన్నారు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్‌బాలు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు మహమ్మద్ జమీల్ అహ్మద్, వెంకటరమణ,పుట్ల అనిల్ కుమార్, వివిధ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం..
పట్టణంలోని రైల్వే స్టేషన్లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్, కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వర్గాల బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం పట్టణంలో ని గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశాము.ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి చేసి చూపించామన్నారు.

రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

రామగిరి,జనంసాక్షి:
రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ఉ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల మధ్య నిర్వహిస్తున్నరీజినల్ స్థాయి క్రికెట్ పోటీలను ఓ.సి.పి-2 ఉపరితల గని మేనేజర్ కె.వి.రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమగ్రంగా సమగ్రసర్వే..

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):
ఏ ఒక్క ఇల్లు కూడా వదలిపెట్టకుండా హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. హౌస్ లిస్టింగ్ చేసి ప్రతీ ఇంటికి స్టిక్కరింగ్ చేశారా, లేదా అనేవి మండల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని తెలిపారు. ప్రతీ వి. ఐ. పి. ఇళ్లు లిస్టింగ్ చేశారా, లేదా అనేది కూడా పరిశీలించాలని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ గ్రామ పంచాయతీల వారీగా నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న హౌస్ లిస్టింగ్ పనిని త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఇంటింటి సమగ్ర సర్వే పనులను కూడా చేపట్టి ప్రతీ అంశం వారీగా, ప్రతీ వ్యక్తి యొక్క సమాచారాన్ని బుక్ లెట్ ప్రకారం సేకరించాలని తెలిపారు. మండలాల వారీగా హౌస్ లిస్టింగ్ వివరాలను సేకరించి సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కులవృత్తుల పరిస్థితి అధ్వాన్నం

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 08 (జనంసాక్షి):
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కులవృత్తులు ధ్వంసం అయ్యే పరిస్థితిలో నెలకొన్నాయని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కొత్తపెల్లి మండలంలోని బావుపేట చెరువులో చేప పిల్లల వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నీలి విప్లవం తీసుకొచ్చేందుకు నాటి సీఎం కేసీఆర్ కృషి చేశారని, నేడు ఆ పరిస్థితులు లేవన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 69 చెరువులలో 42 లక్షల టన్నుల చేప పిల్లలను వేసామని ఇప్పుడు సగానికి సగం పడిపోయిందని 21 లక్షల టన్నులు మాత్రమే చెరువులలో వేశారన్నారు. జిల్లాలో రెండు కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నుల చేప పిల్లలను పోసేవారమని, ఇప్పుడు అది సగానికి పడిపోయిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మత్స్యకారులకు ఆర్థిక సంపద సృష్టించేందుకు చేప పిల్లలతో పాటు రొయ్యలు కూడా చెరువులలో వేసేందుకు సిద్ధమయ్యామన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం కులవృత్తులను నిర్వీర్యం చేస్తుందని దీనిపై ఆధారపడి జీవించే ముదిరాజ్ తో పాటు గంగాపుత్రులను చెరువుపై ఆధారపడే రజకులకు కూడా నష్టం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేప పిల్లలు పంపిణీ చేసిన విధంగానే కొనసాగాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డివేని మధు ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు, సభ్యులు పిట్టల రవీందర్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి తిరుపతి నాయక్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ముదిరాజులు, గంగాపుత్రులు బావుపెట్ ముదిరాజ్ కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్లకు శిక్షణ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సామాజిక ఆర్థిక,విద్య, రాజకీయ ఉపాధి, కుల గణన సర్వే నేటినుండి ప్రారంభం అవుతుంది. సర్వేలో భాగంగా మాస్టర్ ట్రైనర్లు సూపర్వైజర్లకు,ఎన్యుమరేటర్లకు శుక్రవారం వేములవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ మాట్లాడుతూ మున్సిపాల్ పరిధిలో 15872 కుటుంబాలు గుర్తించినట్లు తెలిపారు.146 ఏన్యూమరేటర్ బ్లాక్ లకు 146 మంది ఏన్యూమరేటర్లు విధులు నిర్వహిస్తున్నారన్నారు.మున్సిపల్ పరిధిలో ఐదుగురు మాస్టర్ ట్రైనర్లతో 15 మంది సూపర్వైజర్లు,146 మంది ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్నారన్నారు.శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు సర్వేపై ఏన్యుమరేటర్లకు అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారని, మున్సిపల్ పరిధిలోని ప్రజలు మీ ఇంటింటికి వచ్చే ఎన్యుమటర్లకు కచ్చితమైన సమాచారం సకాలంలో అందించాలన్నారు.సర్వేకు వచ్చే ముందు ప్రజలు తమ ఆధార్ కార్డులు, తమ బ్యాంక్ పాస్ బుక్కులు, వ్యవసాయ భూమి ఉన్నవారు ధరణి పాసుబుక్కులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.సర్వే అనంతరం వెనువెంటనే ఆన్లైన్లో వివరాలు నమోదు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.వేములవాడ అర్బన్ మండల సర్వేలో 2 మాస్టర్ ట్రైనర్లు 4 సూపర్వైజర్లకు, 42 మంది ఎన్యుమరేటర్లకు, రూరల్ మండలానికి సంబంధించిన సర్వేలో 2 మాస్టర్ ట్రైనర్లతో 6 సూపర్వైజర్లకు,53 మంది ఎన్యుమారేటర్లకు ఇదే పాఠశాలలో శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, మెప్మా ఆర్పీలు, ఐకెపి సీఏలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు కోరుట్ల ఎమ్మెల్యే పరామర్శ

ఇబ్రహీంపట్నం నవంబర్ 08,(జనంసాక్షి):
ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇటీవల మరణించిన పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. టిఆర్ఎస్ నాయకులు నాయకులు ఉన్నారు.

అన్ లైన్ సెంటర్లను పరిశీలించిన సబ్ కలెక్టర్

బోధన్(జనంసాక్షి) : సమగ్ర కుటుంబాల సర్వేకోసం శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సాలూర, బోధన్ మండలాల్లో ఎంపిక చేసిన ఆన్ లైన్ సెంటర్లను పరిశీలించారు. సర్వే చేసిన వివరాలు నమోదు చేయడానికి కంప్యూటర్లు సిద్ధంగా ఉన్నాయా లేవా అంటు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా కంప్యూటరీకరణ చేయాలని ఆయన ఆన్ లైన్ సెంటర్ల నిర్వాహకులకు సూచించారు.ఆయన వెంట సాలూర తహశీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, ఆన్ లైన్ సెంటర్ నిర్వాహకులు కృష్ణ ఉన్నారు.

బీజేపీ తీరుతో దేశం అధోగతి

మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జార?ండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

ఎమ్మెల్యేలపై అనర్హత కేసు..

హైకోర్టులో విచారణ

దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

విలక్షణ వ్యక్తిత్వం రేవంత్‌రెడ్డి సొంతం

- **కేసీఆర్ మెడలు వంచిన మొనగాడు**
- **రాజకీయాల్లో ఎదిగిన తీరు యువతకు ఆదర్శం**
- **అల్లునూర్ చౌరస్తాలో సీఎం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి)
ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ పై పోరాటం చేసి మెడలు వంచిన మొనగాడు రేవంత్ రెడ్డి అని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అల్లునూర్ చౌరస్తాలో మానకొండూర్ నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిర్బంధ పాలన కొనసాగించారని, అలాంటి దుష్ట పాలనకు చరమ గీతం పాడించిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను తనకున్న శక్తి సామర్థ్యాలతో ఎదుర్కొ న్నారని, కేసుల కు ఏ మాత్రం బెదరకుండా ధైర్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి ఏకంగా రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయ్యారని డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. రేవంత్ రెడ్డి విలక్షణమైన వ్యక్తిత్వం గల యువ నాయకుడని, చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. సమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన ఉందని, తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఆయనలో మెండుగా ఉంటుందని, వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని చూడకుండా, తడబాటు లేకుండా చెప్పగలగడం అబ్బురపరుస్తోందని, ఇది రేవంత్ రెడ్డికే సొంతమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కితాబునిచ్చారు.ముఖ్యమంత్రి అయ్యాక జరుపు కుంటున్న

ఎడారి దేశంలో క్రికెట్ జాతర..

ఎడారి దేశంలో పొట్టి క్రికెట్ జాతరకు మరికొన్ని రోజుల్లో తెరలేవనుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబీ వేదికగా నవంబర్ 21వ తేదీన ప్రతిష్ఠాత్మక టీ10 లీగ్ షురూ కానుంది. ఈసారి జరుగబోతున్న 8వ సీజన్‌కు ఓ ప్రత్యేకత ఉంది. మునపెన్నడూ లేని విధంగా టైటిల్ కోసం ఈ సీజన్‌లో 10 జట్లు పోటీ పడనున్నాయి. దాంతో, ఈ మెగా టోర్నీ మరింత ఆసక్తికరంగా సాగుతూ.. అభిమానులను అలరించనుంది.

అబుదాబీ టీ10 లీగ్ 8వ సీజన్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను నిర్వాహకు లు విడుదల చేశారు. టోర్నీలో భాగంగా 40 మ్యాచ్‌లను జయెద్ క్రికెట్ స్టేడియం, అబుధాబీ క్రికెట్ స్పోర్ట్స్ హబ్‌లో నిర్వహించున్నారు. 10 ఓవర్ల ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కేవలం 12 రోజుల్లోనే ముగియనుంది. రౌండ్ రాబిన్ పద్ధతిన సాగే లీగ్ మ్యాచ్‌ల అనంతరం టాప్ - 5 జట్లు ఫైనల్ బెర్తు కోసం తలపడుతాయి. రెండు ప్లే ఆఫ్స్ అనంతరం.. ఎలిమినేటర్ 1, ఎలిమినేటర్ 2 మ్యాచ్‌లు ఉంటాయి. ఇక క్వాలిఫయర్ 1, క్వాలిఫయర్ 2లో గెలుపొందిన జట్లు కప్ కోసం అమీతుమీకి సిద్ధమవుతాయి. డిఫెండింగ్ చాంపియన్ న్యూయార్క్ స్ట్రయికర్స్ నవంబర్ 22న తొలి మ్యాచ్ ఆడనుంది. నిరుడు రన్నరప్ దక్కన్ గ్లాడియేటర్స్ జట్టు ఈసారి కప్ ముద్దాడలనే పట్టుదలతో ఉంది.

పది జట్లు ఇవే : న్యూయార్క్ స్ట్రయికర్స్, దక్కన్ గ్లాడియేటర్స్, ఢిల్లీ బుల్స్, టీమ్ అబుదాబీ, నార్తర్న్ వారియర్స్, మొర్రిస్‌విల్లే సాంప్ ఆర్మీ, బంగ్లా టైగర్స్, చెన్నై బ్రేవ్ జాగ్వార్స్, యూపీ నవాబ్స్, బోల్ట్స్ అజ్మన్.

దుబాయ్‌లో టీమిండియా మ్యాచ్‌లు

హైబ్రిడ్ మోడల్‌లో చాంపియన్స్ ట్రోఫీ..

వచ్చే ఏడాది పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై గందరగోళానికి తెరపడలేదు. అసలు పాక్ గడ్డపై భారత జట్టు ఆడుతుందా? లేదా? అనేది ఇప్పటికీ సందేహంగానే ఉంది. భద్రత కారణాల దృష్ట్యా దాయాది దేశానికి ఆటగాళ్లను పంపేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి సుముఖంగా లేదు. అయితే.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాత్రం భారత జట్టు కచ్చితంగా తమ దేశం వస్తుందని, చాంపియన్స్ ట్రోఫీ ఆడుతుందని ధీమాతో ఉంది. ఈ నేపథ్యంలో ఓ వార్త వైరల్ అవుతోంది. ఈసారి చాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతుందని ఎప్పటి నుంచో కథనాలు వస్తున్నాయి. ఆ వార్తలకు బలం చేకూరుస్తూ ఫైనల్ అయినా లాహోర్‌లో నిర్వహిస్తాం అని పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ అనడం చూశాం. ఇక ముందునుంచి అనుకున్నట్టే ఈ మెగా టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరగడం ఖాయం అనిపిస్తోంది. టీమిండియా మ్యాచ్‌లకు దుబా య్ ఆతిథ్యం ఇవ్వనుందనే ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజమెంత? అనేది తెలియాలంటే కొన్నిరోజులు ఆగాల్సిందే.

షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్‌లో జరుగనుంది. ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పీసీబీ ఇప్పటికే కొత్త స్టేడియాల నిర్మాణం, పాత వాటికి మరమ్మతుల పనులను శరవేగంగా చేపడుతోంది. కానీ, బీసీసీఐ మాత్రం భారత జట్టును పాక్‌కు పంపేందుకు సిద్ధంగా లేదు. అవసరమైతే హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరపాలని డిమాండ్ చేస్తోంది. ఇదే విషయాన్ని భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య జరిగిన కాన్పూర్ టెస్టు సందర్భంగా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించాడు.

బీసీసీఐ ససేమిరా

సరిహద్దు వివాదాల కారణంగా 2013 తర్వాత భారత్, పాక్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగలేదు. పాక్‌కు టీమిండియా వెళ్లలేదు. అయితే.. ఆసియా కప్ హైబ్రిడ్ మోడల్‌లో జరిగినా సరే నిరుడు వన్డే వరల్డ్ కప్ టోర్నీలో ఆడేందుకు బాబర్ ఆజాం నేతృత్వంలోని పాక్ జట్టు భారత్‌కు వచ్చింది. దాంతో.. ఈసారి చాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా దాయాది గడ్డపై అడుగుపెట్టక తప్పని పరిస్థితి ఏర్పడింది.

కానీ, బీసీసీఐ మాత్రం అందుకు ససేమిరా అంటోంది. అందుకని ఇరు బోర్డులకు న్యాయం చేసే దిశగా ఐసీసీ త్వరలోనే ఓ నిర్ణయానికి వచ్చే వీలుంది. పాక్‌లో మెగా టోర్నీ సాఫీగా జరిగేలా చూస్తూనే.. టీమిండియా మ్యాచ్‌లను తటస్థ వేదికపై నిర్వహించేందుకు ఐసీసీ ప్లాన్ చేస్తోందని సమాచారం.

'మా అందమైన ఆశీర్వాదం త్వరలో రాబోతోంది'



ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ గుడ్‌న్యూస్ చెప్పాడు. తాను, అథియా శెట్టి త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నామని రాహుల్ వెల్లడించాడు. తమ జీవితంలోని సంతోషకరమైన విషయాన్ని రాహుల్, అథియాలు శుక్రవారం అభిమానుల తో పంచుకున్నారు. రాహుల్, అథియాలకు పెండ్లి అయి ఏడాది దాటుతోంది. దాంతో, ఈ జంట శుభవార్త ఎప్పుడు చెబుతుందబ్బా? కుటుంబసభ్యులతో పాటు అభిమానులు ఎదురు చూశారు. వాళ్ల నిరీక్షణ ఫలిస్తూ.. ఆ రోజు రానే వచ్చింది. శుక్రవారం అథియా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తాను గర్భం దాల్చిన విషయాన్ని వెల్లడించింది. అందమైన ఆశీర్వాదం త్వరలోనే రాబోతోంది' అని ఇంగ్లీష్‌లో రాసుకొచ్చారు. దాంతో, అమ్మానాన్నలు కాబోతున్న రాహుల్, అథియాలకు క్రికెటర్లు, బాలీవుడ్ సెలబ్రిటీలు, అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. వచ్చే ఏడాది ఆరంభంలో అథియా తొలి బిడ్డకు జన్మనివ్వనుంది.

ఖండాల కొండ ప్రాంతంలో

టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ అయిన రాహుల్, బాలీవుడ్ హీరో సునీల్ శెట్టీ కూతురు అయిన అథియాను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లు డేటింగ్ చేసిన ఈ ఇద్దరూ ఎట్టకేలకు 2023 జనవరి 23న దాంపత్య జీవితంలోకి అడుగుపెట్టారు. ఖండాల కొండ ప్రాంతంలోని సునీల్ శెట్టి ఫామ్ హౌస్‌లో వీళ్ల వివాహ వేడుక అంబరాన్నంటేలా జరిగింది. ఇక.. ఐపీఎల్ 16వ సీజన్‌లో మోకాలి నొప్పి కారణంగా టోర్నీకి దూరమైన రాహుల్ సర్జరీ అనంతరం జట్టులోకి వచ్చాడు.

లెజెండరీ ఆల్‌రౌండర్ వీడ్కోలు

ప్రపంచ క్రికెట్‌లో మరో అల్‌రౌండర్ కెరీర్ ముగించనున్నాడు. అఫ్గనిస్థాన్ లెజెండరీ ఆల్‌రౌండర్ మహమ్మద్ నబీ సదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలుకబోతున్నాడు. అఫ్గన్ జట్టులో కీలక ఆటగాడైన నబీ వన్డేలకు త్వరలోనే రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరుగబోయే చాంపియన్స్ ట్రోఫీ అనంతరం నబీ 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి వైదొలగుతాడట. ఈ విషయాన్ని శుక్రవారం అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ నసీబ్ ఖాన్ వెల్లడించాడు. అవును. చాంపియన్స్ ట్రోఫీ అనంతరం వన్డేలకు నబీ వీడ్కోలు పలకనున్నాడు. ఈ విషయాన్ని అతడు బోర్డు సభ్యులకు ఇప్పటికే తెలిజయజేశాడు. నేను వన్డేలకు రిటైర్మెంట్ ఇవ్వాలని అనుకుంటున్నా. పాక్ ఆతిథ్యమివ్వనున్న చాంపియన్స్ ట్రోఫీ నాకు ఆఖరిది అని కొన్నిరోజుల క్రితం నబీ నాతో అన్నాడు. అతడి నిర్ణయాన్ని నాతో పాటు బోర్డు సభ్యులు కూడా స్వాగతించారు. ఇకపై నబీ 20 ఫార్మాట్, ఫ్రాంచైజీ క్రికెట్ మీద దృష్టి పెట్టనున్నాడు' అని నసీబ్ తెలిపాడు.

2009లో అరంగేట్రం

స్పిన్ ఆల్‌రౌండర్ అయిన నబీ 2009లో వన్డే అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకూ 165 మ్యాచ్‌లు ఆడిన నబీ 3,549 పరుగులు సాధించడమే కాకుండా బంతితో తిప్పేస్తూ 27.30 సగటుతో 171 వికెట్లు పడగొట్టాడు. తాజాగా షార్జా వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో నబీ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 82 పరుగులతో రాణించిన ఈ ఆల్‌రౌండర్ జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. అనంతరం బంగ్లాను 143కే కట్టడి చేసిన అఫ్గన్ జట్టు మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

బ్రాడ్‌మన్‌కే తప్పలే.. నువ్వెంత'

పృథ్వీ షాకు చాపెల్ సుదీర్ఘ లేఖ

భారత క్రికెట్‌లో ఒకప్పుడు సంచలనంగా మారిన పేరు పృథ్వీ షా. ఈ ముంబై కుర్రాడు ఆడితే రికార్డులు బద్దలయ్యేవి. ఇంకేముంది.. భారత జట్టుకు సచిన్ టెండూల్కర్ వారసుడు దొరికేశాడంటూ పలువురు మాజీ ఆటగాళ్లు పృథ్వీకి కితాబిచ్చారు. కానీ, ఈ యంగ్‌స్టర్ విషయంలో అంతా తలకిందులైంది. జాతీయ జట్టులో కాదు కదా.. కనీసం రంజీ టీమ్‌లో కూడా అతడికి అవకాశాలు రావడం లేదు. ఈమధ్యే ముంబై సెలెక్టర్లు రంజీ జట్టు నుంచి పృథ్వీని తప్పించారు. ఈ సమయంలో భారత జట్టు మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ అతడికి బాసటగా నిలుస్తున్నాడు. ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ వదిలేసిన బాధ నుంచి తేరుకోకముందే పృథ్వీ షాకు ముంబై సెలెక్టర్లు పెద్ద షాచిచ్చారు. ఫామ్‌తో పాటు క్రమశిక్షణలోనూ విఫలమైన అతడిపై వేటు వేశారు. దాంతో, భారత జట్టుకు మళ్లీ ఆడే అవకాశాలు చేజారుతున్న వేళ పృథ్వీకి ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు, టీమిండియా మాజీ కోచ్ అయిన చాపెల్ ఓ లేఖ రాశాడు. హలో పృథ్వీ.. ఇప్పుడు నువ్వు కష్టమైన దశ ఎదుర్కొంటున్నావని నాకు అర్థమవుతోంది. ముంబై జట్టులో స్థానం కోల్పోవడం నీకు ఎంతో చిరాకు తెప్పించి ఉంటుంది. అయితే.. ప్రతి క్రీడాకారుడి జీవితంలో ఎత్తు పల్లాలు అనేవి కచ్చింతగా ఉంటాయనే విషయం గుర్తుపెట్టుకో. క్రికెట్ లెజెండ్స్‌లో ఒకడైన డాన్ బ్రాడ్‌మన్‌కు కూడా ఇలాంటి పరిస్థితి తప్పలేదు. అతడు కూడా కొన్నిసార్లు జట్టులో చోటు కోల్పోయాడు. అనంతరం సత్తా చాటి మళ్లీ జట్టులోకి వచ్చాడు. గతం అనేది నిన్ను వర్ణించలేదు. పృథ్వీ.. ఈ విషయాలు మర్చిపోవద్దు. ఇకపై ఆటపై బాగా దృష్టి పెట్టు. ఏమైనా సలహాలు కావాల్సి వస్తే మొహమాటం లేకుండా నన్ను సంప్రదించు' అని చాపెల్ ఓ లేఖ రాశాడు.

దాదాతో విబేధాలు

కోచ్‌గా ఉన్న సమయంలో భారత జట్టును దివాళా తీయించిన చాపెల్.. పృథ్వీకి ఉచిత సలహాలు ఇవ్వడం భలే వింతగా ఉందంటున్నారు టీమిండియా మాజీ ఆటగాళ్లు కొందరు. 2005 నుంచి 2007 మధ్య చాపెల్ భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. అప్పటి కెప్టెన్ సౌరభ్ గంగూలీ ఫిట్‌నెస్, ప్రవర్తన గురించి చాపెల్ పదేపదే బీసీసీఐకి ఉత్తరాలు రాయడం పెద్ద దుమారమే రేపింది.

ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా మెరుగుపరిచేందుకే ఇంటింటి సర్వే

- **హాజిపల్లి గ్రామంలో సమగ్ర సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (జనంసాక్షి):
ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం హాజీపల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని సూచించారు. సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్ ను, వాటిపై నమోదు చేసిన ఇంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్ కు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్థసారథి, మండల విద్యాశాఖ అధికారి మనోహర్ పాల్గొన్నారు.

అలంకార ప్రాయంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- **జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
- **తక్షణమే కొనుగోలు ప్రారంభించకుంటే రైతు ఉద్యమమే**

ఇబ్రహీంపట్నం ,నవంబర్ 8 (జనం సాక్షి) :
వరి కోతలు మొదలై 20 రోజులు దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల కుప్పలు పోసుకొని కల్లాల దగ్గర పడికాపులు కాస్తున్న పట్టించుకోకపోవడం ఏంటి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. రెండు రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించిన నేటికీ ఒక్క గింజ కూడా కొనలేదని ఆయన దుయ్య బట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల కు రైస్ మిల్లులను కేటాయించకపోవడంతో కొనుగోడు కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయని ఆయన అన్నారు. రైస్ మిల్లర్లకు బ్యాంక్ గ్యారంటీల లింకు పెట్టడంతో వారు ముందుకు రాకపోవడంతో ధాన్యం కొనుగోలుపై అడుగులు ముందుకు పడడం లేదని ఆయన విమర్శించారు. కరోనా కష్టకాలంలో కూడా గ్రామాలకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని రైతులు అడుగడుగున గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే ఈ పంట కాలానికి రైతుబంధు డబ్బులు గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పంటలను కూడా కొనలేక రైతులను తీవ్రంగా ముంచిందని అన్నారు. దళారులకు ప్రైవేటు వ్యాపారులకు మేలు చేయడానికి 500 బోనస్ ఎగ్గొట్టడానికి కొనుగోళ్లు చేయడం లేదని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుంటే కొనుగోలు కేంద్రా లను రైతులతో కలిసి ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తు వెంకట్ రమణారెడ్డి, ఏర్పుల చంద్రయ్య, బుగ్గ రాములు, చీరాల రమేష్, మొద్దు అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు

వార్చుయల్‌గా ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే.

ఇబ్రహీంపట్నం, నవంబర్ 8(జనం సాక్షి) : ఇబ్రహీంపట్నంలో నూతనంగా 15వ అదనపు జిల్లా న్యాయస్థానాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే డిజిటల్ ద్వారా ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు శ్యామ్ కొశి, వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయసేన్ రెడ్డి, హైకోర్టు నుంచి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం కోర్టు ప్రాంగణంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యక్షంగా ప్రధాన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి బార్, అసోసియేషన్ అధ్యక్షులు అంజన్ రెడ్డి,సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే మాట్లాడుతూ ప్రజలకు చేరువలో న్యాయ సహాయం అందించాలని సత్వర న్యాయం కల్పించాలని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలనుసారం అదనపు న్యాయస్థానాలను ప్రారంభించడం జరుగుతుంది అదేవిధంగా మౌలిక వసతులు కల్పించడం కోసం కృషి చేస్తుందన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పిఏసీఎస్ అధ్యక్షులు జయకృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

బొంరాస్ పేట, నవంబర్ 8 (జనం సాక్షి):
మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ,కొత్తూరు గ్రామాల్లో ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు జయకృష్ణ ప్రారంభించారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చి విక్రయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలుగౌడ్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు శిరీష, గ్రామ నాయకులు భీం రావ్, భీంరెడ్డి, ప్రవీణ్, మహేందర్, రామచంద్రయ్య, కిషన్ నాయక్, మోహన్, దేవుజ, బాలరాజు, లక్ష్మణ్, సీసీ సునీత, బుక్ కీపర్ ఎల్లయ్యగౌడ్, కారోబార్ సుధాకర్ పాల్గొన్నారు.

మారుతున్న కాలానికి ఇంటలిజెన్స్ సిస్టమ్స్ కమ్యూనికేషన్ ఎంతో అవసరం

- **రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అరుణకుమార్ పూజారి**

మొయినాబాద్, (జనం సాక్షి):
అంతర్జాతీయంగా ఇంటలిజెన్స్ సిస్టమ్స్ కమ్యూనికేషన్ ఎంతో మెరుగుపడుతుందని దానిని మరింత అభివృద్ధి చేసేందుకు ఈసీఈ విభాగం డిపార్ట్మెంట్ మంచి నైపుణ్యంతో విద్యార్థులకు బోధించినట్లైతే అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతుందని రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, హైదరాబాద్ మహేంద్ర విశ్వవిద్యాలయం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, సలహాదారులు ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండలంలోని అమ్లాపూర్ చౌరస్తాలో గల జేబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ డిపార్ట్మెంట్ పరికరాలు ఇంటలిజెన్స్ సిస్టమ్, కమ్యూనికేషన్ టిస్క్-2024పై రెండవ అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరుణ్కుమార్ పూజారి పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ మేధో వ్యవస్థలు వాటి అనువర్తలలో తాజా పురోగతులు పెంపొందించుకునేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందని సూచించారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థుల నైపుణ్యం పెంపొందించుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఆధునిక కమ్యూనికేషన్ టెక్నాలజీలలో ఇంటలిజెన్స్ సిస్టమ ఏకీకరణపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.సి. కృష్ణమాచారి మాట్లాడుతూ టిస్క్ 2024 పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణుల కోసం ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి ఎంతో అవకాశం ఉంటుందన్నారు. పరిశోధన ఫలితాలను అందించడానికి వివిధ రంగాలలో పోటీలను సవాలుగా తీసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ డాక్టర్ సాయన్ ఛటర్జీ, జేబీఐఈటీ డైరెక్టర్ సంజయ్, ప్రిన్సిపల్ కృష్ణమాచారి, కాన్ఫరెన్స్ చైర్ పర్సన్ డాక్టర్ సుల్తానా, ప్రొగ్రామ్ కన్వీనర్ డాక్టర్ జానా, ఇమాన్యూష్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

డిసిసి కార్యదర్శి ఈ వెంకట్ మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్

మోమిన్ పేట నవంబర్ 8(జనం సాక్షి) :
ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వెంకట్ మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు 3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో నిరుపేద ప్రజలు కార్పొరేట్ వైద్యం చేయించుకోవాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ తో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఏఆర్ టెక్నాలజీతో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స

అరెటే హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి

ఖైరతాబాద్, నవంబర్ 08 (జనం సాక్షి) :
మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలలో అత్యాధునిక అగ్మెంటె డ్రియాలిటీ (ఏఆర్) సాంకేతికతను వినియోగించి అధునాతన ఆర్థోపెడిక్ కేర్‌లో అగ్రగామిగా నిలిచి నట్లుగా అరెటే హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ విజయేం దర్ రెడ్డి తీగల శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ.. ఈ సాంకేతికతతో 50కి పైగా సర్జరీలను విజయవంతం గా పూర్తి చేశామన్నారు. సంప్రదాయ మోకాలి మార్పిడి పద్ధతులు, రోబోటిక్ సర్జరీ కంటే ఏఆర్ సాంకేతికత అనేక కీలక ప్రయోజనా లను అందిస్తుందన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్, ఆర్థ్రోస్కోపీ, స్పోర్ట్స్ ఇంజూరీస్, రోబోటిక్, జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డైరెక్టర్ డా. ప్రభాత్‌రెడ్డి లక్కిరెడ్డి మాట్లాడుతూ ఏఆర్ సాంకేతిక తతో, సంక్లిష్టమైన విధానాలు కూడా మరింత అందుబాటులోకి వస్తాయన్నా రు. మెడికల్ డైరెక్టర్, క్రిటికల్ కేర్ మెడిసిన్ విభాగా ధిపతి డా. ఎన్.పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్జన్లకు ఈ సాంకేతికతను అందించడం ద్వారా వారు తక్కువ సంక్లిష్ట తలతో శస్త్రచికిత్స చేయగలమన్నారు.

తటస్థంగా ఉంటే... కంపెనీవైపు ఉన్నట్టే..!

నేతల్లారా.. మీరు ఎటువైపు..?

అధికార, విపక్షాలకు ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సూటిప్రశ్న

రాజకీయ పార్టీలు, నేతలపై పెరుగుతున్న ఒత్తిడి

పనిచేస్తేనే పూటగడవని రైతులు, కూలీలు, సామాన్యుల మట్టి బిడ్డలు ఆ మహమ్మారిపై మూకుమ్మడి పోరాటం చేస్తున్నారు. ఆరుగాలం కష్టిస్తేగానీ కుటుంబాన్ని నెట్టుకురాని అన్నదాతలు సైతం ఆందోళన బాట వీడటం లేదు. విద్యార్థి మొదలు విద్యావంతులదాకా, నిరక్షరాస్యుల నుంచి యువతదాకా ముక్తకంఠం వినిపిస్తున్నారు. సొంత పనులను విడిచి ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సంగ్రామాన్ని కొనసాగిస్తున్నారు. తమకెన్ని కష్టాలున్నా దిగమింగి భవిష్యత్‌తరాల బాగుకోసం ఒక్క బాటలో నడుస్తున్నారు. తమతో కలిసొస్తున్నవారిని అక్కున చేర్చుకుంటూనే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకునేదాకా వెనక్కి తగ్గేదిలేదంటూ భీష్మిస్తున్నారు. రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామాన్ని అందుకు వేదికగా మలుచుకుని, పర్యావరణాన్ని పాడుచేసే ఆ మహమ్మారిని తరిమికొట్టాలంటూ పల్లెలన్నీ ఒక్కటయ్యాయి. ప్రజా ఉద్యమ స్ఫూర్తిని చాటుతున్నాయి.

గద్వాల/రాజోలి, నవంబర్ 8 (జనంసాక్షి) :

మీ అభివృద్ధి కోసం వచ్చాం
ఇథనాల్ కంపెనీ యాజమాన్యం

పంటలతో కళ కళలాడుతూ.. సహజ నీటివనరులతో అలరా రుతూ.. స్వచ్ఛమైన వాయువును పీల్చుతూ ఆనందంగా గడుపుతున్న గ్రామాల్లో 'ఇథనాల్' ఫ్యాక్టరీ చిచ్చుపెట్టింది. ఈ నేపథ్యంలో ముప్పును తెలుసుకున్న రైతులు, స్థానికులు తమకు ఆ ఫ్యాక్టరీ వద్దే వద్దంటూ పట్టుబట్టారు. రోజురోజుకూ తమ నిరసన ప్రదర్శనలను ఉధృతం చేశారు. పెద్ద ధన్వాడ నుంచి మొదలైన ఈ ఉద్యమం రాజోలి, అయిజ మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగానూ, పక్కరాష్ట్రంలోని కడప, కర్నూల్ జిల్లాల్లోకీ వ్యాపించింది. పంట ఆధారంగా జీవించే రైతులందరూ ఏకమయ్యారు. ప్రలోభ పెట్టాలనుకున్న ఫ్యాక్టరీ నిర్వాహకుల తాయిలాలనూ ఖాతరుచేయని ప్రజలు, రైతులు.. ఏ సందర్భంలోనూ తలొగ్గలేదు. పోరాటం నుంచి పక్కకుపోలేదు. పది, ఇరవై నుంచి వందలాది మంది, రోజురోజుకూ వేలాది మంది ఈ ఉద్యమంలో భాగస్వా ములయ్యారు. చివరకు ప్రజా సంఘాలు, రాజ కీయ పార్టీలు కూడా ప్రజల వెనుక నిలబడి మద్దతు తెలపా ల్సిన తప్పని పరిస్థితిని కల్పిం చారు. ఏ పార్టీ నేతలొచ్చినా వారి తో ఒక్కటే మాట.. ఒకే ఒక్క నినాదం 'ఈ ఫ్యాక్టరీ మాకొద్దు.. మా ప్రాణాలే ముఖ్యం' అంటూ తేల్చిచెబుతున్నారు. మండలస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకూ తమ వినతులను తెలియజేశారు.

ప్రజాగ్రహం ముందు బలాదూర్

ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకించనివారు మా ప్రాంత ప్రజలకు మిత్రులు కాబోరంటూ పల్లె ప్రజలు ఖరాఖండిగా చెబుతున్నారు. దీంతో రాజకీయ పార్టీలు, నేతలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రజలు చేస్తున్న పోరాటానికి అనివార్యంగా మద్దతునివ్వాల్సి వస్తోంది. అయితే కొన్ని పార్టీలు, నేతలతో మొదట్లోనే కంపెనీ రహస్య ఒప్పందం కుదుర్చుకుని సహకరించాలని కోరినా.. పెల్లుబుకిన నిరసన ముందు లాలూచీ వ్యవహారాలన్నీ పటాపంచలయ్యాయి. ప్రజాగ్రహం ఎదుట పార్టీలు, నేతలు తలొంచి జతకట్టాల్సి వచ్చింది. పరిశ్రమకు వ్యతిరేకంగా అందరితో పాటు గొంతెత్తాల్సిన తప్పనిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు సహా వామపక్ష పార్టీల నాయకులు నిత్యం రైతులు, ప్రజా పోరాటంవైపు చూస్తున్నారు. అయినప్పటికీ శాంతియుత పద్ధతుల్లో తమపని తాము చేస్తూ వెళ్తున్న పల్లెప్రజలు ఫ్యాక్టరీపై నిరసనలు ఆపడం లేదు. ఎవ్వరొచ్చినా సాదరంగా ఈ ఉద్యమంలోకి స్వాగతిస్తున్నారు. ప్రజలు చైతన్యవంతులై స్వచ్ఛందంగా పుట్టుకొచ్చిన ఈ మహా ఉద్యమంలో అధికార, విపక్ష నేతలు ఎటువైపు ఉంటారోగానీ.. ప్రజలు మాత్రం స్పష్టమైన వైఖరితోనే ఉండటం స్ఫూర్తిదాయకం..!!

గురుకులాల్లో విద్యార్థులు చస్తుంటే బర్త్‌డే వేడుకలా?

బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) : రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు అన్ని గురుకుల పాఠశాలల్లో అధికారికంగా నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడాన్ని ఖండిస్తున్నామని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఉపాధ్యక్షుడు తుంగబాలు, రఘురాంతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పని చేసిన పొన్నం ప్రభాకర్‌కు నిబంధనలు తెలియవా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు గురుకుల పాఠశాలల్లో ఎందుకు చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు దవాఖాన పాలు అవుతున్నారు. ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా కూడా గురుకుల పాఠశాలలపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రివ్యూ చేయలేదని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను చంపడమే కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడమా? అని నిలదీశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే గురుకుల పాఠశాలలకు పర్మినెంట్ బిల్డింగ్స్ కట్టాలన్నారు. గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో సమస్యలు అడిగి తెలుసుకుంటామని, సమస్యల దరఖాస్తులను కేటీఆర్, ప్రభుత్వానికి ఇస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వ్యవస్థలను కుప్పకూలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజావాణికి మొత్తం 471 దరఖాస్తులు

హైదరాబాద్, నవంబర్8 (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బిసి వెల్ఫేర్ శాఖకు సంబంధించి 156, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 87, విద్యుత్ శాఖ కు సంబంధించి 75, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50 ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 04, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

గురుకులాల్లో విద్యార్థులకు అస్వస్థత

మంచిర్యాల, నవంబర్ 8 (జనంసాక్షి) : వసతుల లేమితో గురుకులాలకు వెళ్లాలంటేనే పిల్లలు జంకుతున్నారు. పలు గురుకులాల్లో విద్యార్థులు హాస్టల్ వదిలి ఇంటిబాట పడుతున్నారు. తాజాగా మంచిర్యాల లోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి మరోసారి వాంతులు కాగా, మరో విద్యార్థినికి కడుపు నొప్పితో బాధపడింది. గమనించిన సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 12 మంది విద్యార్థినులు కొద్ది రోజుల క్రితం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. అయితే చికిత్స పొందుతున్న విద్యార్థులు ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో బాలికల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యమే కొంపముంచింది

- ఖమ్మం డీఈఓను సస్పెండ్ చేయాలని డిమాండ్లు
- జిల్లా విద్యాశాఖలో అస్తవ్యస్త పాలన

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) : ఇటీవల డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఏడు మంది ఉపాధ్యాయులను విధుల నుండి తొలగించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఒక్క సంఘటనతో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా ప్రతిష్ట మసకబారింది. దీనికి కారణం ముమ్మాటికి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి తీరే. ఈ ఒక్క సంఘటనతో ఆయన విధుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందించే విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో ఆ అధికారికి వేరొకరు చెప్పాల్సిన పనిలేదు. జిల్లాలో నేనే రాజు.. నేనే మంత్రి.. అనుకున్నాడో ఏమిటో విద్యా అర్హత పత్రాలు పరిశీలన సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోలేదు. తీరా చేతులు కాలినాక, ఆకులు పట్టుకున్న చందంగా సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో సిబ్బంది జాగ్రత్తగా ఉన్నందువల్ల ప్రస్తుతం తప్పుడు సరిదిద్దుకుంటున్నామంటూ సన్నాయి నొక్కులు నొక్కాడు. ఈయన నిర్లక్ష్యం ఉద్యోగం వచ్చింది అని సంతోషపడుతున్న ఆ ఏడుగురు ఉపాధ్యాయుల జీవితాల్లో చీకటి నింపింది.

నిర్లక్ష్యానికి శిక్ష లేదా..?

ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ నిర్లక్ష్యం ఫలితంగా ఏడుగురు హిందీ పండిట్ ఉపాధ్యాయుల జీవితాల్లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. నాడు సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా అర్హత లేదని చెబుతున్న ఏడుగురు ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించాడు. ఆ సమయంలో నిజంగా అర్హత ఉన్న ఆ ఏడుగురు అభ్యర్థులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. అభ్యర్థులే కాకుండా వారి కుటుంబ సభ్యులను సైతం ఎంతో బాధకు గురిచేసింది. ఆ సమయంలో ధైర్యం కోల్పోయిన ఆ అభ్యర్థులు ఎవరైనా తీవ్ర నిర్ణయాలు తీసుకొని, ఆత్మహత్యలకు పాల్పడినట్లయితే వారి ప్రాణాలను విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ తిరిగి తీసుకొచ్చేవాడా..?. వారికి జరిగిన నష్టాన్ని పొరపాటు జరిగింది అనే ఒక పదంతో భర్తీ చేసేవాడా..?. ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇంతటి నిర్లక్ష్యం ప్రదర్శించి ఇంతమంది జీవితాలతో ఆటలాడుకున్న డీఈఓ ను సస్పెండ్ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరుగు తీసి, విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిన ఈ అధికారిని ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలనే డిమాండు సర్వత్ర వినిపిస్తోంది. జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల అనుమతుల విషయంలోనూ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని పాఠశాలలు సీబీఎస్ఈ పర్మిషన్ లేనప్పటికీ విద్యార్థులను మోసం చేస్తూ పాఠశాలలో నడిపిస్తున్నారు. ఇలాంటి వారికి సైతం వెన్నుదన్నుగా నిలుస్తున్నాడనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని ముగ్గురు మంత్రులు విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్షాళన చేయని పక్షంలో జిల్లా విద్యాశాఖ మరింత భ్రష్టు పట్టే అవకాశం ఉంది.

డీఈవో సోమశేఖర శర్మ

అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థిని ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి) : కబడ్డీ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠాశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థిని అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని రకాలుగా సహకారం అందిస్తూ క్రీడా రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఈ నెల 3 నుంచి 5 వరకు నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. వందన, పదవ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయిలో పతకం సాధించడమే కాకుండా త్వరలో మధ్యప్రదేశ్‌లో నిర్వహించేటువంటి ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విజేతకు పుష్పగుచ్చం అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఘనవిజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శుభాభినందనలు తెలిపారు.

మార్చురీలో మృతదేహంపై బంగారం చోరీ

జోగులాంబ గద్వాల, నవంబర్8 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో దారుణం చోటు చేసుకుంది. మార్చురీలో మృతదేహంపై ఉన్న బంగారం చోరీకి గురైంది. గోనుపాడు దగ్గర రోడ్డు ప్రమాదంలో మెరిసా అనే మహిళ మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు దవాఖానలోని మార్చురీలో ఉంచారు. అయితే మృతదేహాన్ని భద్రపరిచే సమయంలో ఉన్న నగలు తర్వాత కనిపించలేదు. మృతురాలి ఒంటిపై ఉన్న తులం బంగారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దవాఖాన సిబ్బందిపై వారు అనుమానం వ్యక్తం చేశారు.

మావోయిస్టుల డంప్ స్వాధీనం

ములుగు, నవంబర్8 (జనంసాక్షి) : మావోయిస్టులు భద్రపర్చుకున్న డంపు, మందుగుండు సామగ్రిని ములుగు జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీశ్ వివరాలను వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం.. తాడ్వాయి మండలం బంధాల రిజర్వ్ అటవీ ప్రాంతంలోని ఒడ్డుగూడెం గ్రామ సమీపంలోని వెట్టెవాగు వద్ద సీపీఐ మావోయిస్టు ఆయుధాల డంపు ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో శుక్రవారం ఉదయం ములుగు జిల్లా పోలీసులతో పాటు బీడీటీం బృందాలు అనుమానాస్పద ప్రాంతానికి చేరుకొని సోదాలు నిర్వహించాయి. సీపీఐ మావోయిస్టులు అమర్చిన ఆయుధాల డంపును గుర్తించాయి. అందులో రెండు ఎస్ఎల్ఆర్ తుపాకులతో పాటు 165 రౌండ్ల తూటాలు, ఒక స్పింగ్ ఫీల్, రెండు ఎస్ఎల్ఆర్ మాగ్జన్ల పౌచ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం ద్వారా పునరావాసం కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. ఆయన వెంట ఏఎస్పీ రవీందర్, సీఐ రవీందర్, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కంపెనీ లా ట్రిబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసు విచారణ వాయిదా

హైదరాబాద్, నవంబర్8 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసుకు సంబంధించి జగన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయడానికి విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది సమయం కోరారు. విచారణను ఎన్‌సీఎల్‌టీ డిసెంబర్ 13వ తేదీకి వాయిదా వేసింది. సరస్వతీ పవర్ కంపెనీలో షేర్ల బదిలీపై జగన్ ఎన్‌సీఎల్‌టీలో ఇటీవల పిటిషన్ వేశారు. తనకు తెలియ కుండా తల్లి, సోదరి అక్రమంగా షేర్లు బదిలీ చేసుకున్నారని అందులో పేర్కొన్నారు. విజయమ్మ, షర్మిల, జనార్దన్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. షేర్ల బదిలీ ఫారాలు, ఇతర డాక్యుమెంట్లు ఏమీ సమర్పించ కుండానే తమ పేర్ల మీదకు మార్చుకున్నారని జగన్ చెప్పారు. జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. 51.01 శాతం షేర్లను యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370